సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి...
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

బుధవారం | 3 జనవరి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 73
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం బహళ షష్ఠి మ.2.28, నుంచి సా.5.11 తదుపరి సప్తమి 5.11 నుంచి 7.48 వరకు ఉత్తరఫల్గుణి ఉ 11.42 నుంచి సా.6.20 వరకు
వ్యర్థం సా.7.48 నుండి 9.37 వరకు రాహుకాలం మ.3.04 నుంచి 4.37 వరకు, దుర్ముహూర్తం ఉ.9.02 నుంచి 9.46 వరకు తిరిగి రా.11.01 నుంచి తె.1.53 వరకు

## నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు



5లో

- అమ్మకాల ఒత్తిడికి గురైన దేశీయ మార్కెట్లు
- 379 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 76 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

## హిట్-అండ్-రన్ కొత్త నిబంధనపై
# డ్రైవర్ల ఆందోళన
### రెండో రోజూ కొనసాగిన ట్రక్కు డ్రైవర్ల నిరసనలు

వివరాలు-6లో



# చెన్నై వరదలు కలచివేసాయి



2లో



- ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు
- సర్వం కోల్పోయిన కుటుంబాలకు అండ
- సాధ్యమైనంత సాయం అందిస్తాం
- ప్రధాని నరేంద్ర మోడీ

తమిళనాడులో ఇటీవలే సంభవించిన వరదల్లో సర్వం కోల్పోయిన కుటుంబాల పరిస్థితి తనను తీవ్రంగా కలచివేసిందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. సంక్షోభ సమయంలో తమిళనాడు ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. తాము రాష్ట్ర ప్రభుత్వానికి సాధ్యమైనంత సహాయం చేస్తున్నామని వెల్లడించారు.

## కాంగ్రెస్‌లోకి
# వైఎస్ షర్మిల
### 4న కాంగ్రెస్‌లో వైఎస్ఆర్టీపీ విలీనం

- ఇడుపుల పాయ నుంచి విలీన ప్రకటన?
- సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక సమక్షంలో చేరిక
- కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్న షర్మిల

వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయనున్నట్లు తెలుస్తోంది. బుధవారం రాత్ర పార్టీ ముఖ్య నేతలతో కలిసి ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీ కానున్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక సమక్షంలో షర్మిల హస్తం పార్టీలో ఈ నెల 4న (గురువారం) చేరనున్నట్లు సమాచారం. ఆమెతో పాటు 40 మంది నేతలు కాంగ్రెస్ లో చేరనున్నట్లు తెలుస్తోంది.



2లో

## జపాన్‌లో వరుస భూకంపాలు



6లో

- 48 మంది దుర్మరణం-పలువురికి తీవ్రగాయాలు
- భారీగా ఆస్తి నష్టం జరిగిందని అంచనా
- రెస్క్యూ ఆపరేషన్‌ను వేగవంతం చేసిన అధికారులు
- పరిస్థితులను స్వయంగా సమీక్షిస్తున్న ప్రధాని ఫుమియో కిషిదా

## 27 మందితో వైసీపీ ఇన్‌ఛార్జిల
# రెండో జాబితా

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో అధికార పార్టీ వైసీపీ దూకుడు పెంచింది. వైసీపీ ఇన్‌ఛార్జీల విషయంలో కూడికలు తీసివేతల లెక్కలతో ముందుకు వెళ్తోంది. దీనిపై వైఎస్ఆర్సీపీ అధినేత, సీఎం జగన్ తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే 11 నియోజకవర్గాల వైసీపీ ఇన్‌ఛార్జులను మార్చిన వైసీపీ అధినేత సీఎం జగన్.. రెండో లిస్ట్ 27 స్థానాల్లో ఇన్‌ఛార్జులను మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు సుదీర్ఘకసరత్తు తర్వాత వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జిల రెండో జాబితా విడుదలైంది. 27 మందితో కూడిన జాబితాను వైకాపా కేంద్రకార్యాలయం మంగళవారం రాత్ర విడుదల చేసింది. రీజినల్ కోఆర్డినేటర్లతో చర్చించిన అనంతరం రెండో జాబితాను సీఎం జగన్ ఖరారు చేశారు.



2లో



## 5 నుంచి ప్రజల్లోకి
# చంద్రబాబు

- రా..కదలిరా అన్న పిలుపుతో జనంలోకి టీడీపీ
- 5 నుంచి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా భారీ బహిరంగ సభలు
- ప్రతి సభకు లక్షలాదిగా జనం తరలివచ్చేలా ప్రణాళికలు సిద్ధం
- చంద్రబాబుతో పాటు హాజరు కానున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్
- 3న రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం సమావేశం
- 4న చంద్రబాబు చేతులమీదుగా జయహో బీసీ ప్రారంభం



వివరాలు-2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మంగళగిరిని
# నం.1గా చేద్దాం

- అన్నివర్గాల సహకారంతోనే అది సాధ్యం
- గత ప్రభుత్వ హయాంలో కాపు కార్పొరేషన్ ద్వారా రూ.3వేల కోట్లు ఖర్చు
- కాపుల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది
- తటస్థ ప్రముఖులతో కొనసాగుతున్న నారా లోకేష్ భేటీలు



2లో

మంగళగిరిని రాష్ట్రస్థాయిలో నెం.1గా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని, అందరూ తమవంతు సహకారం అందిస్తేనే అది సాధ్యమవుతుందని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి తటస్థ ప్రముఖులతో యువనేత నారా లోకేష్ వరుస భేటీలు కొనసాగుతున్నాయి.

## పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాలి



6లో

- అలాగైతేనే మన హక్కులను కాపాడుకోగలం
- కొత్త ప్రభాకర్ రెడ్డి విజయం కార్యకర్తల విజయం
- మాజీ మంత్రి హరీశ్ రావు

## మూసి అభివృద్ధిపై
# సీఎం రేవంత్ సమీక్ష

- మూసీ నదిపై పర్యాటక కేంద్రాలు
- అధికారులకు సూచించిన సీఎం రేవంత్ రెడ్డి
- పాల్గొన్న హెచ్‌ఎండిఏ, జిహెచ్‌ఎంసి అధికారులు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి పదవీ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత పలు మార్పుల నేపథ్యంలో ప్రతిష్టాత్మక మూసి ప్రాజెక్టును లక్ష్యాలను చేస్తామని ప్రకటించారు. ఇందులో భాగంగా ప్రత్యేక అధికారులను సైతం నియమించారు. మూసీ నది అభివృద్ధి పై నానక్ రామ్ గూడ హెచ్‌ఎండిఏ కార్యాలయంలో అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.



3లో

# వైసీపీకి దాడి వీరభద్రరావు రాజీనామా



- టీడీపీ గూటికి దాడి వీరభద్రరావు
- తండ్రి బాటలోనే దాడి వీరభద్రరావు కుమారులు
- త్వరలోనే చంద్రబాబు, లోకేశ్‌లతో దాడి వీరభద్రరావు సమావేశమయ్యే అవకాశం

అనకాపల్లి, సూర్య బ్యూరో ప్రతినిధి : సీనియర్ రాజకీయవేత్త, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు వైసీపీకి గుడ్ బై చెప్పారు. దాడి వీరభద్రరావుతో పాటు ఆయన కుమారులు జైవీర్, రత్నాకర్ కూడా వైసీపీని వీడారు. ఈ నేపథ్యంలో, దాడి వీరభద్రరావు రాజకీయ పయనం ఎటు అన్న అంశం ఆసక్తికరంగా మారింది. అయితే ఆయన టీడీపీ గూటికి తిరిగి రానున్నట్టు తెలుస్తోంది. దాడి వీరభద్రరావు తన కుమారులతో కలిసి చంద్రబాబు, లోకేశ్ లతో భేటీ కానున్నట్టు సమాచారం. పార్టీలో చేరే అంశంపై చంద్రబాబుతో చర్చించనున్నట్టు కథనాలు వస్తున్నాయి. ఆయన జనసేనలో చేరే అవకాశాలున్నాయని కూడా మీడియాలో ప్రచారం జరుగుతోంది. దాడి వీరభద్రరావు 2014కి ముందు వరకు టీడీపీలోనే ఉన్నారు. 2019లో ఆయన వైసీపీలో చేరారు. అనకాపల్లి నుంచి పోటీ చేయాలని దాడి వీరభద్రరావు భావించినప్పటికీ, ఆయనకు వైసీపీ నాయకత్వం టికెట్ ఇవ్వలేదు. ఇప్పుడాయన రాజీనామాతో అనకాపల్లి జిల్లాలో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలినట్టయింది.

# చెన్నై వరదలు కలచివేసాయి



- ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు
- సర్వం కోల్పోయిన కుటుంబాలకు అండ
- సాధ్యమైనంత సాయం అందిస్తాం
- ప్రధాని నరేంద్ర మోడీ

తిరుచ్చి... తమిళనాడులో ఇటీవలే సంభవించిన వరదల్లో సర్వం కోల్పోయిన కుటుంబాల పరిస్థితి తనను తీవ్రంగా కలచివేసిందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. సంక్షోభ సమయంలో తమిళనాడు ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. తాము రాష్ట్ర ప్రభుత్వానికి సాధ్యమైనంత సహాయం చేస్తున్నామని వెల్లడించారు. రెండు రోజుల క్రితం, అనారోగ్యంతో కన్నుమూసిన డీఎండీకే అధినేత, కోలీవుడ్ సీనియర్ నటుడు విజయ్ కాంత్ను మోదీ తలుచుకున్నారు. ఆయన ఎప్పుడూ దేశప్రయోజనాలకు అన్నింటి కన్నా ఎక్కువ గౌరవం ఇచ్చారని ప్రశంసించారు. ఈ సందర్భంగా విజయ్కాంత్కు నివాళులు అర్పించి, ఆయన కుటుంబానికి మోదీ సానుభూతి తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో పూర్తి చేసిన ప్రాజెక్టను జాతికి అంకితం చేశారు మోదీ. రూ.20,140 కోట్ల విలువైన కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు రాష్ట్ర సీఎం స్టాలిన్తో కలిసి తిరుచ్చి అంతర్జాతీయ విమానాశ్రయంలోని నూతన టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు. అంతకు ముందు తమిళనాడులోని తిరుచ్చి రాపల్లిలో ఉన్న భారతీదాసన్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో మోదీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతీయ యువత తమ నైపుణ్యాలతో కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తోందని,. చంద్రయాన్ వంటి ప్రయోగాలతో మన శాస్త్రవేత్తలు భారత్ సత్తాను ప్రపంచానికి చాటారని ప్రశంసించారు. యువత ధైర్యం తమైన సరికొత్త ప్రపంచాన్ని సృష్టించాలనే నినాదంతో భారతీదాసన్ విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. ప్రస్తుతం దేశ యువత అదే పనిలో నిమగ్నమై ఉంది. యువత అంటేనే శక్తికి నిదర్శనం. నైపుణ్యంతో వేగంగా పనిచేయడం వారికున్న సామర్థ్యం. దేశాభివృద్ధిని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు యువతకు ఇది మంచి సమయం. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా.. నైపుణ్యాలను పెంచుకుంటూ.. కొత్త విషయాలను నేర్చుకుంటూ ముందుకు సాగాలి అని యువతకు మోదీ సూచించారు. 2014లో భారత్ నాలుగు వేల ఆవిష్కరణలకు పేటెంట్లు పొందితే.. ప్రస్తుతం ఆ సంఖ్య 50 వేలకు చేరిందని ప్రధాని తెలిపారు.

చంద్ర యాన్ వంటి ప్రయోగాలతో భారత శాస్త్రవేత్తలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని, మునుపెన్నడూ లేని విధంగా శాస్త్రవేత్తలు భారత ప్రతిభను ప్రపంచానికి చాటి చెబుతున్నారని ప్రశంసించారు. భారతీయ కళాకారులు, సంగీతకారులు ఎన్నో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్నారని తెలిపారు

# షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం లాంఛనమే

- 4న కాంగ్రెస్‌లో వైఎస్ఆర్టీపీ విలీనం
- ఇడుపుల పాయ నుంచి విలీన ప్రకటన?
- సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక సమక్షంలో చేరిక
- కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్న షర్మిల



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో మరో కీలక ఘట్టం నమోదు కాబోతోంది. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం దాదావు లాంఛనమే. ఆమె తన వైఎస్సార్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీవల వైసీపీ అధినాయకత్వంపై తిరుగుబాటు బావుటా ఎగురవేసిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తన రాజకీయ ప్రస్థానం వైఎస్ షర్మిలతోనే అని ఇటీవల ప్రకటించారు. ఆమె కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడం అంటూ జరిగితే, తాను కూడా ఆమె వెంట కాంగ్రెస్ లోకి వెళతానని వివరించారు. ఆర్కే వ్యాఖ్యలపై మీడియా షర్మిలను ప్రశ్నించింది. అందుకామె స్పందిస్తూ తన పట్ల, వైఎస్సార్ కుటుంబం పట్ల అభిమానం ప్రదర్శించినందుకు ఆర్కేకు ధన్యవాదాలు తెలిపారు. తన రాజకీయ భవిష్యత్తుపై రెండజుల్లో స్పష్టత ఇస్తానని షర్మిల తెలిపారు. పార్టీ ముఖ్య నేతలతో షర్మిల భేటీ : వైఎస్సార్టీపీ ముఖ్యనేతలతో లోటస్ పాండ్ లో సమావేశమయ్యారు. ఈ సమావేశం ముగిసింది. తమ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేస్తున్నట్టు ఆమె వారితో చెప్పినట్టు తెలిసింది. పార్టీ ముఖ్యనేతలతో వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల లోటస్‌పాండ్‌లోని పార్టీ కార్యాలయంలో అత్యవసర భేటీ నిర్వహించారు. పార్టీ విలీనం, భవిష్యత్ కార్యాచరణపై నేతలతో ఆమె చర్చించినట్లు తెలుస్తోంది. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారనే ఊహాగానాల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. పార్టీ విలీనంపై ఆమె త్వరలో కీలక ప్రకటన చేసే అవకాశముంది. ఈ నేపథ్యంలోనే బుధవారం రాత్ర ఆమె ఢిల్లీ వెళ్లనున్నట్లు సమాచారం. ఈ భేటీ అనంతరం షర్మిల ఇడువులపాయకు బయలుదేరి వెళ్లారు. తండ్రి వైఎస్ఆర్ సమాధి వద్ద నివాళులర్పించారు. కుమారుడు రాజారెడ్డి వివాహం సందర్భంగా తండ్రి ఆశీర్వాదం కోసం ఆమె వెళ్లనున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేసేందుకు సిద్ధమని వైతెపా అధ్యక్షురాలు వై. ఎస్ షర్మిల స్పష్టం చేశారు. కాంగ్రెస్ పెద్దలను కలిసేందుకు బుధవారం ఢిల్లీ వెళ్తున్నట్టు ఆమె చెప్పారు. కుమారుడు రాజారెడ్డి, కాబోయే కోడలు ప్రియా అట్లూరితో కలిసి ఇడువులపాయలోని వైఎస్సార్ సమాధి వద్ద షర్మిల నివాళులర్పించారు. వైఎస్ విజయమ్మ కూడా వారి వెంట ఉన్నారు. కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేయాలని గతంలోనే నిర్ణయించుకున్నాం. అందుకే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చాం. మా మద్దతుతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 31 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడానికి మేము పోటీ పెట్టకపోవడమే కారణం. మా త్యాగాన్ని గుర్తించి కాంగ్రెస్ ఆహ్వానించింది. అధిష్ఠానం పెద్దలను కలిసేందుకు బుధవారం ఢిల్లీ వెళ్తున్నా. రెండజుల్లో అన్ని ప్రశ్నలకు సమాధానాలు వస్తాయి. నా కుమారుడి వివాహం సందర్భంగా వైఎస్సార్ ఆశీస్సులు తీసుకునేందుకు ఇడువులపాయ వచ్చానని షర్మిల వివరించారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కేకు థాంక్స్ చెప్పిన షర్మిల : వైతెపా అధ్యక్షురాలు షర్మిల పార్టీ ముఖ్య నేతలతో లోటస్‌పాండ్ కార్యాలయంలో భేటీ అయ్యారు. కాంగ్రెస్‌లో పార్టీ విలీనంపై నేతలతో చర్చించినట్లు సమాచారం. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో చేరికపై విలేకరుల ప్రశ్నకు సూటిగా ఆమె స్పందించలేదు. అన్ని అంశాలపై రెండు రోజుల్లో స్పష్టత ఇస్తానని వెల్లడించారు. ఇటీవల మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే షర్మిలతో కలిసి నడుస్తానని చెప్పిన విషయం తెలిసిందే. దీనిపై ప్రశ్నించగా ఆర్కేకు షర్మిల ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు భేటీ అనంతరం వైతెపా ప్రధాన కార్యదర్శి తూడి దేవేందర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. షర్మిల త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరతారని తెలిపారు. ఆమెకు ఏఐసీసీలో కీలక పదవి దక్కే అవకాశం ఉందని చెప్పారు.

# 5 నుంచి ప్రజల్లోకి చంద్రబాబు

- రా..కదలిరా అన్న పిలుపుతో జనంలోకి టీడీపీ
- 5 నుంచి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా భారీ బహిరంగసభలు
- ప్రతి సభకు లక్షలాదిగా జనం తరలివచ్చేలా ప్రణాళికలు సిద్ధం
- చంద్రబాబుతో పాటు హాజరు కానున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్
- 3న రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం సమావేశం
- 4న చంద్రబాబు చేతులమీదుగా జయహో బీసీ ప్రారంభం



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీలో ఎన్నికల దిశగా విపక్ష టీడీపీ చకచకా అడుగులు వేస్తోంది. జనసేనతో పొత్తు పెట్టుకున్న టీడీపీ తమ ఉమ్మడి కార్యాచరణను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది. ఈ క్రమంలో రా..కదలి రా పేరిట టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ ఈ నెల 5 నుంచి ప్రజల్లోకి వెళుతున్నారు. ఈ పర్యటన షెడ్యూల్ను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరావు అచ్చెన్నాయుడు విడుదల చేశారు. గత 56 నెలల నుంచి విధ్వంసకర పాలన సాగిస్తున్న జగన్ రెడ్డి అవినీతిపరులు, అసమర్థులు, నేరస్తుల్ని పెంచి పోషిస్తున్నాడని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజ రావు అచ్చెన్నాయుడు ఆరోపించారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఎటు చూసినా విధ్వంసాలు, విద్వేషాలు, వైఫల్యాలు తప్ప, భూతద్దంలో వెతికినా కూడా ఎక్కడా ఒక మంచిపని కానీ, విజయం కానీ కనిపించవన్నారు. భస్మాసురుడి లా జగన్ రెడ్డి మొత్తం రాష్ట్రాన్నే విధ్వంసం చేశాడని అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన పార్టీ సీనియర్ నేతలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. జగన్ రెడ్డి పాలనలో ఏ వర్గానికి రక్షణ లేదని, సగభాగమున్న మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, అధికారాన్ని బాధ్యతగా భావించి, ప్రజలకు రక్షణగా ఉండి వారి క్షేమం కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేయాల్సిన ముఖ్యమంత్రే, ఏపీ ని అంధకారంలోకి నెట్టేశాడని విమర్శించారు. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే గ్రామపంచాయతీలు, స్థానిక సంస్థల్ని పూర్తిగా నిర్వీర్యం చేసారని, పంచాయతీల అభివృద్ధికి పైసా నిధులు ఇవ్వని జగన్ రెడ్డి, ఆఖరికి కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధులు రూ.9వేల కోట్లను దారిమళ్లించాడన్నారు. జగన్ నిర్వాకంతో గ్రామాల్లో ఎక్కడా మచ్చుకైనా కూడా అభివృద్ధి లేకుండా పోయిందని, ఆఖరికి మురుగుకాల్వలు బాగుచేయడానికి కూడా పంచాయతీల ఖాతాల్లో పైసాసొమ్ము లేకుండా చేశారన్నారు. చంద్రబాబు హయాంలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి తప్ప, ఈ నాలుగున్నరేళ్లలో ఎక్కడా ఎలాంటి మంచిపని జరగలేదన్నారు. టీ.ఎన్.టీ.యూ.సీ విభాగం ఆధ్వర్యంలో కార్మికుల్లో చైతన్యం తీసుకురావడమే ధ్యేయంగా త్వరలో రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. వైసీపీ అభ్యర్థుల కొత్త జాబితా ప్రకటిస్తానన్న జగన్ రెడ్డి, సొంత పార్టీలోని అసమ్మతులు, అసంతృప్తులకు భయపడి పిల్లిలా వెనకడుగు వేశాడని, జగన్ రెడ్డిని సొంత పార్టీ నేతలే విశ్వసించడం లేదన్నారు. టీడీపీలో చేరడానికి చాలామంది వైసీపీ నేతలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. విలేకరుల సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే లక్ష్యంగా

ఈనెల 5 నుంచి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రజల్లోకి వెళ్లనున్నారు. ప్రజా చైతన్యమే లక్ష్యంగా ఆయన పలు కార్యక్రమాలు చేపట్టనున్నారు. దానిలో భాగంగా 5వ తేదీన రా..కదలిరా పేరుతో కొత్త కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్లనున్నా రు. 5వ తేదీన ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గంలో తొలి సభ జరగనుంది. 5 నుంచి 29 వరకు 22 పార్లమెంట్ నియోజక వర్గాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నారు. రోజుకి 2 పార్లమెంట్ నియోజకవర్గాల్లో జరిగే సభల్లో చంద్రబాబు పాల్గొంటారు. ప్రతిసభకు లక్షలాది ప్రజలు తరలివచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రజలు రావడానికి సిద్ధంగా ఉన్నారని, తమ నియోజకవర్గాల్లో సభలు పెట్టాలని పలువురు నేతలు కోరుతున్నా, సమయా భావం వల్ల కొన్నిప్రాంతాలకే పరిమితమయ్యాం. సభలకు తరలివచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయనున్నాం. 1982లో టీడీపీ ఆవిర్భవించక ముందు ఉన్న పరిస్థితుల కంటే దారుణమైన పరిస్థితులు నేడు రాష్ట్రంలో చూస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్ని చక్కదిద్దాలంటే, మరలా రాష్ట్రానికి కొత్త ఊపిరిరావాలంటే, చంద్రబాబునాయుడి నాయకత్వంతోనే సాధ్యమని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారు. కర్షకులు, కార్మికులు, మహిళలు, యువత, చిన్నారు లు, వృద్ధులు, శ్రామికులు ఇలా అందరూ ఆనందంగా బతకాలంటే అది చంద్రబాబు నాయకత్వం వల్లే సాధ్యమని నమ్ముతున్నారు. రాష్ట్రానికి స్వర్ణయుగం టీడీపీతోనే సాధ్యం. ఏపీ ఒక నూతన నవోదయం చూసేందుకు టీడీపీ-జనసేన పార్టీలు కలిసి ముందుకు సాగుతున్నాయి. రెండుపార్టీల కలయి కను, అవి నిర్వహించే కార్యక్రమాలను ప్రజలు అమితంగా ఆదరిస్తున్నారన్నారు.

పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా భారీ బహిరంగ సభల వివరాలు : 5న ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని కనిగిరిలో, 6న : విజయవాడ పార్లమెంట్ పరిధిలోని తిరువూరు, నరసావురం పార్లమెంట్ పరిధిలోని ఆచంట. 9న తిరుపతి పార్లమెంట్ పరిధిలోని వెంకటగిరి, నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ఆళ్లగడ్డ, 10 న విజయనగరం పార్లమెంట్ పరిధిలోని బొబ్బిలిలో, కాకినాడ పార్లమెంట్ పరిధిలోని తుని, 18న తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు వర్ధంతిని మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని గుడివాడ లో భారీస్థాయిలో సభ నిర్వహించనున్నారు. 19న చిత్తూరు పార్లెమంట్ పరిధిలోని జీడీ నెల్లూరు, కడప పార్లమెంట్ పరిధిలోని కమలావురం, 20న అరకు పార్లమెంట్ పరిధిలోని అరకులో, అమలావురం పార్లమెంట్ పరిధిలోని మండపేట, 24న రాజంపేట పార్లమెంట్ పరిధిలోని పీలేరు, అనంతపురం పార్లమెంట్ పరిధిలోని ఉవరకొండ, 25న నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని కొవ్వూరు, కర్నూలు పార్లమెంట్ పరిధిలోని పత్తికొండ అసెంబ్లీలో, 27న రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలోని గోపాలవురం, గుంటూరు పార్లమెంట్ లోని పొన్నూరు అసెంబ్లీలో, 28న అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని మాడుగుల, శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలోని టెక్కలిలో, 29న ఏలూరు పార్లమెంట్ పరిధిలోని ఉంగుటూరు, బాపట్ల పార్లమెంట్ చీరాల నియోజకవర్గంలో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నారు. టీడీపీ జనసేన కలిసే సభల్ని నిర్వహిస్తున్నాయి. చంద్రబాబుతో పాటు, పవన్ కల్యాణ్ కూడా కొన్ని సభలకు హాజరవుతారు. టీడీపీ చేపట్టబోయే కార్యక్రమాలు, చంద్రబాబునాయుడి సభలకు భారీగా తరలి వచ్చి వాటిని విజయవంతం చేయాలని ప్రజల్ని కోరారు.

టీడీపీలో చేరికలకు సంబంధించి రెండు కమిటీలు : తెలుగుదేశంలో చేరడానికి చాలామంది అధికారపార్టీ నేతలు సిద్ధంగా ఉన్నారు. కానీ తామే ఆచితూచి వ్యవహరిస్తున్నాం. పార్టీలో చేరికలకు సంబంధించి రెండు కమిటీలు వేశాం. కమిటీల అభిప్రాయాలు, అధినాయకుడి నిర్ణయమే అంతిమం. పార్టీ నేతలతో సంప్రదించాకే కొత్తవారి చేరికపై స్పష్టమైన నిర్ణయానికి వస్తాం. ఒక వారంలో తెలుగుదేశంలో చేరేఇతర పార్టీలనేతలపై ఒక స్పష్టత వస్తుంది. సొంత పార్టీ నాయకులకే ఈ ముఖ్య మంత్రిపై విశ్వాసం లేదు. ఈ రోజో, రేపో తనపార్టీ అభ్యర్థుల జాబితా విడుదల చేస్తున్నానన్నాడు..



## జగనన్న ఆరోగ్య సురక్ష

# ప్రజలకు ఎంతో మేలు



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 13818 వైద్య శిబిరాలను నిర్వహించబోతున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశ మెడికల్ క్యాంపులు ప్రారంభమ్యాయి. మంత్రి విడదల రజిని గుంటూరు రూరల్ మండలం చినపలకలూరులో నిర్వహించిన క్యాంపునకు అధికారికంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మండలాలవారీగా గ్రామాల్లో ప్రతి మంగళవారం, శుక్రవారం వారానికి రెండేసి చొప్పున వైద్య శిబిరాలు జరుగుతాయని పేర్కొన్నారు. పట్టణాల వారీగా కూడా ప్రతి వారానికి రెండేసి సచివాలయాల పరిధిలో వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. వార్డు సచివాలయాల పరిధిలో ప్రతి వారంలో బుధవారం, గురువారం ఈ శిబిరాలు ఉంటాయని పేర్కొన్నారు. ఇలా మొత్తం 13818 వైద్య శిబిరాలు జరుగుతాయన్నారు. మొత్తం 10032 గ్రామ సచివాలయాలు, 3786 వార్డు సచివాలయాల పరిధిలో వైద్య శిబిరాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే వైద్య పరీక్షలు కొనసాగుతున్నాయన్నారు. అనారోగ్య సమస్యలు ఉన్నవారిని వైద్య శిబిరాలకు తీసుకురావడం, ప్రభుత్వ వైద్యుల ఆధ్వర్యంలో వీరికి పరీక్షలు జరిగేలా చూడటం, ఉచితంగా మందులు పంపిణీ చేయడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. మెరుగైన వైద్యం అవసరం ఉన్న వారిని పెద్ద పెద్ద ఆస్పత్రులకు పంపి ఉచితంగా వైద్యం అందేలా చేయడం ఈ కార్యక్రమంలో ఒక భాగం అని వెల్లడించారు. రోగి పూర్తిగా కోలుకునే వరకు ఆ రోగిపై ఆరోగ్యమిత్ర, ఏఎన్ ఎం ల పర్యవేక్షణ ఉంటుందని వివరించారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాలను ఏ రాష్ట్ర ప్రభుత్వాలు చేయడం లేదని ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రమే చేస్తున్నదని వెల్లడించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి ప్రజలకు మెరుగైన వైద్యాన్ని ఉచితంగా, వేగంగా అందించాలనే గొప్ప లక్ష్యంతో పనిచేస్తుండటం వల్లనే ఇలాంటి కార్యక్రమాలు ప్రవేశపెట్టగలుగుతున్నామన్నారు.

## 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



కొవ్వూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి విద్యారంగంలో వినూత్న సంస్కరణలు తీసుకొచ్చి రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని రాష్ట్ర హోం మంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. మంగళవారం చాగల్లు మండలం చాగల్లులో, తాళ్లపూడి మండలం పెద్దేవంలో, కొవ్వూరు మండలం దొమ్మేరు లో నిర్వహించిన ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హోంమంత్రి తానేటి వనిత హాజరయ్యారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ లలో 8వ తరగతి విద్యార్థులకు మండలాల వారీగా నిర్వహించిన మండల స్థాయి ట్యాబ్ ల పంపిణీ ప్రారంభించి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు జగనన్న ప్రభుత్వంలో జరిగిన విద్యా సంస్కరణలపై ఇంగ్లీష్ లో మాట్లాడిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ ట్యాబ్ ల పంపిణీ విషయంలో ప్రతిపక్షాలు రాజకీయం చేయడం సరికాదని, ప్రభుత్వం పై బురద జల్లే అబద్ధపు ప్రచారాలను తల్లిదండ్రులు నమ్మవద్దని తెలిపారు. బైజుస్ కంటెంట్ తో పిల్లలకు ప్రభుత్వం అందించే ఉచిత ట్యాబ్ లలో లాకింగ్ విధానం కూడా ఉందన్నారు. ఒకవేళ ఎవరికైనా ఇబ్బంది కలిగితే సంబంధిత ప్రధానోపాధ్యాయులకు ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకుంటారని వివరించారు. పిల్లలకు మనం ఇవ్వగలిగే ఆస్తి చదువు ఒక్కటే అని బలంగా నమ్మిన సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆశయాన్ని నెరవేర్చే దిశగా తల్లిదండ్రులను తమ పిల్లలను ప్రోత్సహించాలన్నారు. జగనన్న విద్యా కానుక కింద ఉచితంగా పాఠ్యపుస్తకాలను, నోటుబుక్కులను, బ్యాగులు, యూనిఫామ్ అందచేస్తున్నారు.

## 27 మందితో వైసీపీ ఇన్‌ఛార్జిల

# రెండో జాబితా

అమరావతి బ్యూరో, ప్రతినిధి: రాబోయే ఎన్నికల దృష్టిలో ఉంచుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 27 మందితో అభ్యర్థుల రెండో జాబితా విడుదల చేశారు. తొలి జాబితాలో ఉన్న పలువురు నాయకుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.



తిరుపతి – భూమన అభినయ రెడ్డి
ప్రత్తిపాడు – వరవుల సుబ్బారావు
రామచంద్రపురం – పిల్లి సూర్యప్రకాశ్
మచిలీపట్నం – పేర్ని కృష్ణమూర్తి
రాజాం – తాళ్ల రాజేష్
అనకాపల్లి – మలసాల భరత్ కుమార్
పాయకరావుపేట – కంబాల జోగులు
పి.గన్నవరం – వేణుగోపాల్
రాజమహేంద్రవరం రూరల్ – చెల్లుబోయిన వేణు
పోలవరం –తెల్లం రాజ్యలక్ష్మి
కదిరి – మక్బూల్ అహ్మద్
చంద్రగిరి – చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
పెనుకొండ – కె.వి.ఉషాచరణ్
పాడేరు – విశ్వేశ్వరరావు
విజయవాడ సెంట్రల్ –వెల్లంపల్లి శ్రీనివాస్
వియవాడ వెస్ట్ – షేక్ ఆసిఫ్
జగ్గంపేట – తోట నర్సింహం
యర్రగొండపాలెం(ఎస్సీ – తాటిపర్తి చంద్రశేఖర్
ఎమ్మిగనూరు – మాచాని వెంకటేశ్
గుంటూరు ఈస్ట్ – షేక్ నూరి ఫాతిమా , నలుగురు ఎంపీలకు ఎమ్మెల్యే అభ్యర్థులుగా అవకాశం ఎంపీ మార్గాని భరత్‌కు రాజమండ్ర సిటీ సెగ్మెంట్, ఎంపీ వంగా గీతకు పిఠాపురం సెగ్మెంట్, ఎంపీ గొడ్డేటి మాధవికి అరకు అసెంబ్లీ టికెట్, ఎంపీ తలారి రంగయ్యకి కల్యాణదుర్గం టికెట్ ఇచ్చారు.

## జనవరి 7 నుంచి సంక్రాంతి ప్రత్యేక రైళ్లు



సంక్రాంతి పండుగ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. రద్దీని దృష్టిలో పెట్టుకొని 32 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు తెలిపింది. జనవరి 7వ తేదీ నుంచి జనవరి 27వ తేదీ వరకు వివిధ తేదీల్లో వివిధ ప్రాంతాల నుంచి రైళ్ల రాకపోకలు ఉండనున్నాయి. ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీతో పాటు స్లీపర్, జనరల్ బోగీలు ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ప్రత్యేక రైళ్లు ఇవే... సికింద్రాబాద్ – బ్రహ్మపూర్, బ్రహ్మపూర్ – వికారాబాద్, విశాఖపట్నం – కర్నూలు, శ్రీకాకుళం – వికారాబాద్, సికింద్రాబాద్ – తిరుపతి, సికింద్రాబాద్ – కాకినాడ టౌన్, సికింద్రాబాద్ – నర్సాపూర్ మార్గాల్లో రైళ్లు నడవనున్నాయి.

## నేడు టిపిసిసి కార్యవర్గ సమావేశం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జనవరి 3వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు గాంధీ భవన్ లో టీపీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం టీపీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనుంది. ఈ సమావేశంలో నూతనంగా నియమితులైన ఏఐసీసీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, ఏఐసీసీ ఇంచార్జ్ కార్యదర్శులు, పీఏసీ సభ్యులు, పి.ఈ.సి సభ్యులు, మంత్రులు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసీ అధ్యక్షులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, చైర్మన్ లు అధికార ప్రతినిధులు పాల్గొంటారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక జరుగుతున్న మొదటి కార్యవర్గ సమావేశం.రాబోయే పార్లమెంట్ ఎన్నికల అంశాలపై చర్చ జరగనుందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

## తబ్లిగి జమాత్‌కు నిధులు కేటాయింపుపై హైకోర్టులో విచారణ

**పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ**

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తబ్లిగి జమాత్‌కు నిధులు కేటాయింపుపై హైకోర్టులో విచారణ జరి గింది. వక్ఫ్ బోర్డు నిధులతో ప్రభుత్వానికి సంబంధం లేదనేది పిటిషనర్ వాదన. నిధులు విడు దల చేయాలని వక్ఫ్ బోర్డును ఆదేశించే హక్కు ప్రభుత్వానికి లేదని పిటిషనర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. నిధులు కేటాయిస్తూ చేస్తూ జారీ చేసిన జీఓను రద్దు చేయాలని కోరుతున్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తులు మైనారిటీ వెల్ఫేర్ కోసమేనని ప్రభుత్వం వాదిస్తోంది.తబ్లిగి జమాత్‌ను రష్యాతో పాటు మరి కొన్ని దేశాలు బ్యాన్ చేశాయని పిటిషనర్ తరుపు న్యాయవాది వాదనలు వినిపించారు. రష్యా వాళ్ళు భగవద్గీతను కూడా బ్యాన్ చేశారు కానీ మనం అనుసరిస్తున్నాం కదా అని హై కోర్టు ప్రశ్నించింది. 2020లో భైంసాలో ఇలానే సభ పెడితే ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయని పిటిషనర్ తరుపు న్యాయవాది పేర్కొన్నారు. డిసెంబర్ 13న రూ.2.45 కోట్లు నిధులు మంజూరు చేస్తూ జీవో జారీ చేయడం జరిగింది. అయితే పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి హై కోర్టు ఆదేశాలు జారీ చేసింది

# గవర్నర్‌కు అయోధ్య అక్షింతలు అందజేత

**● శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు ● దర్శనానికి తప్పకుండా వస్తానని.. ఆనందంగా అక్షింతలు స్వీకరించిన గవర్నర్ ● జైశ్రీరామ్ నినాదలతో హోరెత్తిన రాజ్ భవన్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ తొలి పౌరురాలు తమిళ సై సౌందర రాజన్‌అ యోధ్య రాముల వారి అక్షింతలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు అందజేశారు. జనవరి ఒకటవ తేదీ నుంచి 15వ తారీకు వరకు నిర్వహించే జన సంపర్క అభియాన్ కార్యక్రమాన్ని జనవరి 1న సోమవారం రాష్ట్ర గవర్నర్ గారి చేత ప్రారంభించారు. అయోధ్యలో భవ్యమైన రామ మందిర నిర్మాణంతో వందల ఏళ్ల నాటి హిందువుల కల సహకారమవుతోందనీ శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు సభ్యులు పేర్కొన్నారు. ప్రపంచంలోని ప్రతి హిందువుకు రాముల వారి అక్షింతలు అందజేసి, మందిర దర్శనానికి ఆహ్వానం పలుకుతున్నట్లు చెప్పారు. అందులో భాగంగానే తొలిరోజు రాష్ట్ర ప్రథమ పౌరురాలు గవర్నర్ గారికి సంప్రదాయబద్ధంగా బొట్టుపెట్టి , అక్షింతలు, కుంకుమ, పసువు , గాజులు అందజేసి రామమందిరా దర్శనానికి ఆహ్వానం పలికినట్లు వివరించారు. ఈ సందర్భంగా గవర్నర్ గారు మాట్లాడుతూ.. దర్శనానికి తప్పకుండా వస్తానని చెబుతూ, ఆనందంతో అక్షింతలు స్వీకరించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జైశ్రీరామ్ నినాదాలతో రాజ్ భవన్ లో హోరెత్తించారు. రామ లక్ష్మణ జానకి.. జై బోలో హనుమాన్ కి అంటూ ప్రతిగా అక్కడ ఉన్నటువంటి హిందూ బంధువులు అందరూ కూడా నినాదించడం విశేషం. రాజకీయాలకు అతీతంగా ప్రతి హిందువును అయోధ్య రామ జన్మభూమి దర్శనానికి ఆహ్వానిస్తున్నట్లు శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు చెప్పారు. జనవరి 15వ తేదీ వరకు కోట్లాదిమంది హిందువులను కలిసి అక్షింతలు అందజేసి అయోధ్యకు ఆహ్వానం పలుకుతున్నామని అన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలోని ప్రధాన నగరాలతో పాటు ప్రతి గ్రామము, బస్తీ, పల్లె, తండా, గిరిజన ప్రదేశాలకు కూడా రాముడి అక్షింతలు చేరాయని, వాటి పంపిణీ ఈరోజుతో ప్రారంభమైందని వారు తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు సభ్యులు, విశ్వహిందూ పరిషత్ బాధ్యులు శ్రీ సురేందర్ రెడ్డి, పండరినాథ్, జగదీశ్వర్, డాక్టర్ రామ్ సింగ్, నరసింహమూర్తి, సునీత రామ్మోహన్ రెడ్డి, భాను ప్రసాద్, పగుడాకుల బాలస్వామి, శివరాములు,పద్మశ్రీ, ఉమా రెడ్డి, వాణి సక్కుబాయి, సింధుజ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే వ్యాఖ్యలపై
# షర్మిల స్పందన



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో మరో కీలక ఘట్టం నమోదు కాబోతోంది. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం దాదావు లాంఛనమే! ఆమె తన వైఎస్సార్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసేందుకు సిద్ధమవుతున్నారు! కాగా, ఇటీవల వైసీపీ అధినాయకత్వంపై తిరుగుబాటు బావుటా ఎగురవేసిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి... తన రాజకీయ ప్రస్థానం వైఎస్ షర్మిలతోనే అని ఇటీవల ప్రకటించారు. ఆమె కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడం అంటూ జరిగితే, తాను కూడా ఆమె వెంట కాంగ్రెస్ లోకి వెళతానని వివరించారు. ఆర్కే వ్యాఖ్యలపై మీడియా షర్మిలను ప్రశ్నించింది. అందుకామె స్పందిస్తూ... తన పట్ల, వైఎస్సార్ కుటుంబం పట్ల అభిమానం ప్రదర్శించినందుకు ఆర్కేకు ధన్యవాదాలు తెలిపారు. కాగా, తన రాజకీయ భవిష్యత్తుపై రెండజుల్లో స్పష్టతనిస్తానని షర్మిల తెలిపారు. ఇవాళ ఆమె వైఎస్సార్టీపీ ముఖ్యనేతలతో లోటస్ పాండ్ లో సమావేశమయ్యారు. ఈ సమావేశం కొద్దిసేపటి కిందట ముగిసింది. తమ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేస్తున్నట్టు ఆమె వారితో చెప్పినట్టు తెలిసింది.

### దీపా దాస్ మున్షీకి అభినందనలు తెలిపిన పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జీగా నియమితులైన దీపా దాస్ మున్షీని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసి అభినందించారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విషయాన్ని పొన్నం ప్రభాకర్ తన ఎక్స్ ఖాతా ద్వారా తెలిపారు. వీడియోను షేర్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇన్చార్జీగా ఉన్న మాణిక్ రావ్ ఠాక్రే స్థానం లో దీపాను హైకమాండ్ నియమించింది. పశ్చిమ బెంగాల్ సీనియర్ నేత ప్రియరంజన్ దాస్ మున్షీ భార్యే దీపా దాస్ మున్షీ. మాణిక్ రావ్ ఠాక్రేను పార్టీ అధిష్ఠానం గోవా, దయా డామన్ వ్యవహారాల ఇన్చార్జీగా నియమించింది.

### తుమ్మితే ఊడిపోయే ముక్కు
# కాంగ్రెస్ ప్రభుత్వం



**● కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ ఎందుకు రాయడం లేదు ● రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మెజార్టీ లేదు ● అందుకే బీఆర్ఎస్‌తో అవగాహన ● సిట్టింగ్ ఎంపీలకు సీటు గ్యారెంటీ అనే చర్చ జరగలేదు ● బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః రానున్న లోక్ సభ ఎన్నికల్లో పార్టీలోని సిట్టింగ్ ఎంపీలకు టిక్కెట్లు, కాంగ్రెస్ పాలన, బీఆర్ఎస్ నేతలపై విచారణ తదితర అంశాలపై బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మంగళవారం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ కోరుతూ కేంద్రానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం లేఖ ఎందుకు రాయడం లేదు? అని ప్రశ్నించారు. న్యాయ విచారణ పేరుతో కేసీఆర్‌కు మేలు చేసేలా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టే ముందు ఎలాంటి భూపరీక్షలు చేయలేదన్నారు. ఈ అంశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గోప్యంగా ఉంచుతోందని ఆరోపించారు. ఊచలు లెక్కపెట్టాల్సిన కేసీఆర్‌ను కాపాడుతోందని విమర్శించారు. తెలంగాణలో జరిగిన అవినీతిపై కేసీఆర్ ప్రభుత్వం సీబీఐ విచారణకు అంగీకరించలేదన్నారు. సీబీఐని రాష్ట్రంలోకి రాకుండా జీవో తెచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో సీబీఐ విచారణకు అంగీకరిస్తుందా? అని నిలదీశారు.

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఏమిటో తెలియాలన్నారు. రేవంత్ రెడ్డి సీబీఐకి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. అప్పుడు విచారణ బాధ్యత కేంద్రం తీసుకుంటుందన్నారు. కేసీఆర్‌ను కాంగ్రెస్ కాపాడుతోందని ఆరోపించారు. అందుకే న్యాయ విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పూర్తి మెజార్టీ లేదని, అందుకే బీఆర్ఎస్‌తో అవగాహన కుదుర్చుకున్నారని వ్యాఖ్యానించారు. తుమ్మితే ఊడిపోయే ప్రభుత్వమిదని అన్నారు. కుటుంబ పాలన వల్లే కేసీఆర్ ఓడిపోయారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు గెలిచినా ఫలితం శూన్యమన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీలో లీడర్ ఎవరో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. అందుకే బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. సిట్టింగ్ ఎంపీలకు సీటు గ్యారెంటీ అనే చర్చ పార్టీలో ఎక్కడా జరగలేదని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ పని చేస్తున్నారని గుర్తు చేశారు.

# బీఆర్ఎస్ కార్యకర్తలు అధైర్యపడొద్దు

**దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడి**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: పార్టీ అధికారంలో లేకపోయినా ప్రజల వసరాలు తీర్చేలా పని చేస్తానని దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు దుబ్బాకలో బీఆర్ఎస్ కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సభలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ... 54 వేల మెజార్టీతో తనను గెలిపించి తన మీద చాలా బాధ్యత పెట్టారని చెప్పారు. గతంలో అధికారంలో లేకపోయినా హరీశ్‌రావు సిద్దిపేట అభివృద్ధి చేశారని.. అలాగే తాము ఇద్దరం జొడెద్దుల్లా పని చేసి దుబ్బాక, సిద్దిపేటను అభివృద్ధి చేస్తామని చెప్పారు. హరీశ్‌రావును మాజీ మంత్రి అని అనను.. మళ్లీ తాజా మంత్రి అవుతాడన్నారు. ఇది ఎన్నికల సంవత్సరం.. కార్యకర్తలు నిరాశ పడాల్సిన అవసరం లేదని కష్టపడి పార్లమెంట్ ఎన్నికల్లో పని చేద్దామని తెలిపారు.

# స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచాలి

**● పంచాయతీరాజ్ జెడ్పిటిసి, ఎంపిటిసి సర్పంచుల రిజర్వేషన్లు ● 22 శాతం నుంచి 40% కు పెంచాలి ● సీఎం రేవంత్‌కు బహిరంగ లేఖ రాసిన ఆర్ కృష్ణయ్య**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం పంచాయతీరాజ్ – జడ్పిటిసి ఎంపీటీసీ – సర్పంచ్ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 22 శాతం నుంచి 40 శాతం కు పెంచాలని విజ్ఞప్తి. మీ దృష్టికి తీసుకువచ్చినది ఏమనగా రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బీసీలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఎన్నికల సందర్భంగా బీసీలు కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా మద్దతు ఇచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలో బీసీ ప్రజల, రాజకీయ, ఆర్థిక, ఉద్యోగ ఉపాధికి సంబంధించిన అంశాలు చాలా ఉన్నాయి. బిజెపి పార్టీ – బీసీ ముఖ్యమంత్రి అని ప్రకటించిన బీసీలు ఆ పార్టీ కి మద్దతు ఇవ్వకుండా, కాంగ్రెస్ బీసీలకు సంబంధించి ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన వాగ్దానాలకె నమ్మి కాంగ్రెస్ పార్టీ కి మద్దతు ఇచ్చారు. ప్రధానంగా పంచాయతీరాజ్ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 22 శాతం నుండి 42 శాతం కు పెంచుతామని ఇచ్చిన వాగ్దానం బీసీ సమాజాన్ని బాగా ఆకట్టుకుంది. వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానుంది. బీసీ రిజర్వేషన్లు పెంచాలంటే ముందు కులాల వారి లెక్కలు సేకరించాలి. అందుకు గాను తమ వెంటనే స్పందించి ఈ క్రింది డిమాండ్లు పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం పంచాయతీరాజ్ సర్పంచ్ – ఎంపీటీసీ జడ్పిటిసి.ల బీసీ రిజర్వేషన్లు 22 శాతం నుంచి 42 శాతం కు పెంచాలి. బీసీ రిజర్వేషన్లు పెంచాలంటే మొదట కులాల వారి లెక్కలు తీయాలి. కులాల వారి లెక్కలు తీయడానికి వెంటనే ప్రభుత్వపరంగా ప్రక్రియ ప్రారంభించాలి. సుప్రీంకోర్టు బీసీ రిజర్వేషన్లు శాతం పంచడానికి కులాల వారి లెక్కలు కచ్చితంగా, శాస్త్రీయంగా లెక్కించాలని 2010 కర్ణాటక కేసులో, 2019 మధ్యప్రదేశ్ కేసులో రెండుసార్లు తీర్పు చెప్పింది. కావున తమరు వెంటనే స్పందించి కులాల వారి లెక్కలు తీసి స్థానిక సంస్థల రిజర్వేషన్లను 22 శాతం నుంచి 40శాతం కు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

### అభివృద్ధిని అడ్డుకుంటున్న మంత్రి
### ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

తెలంగాణ బ్యూరోప్రతినిధి(అందోల్లో అభివృద్ధి పనులను ఆపాలని మంత్రి దామోదర రాజనర్సింహ చూస్తున్నారని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆరోపించారు. మంగళవారం ఆయన సంగారెడ్డిలో మీడియా సమావేశంలో మంత్రిపై నిప్పులు చెరిగారు.


తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
డిస్ట్రిక్ట్ ఆర్&బి ఆఫీసర్ డివిజన్ వారి కార్యాలయం, మెదక్
టెండరు ప్రకటన
నిట్ నెం. DRBOR/R&B/MDK/3/2023-24/274, తేది: 02-01-2024
పని పేరు: 2023-2024 సంవత్సరానికి 11 పనులకు ఆర్ & బి సెక్షన్ నందు AM to AR రోడ్లు. మొత్తం అంచనా వ్యయం: రూ. 53.70 లక్షలు. బిడ్ ముగింపు తేది: 05-01-2024 మ॥ 3.30 గం॥లకు. ఇతర వివరములకు www.eprocurement.gov.in నందు చూడవచ్చును. సంప్ర॥ సెల్ నెం. 9553071503/9494162533.
సం/- డిస్ట్రిక్ట్ ఆర్&బి ఆఫీసర్, డివిజన్: మెదక్
DIPR.RO.No.2379-DP/CL/Advt/1/2023-24, Dt : 02-01-2024

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
సంక్షిప్త 'ఈ' ప్రొక్యూర్‌మెంట్
నిట్ నెం.39/EE/Divn.15/Sec'bad Zone/GHMC/2023-24, తేది: 02-01-2024
పని పేరు: సికింద్రాబాద్ జోన్, జీహెచ్ఎంసీ పరిధిలో ఆరు నెలల పాటు స్పెషల్ టాస్క్ ఫోర్స్ (STF) బృందాలు GHMC-రవాణా - (2) సంఖ్యల కోసం మెన్ అండ్ మెషినరీ అందించడం. అంచనా వ్యయం: 48.83 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం : 03-01-2024 మ॥ 12.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు డౌన్‌లోడ్ ముగింపు తేది మరియు సమయం: 06-01-2024 మ॥ 12.00 గం॥లకు. బిడ్ తెరచు తేది: 06-01-2024 మ॥ 12.15 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,డివిజన్ 15, GHMC, సెల్: 9704456422. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును
DIPR.RO.No.9101-PP/CL/Advt/1/2023-24 , Dt : 02-01-2024 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం. 15, GHMC


# మూసీ అభివృద్ధిపై సీఎం రేవంత్ సమీక్ష



**● మూసీ నదిపై పర్యాటక కేంద్రాలు ● అధికారులకు సూచించిన సీఎం రేవంత్ రెడ్డి ● పాల్గొన్న హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి అధికారులు**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీలోకి అధికారంలోకి వచ్చి తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి పదవీ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత పలు మార్పుల నేపథ్యంలో ప్రతిష్టాత్మక మూసి ప్రాజెక్టును లక్ష్యాలను చేస్తామని ప్రకటించారు. ఇందులో భాగంగా ప్రత్యేక అధికారులను సైతం నియమించారు. మూసీ నది అభివృద్ధి పై నానక్ రామ్ గూడ హెచ్ఎండిఏ కార్యాలయంలో అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మూసిని ప్రక్షాళన చేసి భవిష్యత్తులో అందరికీ ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు సమాచారం. మూసి అంటే మురికి కోపం కాదని ప్రతిష్టాత్మకంగా టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మునిసిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, జాయింట్ మెట్రోపాలిటన్ కమీషనర్ ఆమ్రపాలి, సీఎం ఓ ఎస్ డి అజిత్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే తిరిగి ఇచ్చేయండి

**● లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం ● మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం ఉవ్వెత్తున నడుస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి మార్కెట్ యార్డు నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పేదవాడిని అన్ని రంగాల్లో ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం ఏకైక ఎజెండా అని స్పష్టం చేశారు. ప్రజలు కోరుకునేదే ప్రభుత్వం చేస్తుందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా తప్పించుకోకుండా ఇబ్బందులను అధిగమించి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని తేల్చిచెప్పారు. మద్దులపల్లి మార్కెట్ యార్డు నిర్మాణం పేరుతో మట్టి దిబ్బలను తరలించి కొంత మంది కోట్ల రూపాయల సంపాదించారని ఆరోపించారు. అక్రమార్కులను వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. ఖమ్మంలో కోట్లు విలువచేసే భూమిని కబ్జా చేస్తే వారి నుంచి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆస్తి పేదలకు దక్కుతుందన్నారు. ఎవరైనా ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే తిరిగి అప్పగించాలని లేకుంటే ప్రభుత్వం తన పని తను చేసుకుంటూ పోతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు.




Muthoot Finance
వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్
GSTN - 37AABCT0343B1ZX
Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300, Ph:+91 484 2396478.2394712, Fax:+91 484 2396506.mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిలనుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో 13.01.2024,10 AM అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.

2వ వేలం తేదీ : 19.01.2024, 12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 1-4-249/154,/డి, డి1, ఇ మరియు ఎఫ్ శివసాయి కాంప్లెక్స్, కుడకుడ రోడ్, సూర్యపేట్, 508213 (సూర్యపేట్ జిల్లా) (3483)
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- కోదాడ (AP)(2142)- MSL- 13558, 13577, 13609, 13642, 13688,

2వ వేలం తేదీ : 18.01.2024, 03:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డి. నెం. 2-1-49/1, 1వ అంతస్తు, ఆఫీసర్స్ క్లబ్ ఎదురుగా, కె.ఎస్. రోడ్, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి, 534101 (పశ్చిమ గోదావరి జిల్లా) (0707)
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- ఏలూరు(0656)- MSL- 27031,

2వ వేలం తేదీ : 18.01.2024, 12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డి. నెం. 56-11-4, 1వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ పైన, బందర్ రోడ్, విజయవాడ-పటమట, కృష్ణా-520010 (కృష్ణా జిల్లా) (9017)
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- అవనిగడ్డ-(AP)(2511)- MSL- 12477, 12559, చల్లపల్లి(1994)- MSL- 20924, 20945, 21119, గన్నవరం -(AP)(3846)- MSL- 17772, 18049, గుడివాడ(0711)- MSL- 14222, గుడివాడ-ఏలూరు దారి(2321)- MAL- 3413, MDL- 263, 265, MHL- 1020, 1068, MSL- 9737, గుడ్లవల్లేరు - (AP)(3834)- MHL- 1449, గుంటూరు- కోరిటిపాడు మార్కెట్ సెంటర్ (1584)- MHL- 1310, MSL- 30434, హనుమాన్ జంక్షన్ (AP)(1514)- MSL- 21921, ఇబ్రహీంపట్నం (AP)(2048)- MHL- 3029, MSL- 32308, 32512, 32943, జగ్గయ్యపేట(1023)- MHL- 1230, 1412, MSL- 10770, 10921, 10922, 11093, 11109, 11178, కైకలూరు (AP)(1928)- MHL- 1109, కంచికచెర్ల-(AP)(2656)- MHL- 1283, 1615, 1741, 1745, MSL- 13163, 13201, 13237, 13269, కంకిపాడు - (AP)(4752)- MSL- 5425, 5516, మచిలీపట్నం (1347)- MSL- 23153, 23185, మైలవరం-(AP)(2286)- MSL- 29200, నందిగామ - (AP)(3753)- MAL- 9073, MSL- 23651, పేరేచెర్ల (గుంటూరు సబ్-నగర)(5186)- MSL- 226,విజయవాడ - కేదారేశ్వరపేట (3829)- MBL- 5255, MHL- 2336, 2723, 3058, 3069, 3110, MSL- 29098, విజయవాడ - విన్నకోత్తవారిచౌక్(3216)- MLM- 152, విజయవాడ 1 టస్ట్(0750)- MHL- 1781, విజయవాడ -బెంజ్ సర్కిల్(2007)- MHL- 2106, 2383, MSL- 29427,విజయవాడ- చిట్టినగర్(1910)- MSL- 28227, విజయవాడ -M G దారి(1647)- MBL- 3608, MSL- 30509, విజయవాడ - సత్యనారాయణపురం (1892)- MHL- 1745, 2489, విజయవాడ(గవర్నర్ పేట్)(0667)- MSL- 48398, 48422, విజయవాడ- భవానిపురం (0751)- MHL- 2620, MSL- 50551, 50580, విజయవాడ-గురునానక్ నగర్(2770)- MDL- 326, విజయవాడ-పటమట (1044)- MHL- 3013, విజయవాడ-రామవరప్పాడు(1454)- MSL- 40612, విజయవాడ వాడ -సింగ్ నగర్(1744)- MHL- 2878, 2896, 3356, MSL- 45189, 45212, 45240, 45279, వుయ్యూరు (0829)- MSL- 25000,

2వ వేలం తేదీ : 18.01.2024, 10:00AM , వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డి. నెం: 22-4-23, లాలాపేట్, పాత బస్ స్టాండ్, నక్షత్ర ఫ్యాషన్స్ పక్కన, గుంటూర్ -522003 (గుంటూర్ జిల్లా) (3489)
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- అమరావతి.. - (AP)(4548)- MAL- 3080, MSL- 7269, 7276, 7346, బాపట్ల(0701)- MHL- 1352, MSL- 35632, చెరుకుపల్లి - (AP)(3353)- LMS- 135, MSL- 19322, 19555, 20416, గుంటూరు - అమరావతి రోడ్(3650)- MSL- 17135, గుంటూరు - నెహ్రూ నగర్ (AP)(3998)- MSL- 20029, గుంటూరు-ఏటుకూరు రోడ్డు(0637)- MHL- 2189, MLM- 69, MSL- 35827, గుంటూరు- పట్టాభిపురం (2014)- MSL- 20338, 20478, 20479, క్రోసూర్ - (AP)(5093)- MHL- 10, 853, MSL- 1198, మాచెర్ల - (AP)(3561)- MHL- 2370, నరసరావుపేట(0734)- MHL- 1155, నరసరావుపేట-పల్నాడు బస్టాండ్(2670)- MSL- 12852, పార్దిపాడు-(AP)(2654)- MHL- 1155, MSL- 17909, 17971, 18092, 18153, పిడుగురాళ్ల( AP)(1981)- MSL- 17953, పొన్నూరు(0816)- MHL- 2476, MSL- 31281, 31429, సత్తెనపల్లి(0714)- MHL- 1470, MSL- 20641, 20660, తెనాలి -ప్రకాశం రోడ్డు(1801)- MHL- 1042, తెనాలి (0528)- MHL- 2299, వినుకొండ(1009)- MAL- 9628, MHL- 1369, MSL- 18859,

గమనిక:- వేలం వేసే తేదీ (13.01.2024) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్ధన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : విజయవాడ
Date : 03.01.2024

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2, Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

# అభ్యర్థుల మార్పుపై సీఎం జగన్ పునరాలోచన?

● ఏపీలోకి షర్మిల ఎంట్రీ దాదాపు ఖరారైనట్టే ● విపక్షాల ఐక్యతతో మారుతున్న రాజకీయం
● ఎప్పుడూ లేనంతగా జగన్‌ని ధిక్కరిస్తున్న నేతలు ● సర్వేల ఆధారంగానే ప్రక్షాళన అంటున్న అధికారపెద్దలు ● మళ్లీ సిటింగ్లకే టిక్కెట్లు ఖరారు చేస్తున్నట్లుగా సంకేతాలు

బి.వి.రమణ
9440740015



వైఎస్ఆర్సీపీలో అభ్యర్థుల కసరత్తు జరుగుతోంది. డిసెంబర్ 31లోపు 50 మంది ఇంచార్జుల మార్పుతో రెండో జాబితా వస్తుందని వారంతా.. ఒకటో తేదీ నుంచి పెన్షన్ కానుక పంపిణీతో ప్రజల్లోకి వెళ్లడం ప్రారంభిస్తారని నాలుగు రోజులుగా చెబుతున్నారు. కానీ ఆ జాబితా మాత్రం విడుదల కాలేదు సరి కదా.. మెల్లగా పాత అభ్యర్థులకే టిక్కెట్లు ఖరారు చేస్తున్నట్లుగా సమాచారం ఇస్తున్నారు. తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దన్న సంకేతాలు పంపుతున్నారు. దీంతో వైఎస్ఆర్సీపీలో మళ్లీ యూటర్న్ నిర్ణయాలు జరుగుతున్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. అభ్యర్థుల మార్పుపై సీఎం జగన్ వునారాలోచిస్తున్నారని.. మారుతున్న రాజకీయంతో పాటే వ్యూహాలను కూడా మార్చుకోవాలనుకుంటున్నారని అంటున్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీకి షర్మిల అధ్యక్షురాలు కావడం ఖాయమన్న ప్రచారం కొంత కాలంగా జరుగుతోంది. ఇటీవల ఏపీ కాంగ్రెస్ నేతలందర్నీ పిలిపించుకున్న హైకమాండ్ దాదావుగా ఇదే సందేశాన్ని ఇచ్చింది. ఇక లాంఛనంగా షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ బాధ్యతలను తీసుకోవడమే మిగిలింది. అప్పుడే షర్మిల వల్ల ఎవరికి నష్టం అన్నదానపై చర్చలు ప్రారంభమయ్యాయి. ఎవరికి నష్టమో.. ఆ పార్టీ అగ్రనేతలకు బాగా తెలుసు. అందుకే షర్మిల వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. తాను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి కడప నుంచి పార్లమెంట్ కు పోటీ చేస్తానని సంకేతాలు పంపుతున్నారు. అదే సమయంలో క్రిస్మస్ పండుగకు టీడీపీ ముఖ్య నేతలకు ఎప్పుడూ లేని విధంగా గిఫ్ట్ పంపారు. ఇవన్నీ రాజకీయంగా వ్యూహాత్మకంగా జరుగుతున్న పరిణామాలే. షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వస్తే. దళిత, మైనార్టీల్లో ఓ పది శాతం మంది కాంగ్రెస్ వైవు మళ్లినా అది ఎవరికి డ్యామేజ్ జరుగుతుందనేదానిపై రాజకీయవర్గాలకు భిన్నాభిప్రాయాలు లేవు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థుల కొరత కూడా ఉండదు. టిక్కెట్ రాదని తెలిసి వైసీపీకి గుడ్ బై చెప్పేసిన మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే తాను షర్మిల వెంట నడుస్తానని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో షర్మిల చేరిక ఖాయమని ఆయన నిర్ధారణకు రావడంతోనే ఈ ప్రకటన చేశారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇక జగన్మోహన్ రెడ్డి టిక్కెట్లు నిరాకరిస్తున్న వారిలో ఎక్కువ మంది వైసీపీలో ఉండే అవకాశం లేదు. ఎందుకంటే.. టిక్కెట్లు పొందే నేతలు తమను రాజకీయంగా నిర్వీర్యం చేయాలని అనుకుంటారు. పార్టీని వీడటం తప్ప మరో మార్గం లేదు. వీరందరికీ టీడీపీ, జనసేనల్లో చాన్స్ దొరకదు. కానీ షర్మిల వల్ల కాంగ్రెస్ పార్టీలో చోటు దొరుకుంది. అంటే .. బలమైన అభ్యర్థుల కొరత కూడా తీరుతుంది. ఇలాంటి వారంతా వైసీపీ క్యాడర్ ను తీసుకుని కాంగ్రెస్ పార్టీకి వెళ్తారు. ఇంచార్జుల్ని మార్చే విషయంలో సీఎం జగన్ ముందు ఈ అతి పెద్ద సమస్య వచ్చి పడింది.

వైసీపీ పై సీఎం జగన్కు పూర్తి స్థాయిలో పట్టు ఉందని ఎక్కువ మంది నమ్ముతారు. ఆయన చెప్పిందే వేదం అని భావిస్తారు. అదే నిజం కూడా. కానీ అధికారంలో ఉండే ఏ పార్టీ అధ్యక్షుడికైనా ఆ పవర్ ఉంటుంది. ఎన్నికలకు ముందు.. పార్టీకి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయన్న ప్రచారం ఉన్నప్పుడు తమ డిమాండ్లపై ఏ మాత్రం తేడా వచ్చినా.. ధిక్కారం వినిపిస్తారు. అలాంటివి ఇప్పుడు వైఎస్ఆర్సీపీలో ఎక్కువగా వినిపిస్తున్నాయి. జగన్ తరవున వైఎస్ఆర్సీపీ వ్యవహారాలను చక్కబెట్టే టాప్ ఫోర్ నాయకుల్లో ఒకరు అయిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి సోదరుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి చేసిన తిరుగుబాటు దీనికి నిదర్శనం. ఉత్తరాంధ్ర నుంచి అవకాశం రాని నేతలంతా అదే బాటలో ఉండనున్నారు. చివరికి రాయలసీమ నుంచి కూడా ధిక్కారం వినిపించే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. పెనుమలూరు ఎమ్మెల్యే పార్థసారధి సీఎం జగన్ తనను నమ్మలేదంటూ చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. రాజకీయ పార్టీల్లో ఒక్క సారి అంటుకుంటే.. అది దావాలనం అవుతుంది.ఎదురుగా షర్మిల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఉంటే.. ఇక కట్టు తెగిపోతుందన్న అంచనాలు వస్తాయి. ఇది వైసీపీ అగ్రనాయకత్వాన్ని వెనక్కి లాగుతున్న రెండో అంశం.

టీడీపీ – జనసేన పొత్తులు పెట్టుకోవడంతో ఏపీ రాజకీయ సెంటిమెంట్ చాలా వరకూ మారిపోయింది. పవన్ కల్యాణ్ ను పదే పదే టార్గెట్ చేసి ఆయనను టీడీపీతో కలిసేలా పరిస్థితులు కల్పించింది వైసీపీ నాయకులేనన్న సెటైర్లు ఉన్నాయి. అసలు కలిసిపోయిన తర్వాత దమ్ముంటే ఒంటరిగా పోటీ చేయమనే సవాళ్లను చేస్తున్నారు. ఇలాంటివి రాజకీయాల్లో.. వేరే అర్థాలకు కారణం అవుతాయి. ఇప్పుడు బీజేపీ కూడా వైసీపీకి వ్యతిరేక కూటమిలో చేరనుందేన్న ప్రచారం జరుగుతోంది. బీజేపీ .. వైసీపీ వ్యతిరేక కూటమిలో ఉంటే తమకు ఎంత నష్టం జరుగుతుందో వైసీపీ పెద్దలకు బాగా తెలుసు. గత ఎన్నికల సమయంలో బీజేపీతో పొత్తు లేకపోయినా.. టీడీపీని ఓడించడానికి బీజేపీ కావాల్సిన సహకారం అందించింది. అందుకే చంద్రబాబు పదవి కాలం ముగియక ముందే .. ఈసీ ద్వారా ఎల్వీ సుబ్రహ్మణ్యాన్ని సీఎస్గా నియమించుకుని రెండు నెలల ముందుగానే పాలనను పరోక్షంగా తమ చేతుల్లోకి తెచ్చుకోగలిగారు. ఈ సారి బీజేపీ టీడీపీ, జనేసన కూటమికి సహకరిస్తే.. అంత కంటే ఘోరమైన పరిస్థితి వైసీపీకి ఎదురయ్యే అవకాశం ఉందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.

ఈ రాజకీయ పరిణామాలన్నింటినీ విశ్లేషించుకున్న వైఎస్ఆర్సీపీ పెద్దలు ఇంచార్జులు మార్పు అనే వ్యూహంపై వెనక్కి తగ్గాని నిర్ణయించుకున్నట్లుగా కనిపిస్తోంది. మైలవరం నుంచి వసంత కృష్ణప్రసాద్ ను మార్చేస్తామని ముందుగా నిర్ణయించారు. వేరే చోట నుంచి పోటీ చేయాలని సూచించారు. కానీ ఆయన తాను అసలు పోటీ చేయనని చెప్పి వెళ్లిపోయారు.సీఎంవో పిలిచినా రాలేదు. కానీ మళ్లీ మైలవరంలోనే పోటీ చేసేందుకు చాన్సిస్తామని చెబితేనే వచ్చారు. ఇప్పుడు ఆయనకే టిక్కెట్ ఖరారు చేశారు. అలాగే బాలినేని శ్రీనివాస రెడ్డి , రోజా , అంబటి రాంబాబు సహా కీలక నేతలందరి పేర్లు మార్పు జాబితాలోకి వచ్చినా మళ్లీ తప్పించారు ఇప్పటికే 11 నియోజకవర్గాల్లో నియోజకవర్గాలను మార్చారు. ఇందులో అటూ ఇటూ తిప్పిన వారు కాకండా నికరంగా ముగ్గురికే టిక్కెట్ నిరాకరించారు. ఇక మహా అయితే మరో పది మందికి మాత్రమే టిక్కెట్ నిరాకరిస్తారని.. సిట్టింగ్లకే చాన్సిస్తారని వైసీపీ వర్గాలు ప్రచారం ప్రారంభించాయి. మొత్తంగా కసరత్తు పేరుతో వైసీపీలో చిచ్చు పెట్టుకోవడం తప్ప.. పెద్దగా మార్పులేమీ ఉండవని వైసీపీ వర్గాలు ఇప్పుడు గట్టిగా నమ్ముతున్నాయి.

---

ఇటీవల కాలంలో తెలంగాణలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, తమ మానిఫెస్ట్ లో వివిధ రకాల ఉచిత హామీలు ప్రజలకు ఇచ్చింది, అదే తరుణం లో హామీల వర్షంతో ప్రభుత్వం ఏర్పాటు చేసింది, వెంటనే అవి అమలు చేయాలనే యోచన లో ఉంది, వెంటనే ప్రభుత్వం 'ప్రజా పాలన ' అనే పేరుతో ' అరు గ్యారెం టీ ల ' ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తుంది, అయితే మరి ఇవన్నీ అమలు చేయాలంటే చాలా బడ్జెట్ కేటాయింవులు ఇవాల్సి ఉంటుంది.

ఆరు గ్యారెంటీ లు: అరు గ్యారెంటీ లలో మొదటిది ఇంటింటి మహాలక్ష్మి పేరుతో మహిళలకు 2500 రూపాయలు, రైతులకు కౌలు రైతులకు 15 వేలు, ఇల్లు లేని పేదలకు 5 లక్షల ఆర్థిక సహాయం, గ్యాస్ కనెక్షన్ కు ఐదు వందలు, వ్యవసాయ కూలీలకు 12 వేలు, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఇలా ఉచితాలు ప్రకటించింది.

మొత్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా ఉచిత హామీలకు కొన్ని షరతులు లేకుండా వెళ్తుంది, అందులో ఆన్లైన్ విధానం

## ఉచితాలు వద్దు ఉపాధి కావాలి

లేకుండా పేపర్ రుపం లో తీసుకోవడం అందరికీ అర్థం కావట్లేదు, రాష్ట్రం లో రేషన్ కార్డు లేకుండా ఉన్న వాళ్ళు చాలా ఉన్నారు, ముందుగా రేషన్ సమస్య నీ పరిశీలనా చేసి దానికి అనుగుణంగా వెళ్తే ఏలాంటి ఇబ్బంది ఉండదు అని అనుకోవచ్చు, సరైన విధానం డేటాతో వెళ్లకుండా సాధ్యం కాదని తెలుసు కోవాలి, అసలు రైతులకు కౌలు రైతులకు ఏ విధంగా ఇసారో తెలియటం లేదు, ముందుగా రాష్ట్రం లో ఎంత వరకు కౌలు రైతులు ఉన్నారో లెక్కలు తీయాల్సి ఉంటుంది, అదే విధంగా రైతులు భూమినీ కౌలు దారులకు ఇస్తే, రైతులకు పరిహారం రైతు బంధు అపే విధంగా చూడాలి, కౌలు దారుల చట్టం అమలు చేసే విధంగా చేయాలి, అదేవిధంగా వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు పెట్టీ వాళ్ళకి ఏడాది పాటు ఉపాధి ఉండే విధంగా కూలీలకు పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు చుక్కలు చూస్తున్నాయి, కూలీలకు బ్రతకలేని పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం కూడా మహిళలకు సహాయం అందించడంలో కొంత మేర అలోచన చేయాలి, ప్రభుత్వ జాబ్ లు ఉన్న మహిళలకు మినహా ఇవ్వాలి, అది కూడా దారిద్ర్య రేఖకు దిగువ నున్న ఉన్న మహిళలకే వర్తింవు చేయాలి, డబ్బులు ఇచ్చిన కూడా ఉపాధి పెట్టే విధంగా కుటీర పరిశ్రమలు పెట్టుకొ ని ఇంట్లోనే ఉపాధి ఉంటే ప్రజల తలసరి ఆదాయం కూడా పెరుగుతుంది అని చెప్పవచ్చు, అది రాష్ట్రం కి కూడా ఉపయోగ పడుతుంది. అదేవిధంగా ఉచిత గ్యాస్ కనెక్షన్ మరియు పవర్ అనేవి పేదలకు మధ్యతరగతి దిగువ మధ్య తరగతి వాళ్ళకి ఇచ్చే విధంగా చూడాలి, ఇంతక ముందే నాయి బ్రాహ్మణులకు రజకులు ఇస్తుంది, కాబట్టి ఏదేని ఉచితలు కాకుండా ఉపాధి ఇచే విధంగా ఉంటే బాగుంటందని అని అనుకోవచ్చు.

రాష్ట్ర ప్రభుత్వం ఉచితాలు పెట్టీ గెలిచింది, ఇప్పుడు అవి అమలు చేయాలంటే చాలా కుదింవు చేయాలి, గత ప్రభుత్వం రైతు బంధు, దళిత బందు, వంటివీ పెట్టీ విఫలం అయ్యింది, రైతూ బందు కు ఇచ్చ్చే ముందు ఒక అడ్డు కట్ట లేకుండా చేసింది, కేవలం ఐదు ఎకరాల లోపే ఉంటే బాగుంటందని ప్రజలు వాపోయారు, అయిన ప్రభుత్వం భూస్వాములకు దోచి పెట్టింది, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది, ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం తీర్చలేని హామీలు ఇచ్చింది అని చెప్పుకోవచ్చు, ఇప్పుడు ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ఉచితలపై వునరాలోచన చేయాలి, లేకపోతే రాష్ట్రం అరు గ్యారెంటీ లు అమలు చేయలేము అనీ చెప్పవచ్చు.

ఇప్పటి కైన రాష్ట్ర ప్రభుత్వం ముందుగా రాష్ట్ర లో ఉన్న దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభా నీ లెక్క తీసి, నిరుపేదలకు ఉచితాలు ఇచ్చే విధంగా చేయాలి, అరు గ్యారెంటీ లు విషయం లో అన్ని కోణాల్లో చూసి అమలు చేయాలి, ఉపాధి ఇచ్చే విధంగా చూడాలి ఉచితాలతో ప్రజలను సోమరులని చేయకూడదు అని కోరుకుందాం..!

---

# నూతన సంకల్పానికి సిద్ధ పడండి

● రాజ్యాంగ స్వేచ్ఛ హరిస్తున్న ప్రభుత్వం ● వ్యవస్థలను పదే పదే నాశనం చేస్తున్న అధికార గణం
● ప్రతిపక్షాలకు సైతం రక్షణ కరువు ● ప్రశ్నించే గొంతుకలపై కేసుల పరంపర
● అప్రకటిత ఎమర్జన్సీ ఫ్యాసిస్ట్ పాలన

డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్
9849328496

మన భారత దేశంలో డా.బీ.ఆర్.అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలోని పీఠిక మొత్తం రాజ్యాంగానికి మూలం. రాజ్యాంగ లక్ష్యాలకు,ఆదర్శలకు, ఆశయాలకు ప్రతిబింభం.ఈపీఠిక రాజ్యాంగానికి ఆత్మ వంటిది.అలాంటి రాజ్యంగం లోని ముఖ్య విషయాల్లో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం,సామాజిక,ఆర్థిక న్యాయం, కుల, మత, ప్రసక్తిలేని లౌకిక,ప్రజాస్వామిక సంక్షేమ రాజ్యానికి ప్రతీక మన రాజ్యాంగం.అలాంటి సమోన్నత ఆశయాలతో రూపొందింది. ప్రపంచ రాజ్యాంగాలకే ఆదర్శవంతమైనది.విపులమైనది,అతి పెద్ధ రాజ్యాంగంగా సుప్రసిద్ధిమైనది. అలాంటి విలువలు గల రాజ్యాంగం, గత పదేళ్ళ బీజేపీ పాలనలో ఒక్కొటొక్కటిగా ఆ విలువలు, ఆశయాలు,ప్రజల ఆకాంక్షలు పతనవౌతూ,స్వతంత్ర ప్రతిపత్తిగల రాజ్యాంగ వ్యవస్థలు నాశనమౌతూ చివరకు తన ఉనికికే ప్రమాదం దావురించింది.ప్రస్తుతం ప్రజాస్వామ్య వ్యవస్థకే చేటు కాలం దావురించింది.

ఇప్పుడు దేశంలో ఏక వ్యక్తి పాలన,విగ్రహారాధన,అప్రకటిత ఎమర్జన్సీ ఫ్యాసిస్ట్ పాలన కొనసాగుతుంది. అధికార పక్ష నియంతృత్వాన్ని ప్రశ్నించి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవలసిన ప్రతిపక్షానికే రక్షణ కరువైంది.లోక్ సభలో ప్రశ్నించినందుకు రికార్డు స్థాయిలో మూకుమ్మడిగా పార్లమెంటు నుండి ప్రతిపక్షాన్ని బహిష్కరించింది. వారు చేసిన నేరం ఏమిటి? దుండగులు సభలోపలికి దూసుకువచ్చి కలర్ క్యాన్లతో బీభత్సం సృష్టిస్తే,ప్రభుత్వాన్ని నిలదీయటం నేరమా? వారు ప్రవేశించేందుకు వీలుగా పాస్లు ఇచ్చిన బీజేపీ ఎంపీని మాత్రం ఏచర్యలు తీసుకో కుండా వదిలేశారు.ఇది న్యాయమా? ఒకవేళ ఆ అగంతకులు విష వాయివులనే వెదజల్లి ఉంటే ఏమయ్యేది? స్పీకర్ తో సహా,మంత్రులకు,ఎంపీలకు ఇతర సిబ్బందికి ప్రాణాలు గాలిలో కలిసేవి కావా? పార్లమెంటుకే రక్షణ ఏర్పాట్లను ప్రశ్నించటం నేరమా?ఈ పార్లమెంటు లో ప్రతిపక్షం ఉన్నదే ప్రజల పక్షాన ప్రభుత్వంతో చర్చలు జరిపటానికి.కానీ ఇప్పుడు ఏం జరుగుతుంది? గత పదేళ్ళుగా రూపొందిన అతి కీలక బిల్లులు ఏలాంటి చర్చలు లేకుండానే ఏకపక్షంగా మూజువాణి ఓటుతో అధికారపక్షం పాస్ చేసుకుంటూ బుల్ డ్రోజ్ చేసుకుంటూ వెళుతుంది.




న్యాయస్థానంలో ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పులు చెప్పిన సుప్రీంకోర్ట్ న్యాయమూర్తికి పదవీ విరమణ తరువాత రాజ్యసభ పదవిని ప్రసాధించింది.ఒక వేళ అది చట్టబద్ధం కావచ్చేమో కానీ,నీతిబద్ధం మాత్రం కాదు.కాగ్ వంటి రాజ్యాంగ బద్ధమైన సంస్థలో పార్టీ అనుకూలురికే పదవులు దక్కాయి.పార్లమెంటులో కాగ్ నివేదికల రిపోర్ట్ లను ప్రభుత్వం ఎన్నడూ లక్ష్య పెట్టలేదు.ప్రభుత్వ పాలనా లోపాలను,ఆర్థిక అవకతవకలను కాగ్ అనేకం ఎత్తి చూపింది.అయినా ప్రభుత్వం అసలు ఆ నివేదికలపై చర్చకూడా జరపలేదు. కాంగ్రేస్ లోని అవలక్షణాలను బీజేపీ కూడా క్రమంగా బీరుపోకుండా వుణికి వుచ్చుకుంది. బీజేపీలోకి సీల్డ్ కవర్ సంస్కృతి ప్రవేశించింది. ఇటీవల మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్గఢ్ శాసనసభ ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రుల ఎంపిక ప్రజాస్వామ్య బద్ధంగా జరగలేదు. ఏకపక్ష కాంగ్రేస్ అధిష్టాన సంస్కృతిని తలపించింది. గతంలో వాజ్ పాయి, అద్వానీ హయాంలో మాదిరిగా పార్లమెంటరీ బోర్డు ఆమోదం, కేంద్ర పరిశీలకుల నివేదికలు వంటి ప్రక్రియలను అనుసరించ లేదు.ఒక రకంగా ఈ సీల్డ్ కవర్ సంస్కృతి గుజరాత్తోనే మొదలైంది. 2021లో విజరు రూపానీ స్థానంలో భూపేంద్ర పటేల్ ముఖ్యమంత్రి కావడంతో ఇది మొదలైంది. అదే విధానం ఇప్పుడు భజన్లాల్ శర్మ, మోహన్ యాదవ్, విషుదేవ్ శారు ఎంపిక విషయంలోనూ కొనసాగింది.

ఒకవైవు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకంలోనూ,వారి పనితీరుపై కార్యనిర్వాహక శక్తుల ఒత్తిడులు, బెదరివుల స్థాయికి చేరుకుంది. గతంలోనే ఐదుగురు న్యాయమూర్తుల స్వేచ్ఛాయుత పనిలో ప్రభుత్వ జోక్యాన్ని నిరసిస్తూ పత్రికా సమావేశం పెట్టి తమ ఆవేదనను వెళ్ళగక్కారు. ఇప్పుడు ఈసీ స్వతంత్రతకు విఘాతం కలిగేలా,తాజాగా జరిపిన చట్ట సవరణ ఎన్నికల కమిషనర్ల నియామకం విషయంలో ప్రభుత్వం మాటే చెల్లుబాటు అవుతుంది. ఈ నియామక కమిటీలో గతంలో ఉన్నట్లుసుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యుడిగా ఉండే సంప్రదాయానికి తిలోదకాలు ఇచ్చారు. వారు ఇప్పుడు ఆయన స్థానంలో ప్రధాని నియమించిన కేంద్ర మంత్రి ఒకరు సభ్యుడిగా ఉంటారు. ఇక కమిటీలో ప్రతిపక్ష నేత అభిప్రాయానికి విలువేముంటుంది? ఇక ఎన్నికల వ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తితో సజావుగా పనిచేస్తుందా? ఈ విషయంలో అనేక సందేహాలు తలెత్తుతున్నాయి.ఇప్పటికే సీబీఐ,ఐటీ,ఈడీ మొదలైన సంస్థలు ప్రభుత్వపరంగా కాకుండా బీజేపీ అనుకూలంగా పని చేస్తున్నాయనే అభిప్రాయాలతో దేశవ్యాప్తంగా అవి అప్రదిష్టను మూటకట్టుకున్నాయి. బ్రీటీషు పాలన కంటే అన్యాయంగా విభజించు పాలించు సూత్రాన్ని బీజేపీ అనుసరిస్తుంది.ఈ దశాబ్దంలో ,బీజేపీ పాలనలో అనేక కుల,మత సంఘర్షణలు చెలరేగాయి. మైనార్టీలపై మత వివక్షతల హింసాకాండ,మానవ హననం అంతర్జాతీయంగా చర్చనీయమైంది. మణిపూర్ లో మారణహోమం,ఆదివాసీ గిరిజన స్త్రీలపై హత్యాచారాలు, వివస్త్రలను చేసి బహిరంగంగా ఊరేగించటం స్త్రీలోకానికి, మానవత్వానికే మాయని మచ్చను తెచ్చినప్పుడు అక్కడ బీజేపీ డబల్ ఇంజెన్ సర్కార్ ఉండి కూడా మౌనం దాల్చింది.ఇంకా ఆ మారణకాండ, హింస,హత్యలు నేటికీ రావణాసురుని కాష్టంలా తగలబడుతూనే ఉంది. అయినా మన మౌన ముని బాబా రేడియోలో తప్ప మన్ కీబాత్ వివరించడు.కాశ్మీర్ అప్రజాస్వామిక విభజన అక్కడి ప్రజల,నాయకుల స్వేచ్ఛకు సంకెళ్ళు,సైనిక పాలన,ఇంటర్నెట్ నుబంద్ చేయటం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయమైంది. వీటికి తోడు అదానీలాంటి ఆర్థిక నేరగాడితో దోస్తీ,ఆయనకు అనుకూల విధానాలు దేశ ప్రతిష్టకు అపకారం చేయటమే. నిత్యావసర ధరల పెరుగుదల, రికార్డు స్థాయిలో రూపాయి పతనం చెందుతూ ఉండటం .ప్రశ్నించే పత్రికలు,సమాచార ప్రసార, ప్రచార సాధానాలపై ప్రభుత్వ గుత్తాధిపత్యం. బీజేపీ మత సిద్ధాంతాలకు అనుకూల సినిమాలకు ప్రోత్సాహం,లేదా అణచివేత మన ప్రజాస్వామిక వ్యవస్థకు అవమానమే. ప్రభుత్వ విధానాలను విమర్శిస్తే అక్రమ కేసులు బనాయించి సీనియర్ పాత్రికేయులను,సంపాదకులను.ప్రొఫెసర్లను,హాస్యాన్ని పంచే కళాకారులను, కవులను,రచయితలను కూడా అరస్టులు చేసి జేళ్ళలో నిర్భంధించే అరాజక అటవిక పాలనను బీజేపీ ప్రభుత్వం నడిపిస్తుంది.మహిళా క్రీడాకారులపై లైంగికంగా వేధించిన బీజేపీ ఎంపీకి కొమ్ముకాయటం ప్రభుత్వానికి తలఒంవులు కావా? వారు దేశం కోసం క్రీడా బరిలో దిగి తెగించి, పోరాడి సాధించిన జాతీయ, అంతర్జాతీయ పతకాలను తిరిగి ప్రభుత్వానికి వాపస్ చేయటం ఈ ప్రభుత్వానికి ఎంత అవమానం.! రాబోయే ఎన్నికల లో కూడా తిరిగి బీజేపీ ప్రభుత్వమే మూడోసారి కూడా అధికారంలోకి రావడం అంటూ జరిగితే.. ఈ దేశాన్ని,మన రాజ్యాంగాన్ని ఆ అయోద్య రాముడు కూడా కాపాడలేడు.దేశ ప్రజలారా తస్ మాత్ జాగ్రత్తా. దేశంఎదుర్కొం టున్న సాంఘీక,ఆర్థిక,రాజకీయ,సాంస్కృతిక పరిస్థితులను, సమస్యలను పరిశీలించి బాధ్యతతో ,మీ ఓటు హక్కును తప్పక విచక్షణతో వినియోగించండి.

---

# నామినేటెడ్ పదవులు ఇవ్వడానికి రెడీ

● వ్యూహం సిద్ధం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ● ఎమ్మెల్యే టికెట్లు రానివారికి మొదటి ప్రాధాన్యత
● కాంగ్రెస్ తో కలిసి వచ్చిన సిపిఐ, జనసేన నేతలకు సైతం ఇచ్చే అవకాశం
● పార్టీ గెలుపు కోసం పనిచేసిన వారికే నామినేటెడ్ పదవులు ● అధికారుల నియామకాల్లో సామాజిక న్యాయం ● అత్యధిక పార్లమెంట్ సభ్యులు గెలిపే లక్ష్యంగా వ్యూహం
● నామినేటెడ్ పదవులతో పార్లమెంట్ ఎన్నికల ముందస్తుగానే పార్టీని పటిష్టపరిచే యత్నం

విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో
9391618181

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో నామినేటెడ్ పదవులు ఇచ్చేందుకు రంగం సిద్ధమవుతోంది. పార్టీ గెలువు కోసం కష్టపడి పనిచేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తుతో కలిసివచ్చిన సిపిఐ తెలంగాణ జన సమితి నేతలకు సైతం నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. గవర్నర్ కోటాలో పెండింగ్ లో ఉన్న ఎమ్మెల్సీల పదవుల్లో జన సమితి అధినేత ప్రొఫెసర్ కోదండరాం, ప్రముఖ కవి, వాగ్గేయకారుడు అందెశ్రీల కు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. నెల మూడో తేదీన గాంధీభవన్ వేదికగా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ హాజరవుతున్నారు. పరిపాలనలో వ్యూహాత్మక మార్పులు చేపడుతున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రగతి భవన్ గా కొనసాగిన గతంలోని సీఎం క్యాంవు కార్యాలయాన్ని స్టేట్ గెస్ట్ హౌస్ గా మారుస్తామంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. యువతకు అవసరమైన స్కిల్స్ పెంచేందుకు ప్రత్యేక విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలు కలిగిన. ప్రముఖ పేరున్న పారిశ్రామిక వేత్తల ద్వారా ఈ స్కిల్స్ పై శిక్షణ ఉంటుందన్నారు. సాధారణ డిగ్రీలకు ఉండే అర్హతలన్నీ ఉంటాయని స్కిల్స్ అదనంగా ఉంటాయని వివరించారు. అక్కడ నుంచి బయటకి వెళ్ళేవాళ్ళకి క్యాంపస్ లోనే ఎంపిక ఉంటుందన్నారు. ఇప్పటికే అధికారాన్ని వికేంద్రీకరించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రులను ఉమ్మడి జిల్లాలకు ఇంచార్జిలుగా బాధ్యతలు అప్పగించామన్నారు. 100 బెడ్స్ ఆస్పత్రి ఉన్న చోట నర్సింగ్ కళాశాల ఉంటుందన్నారు. విదేశాలకు వెళ్లే యువతకు ఓరియంటేషన్ ఇప్పిస్తామన్నారు. ఆయా దేశాలకు అవసరమైన మాన్ పవర్ ను ప్రభుత్వం ద్వారా అందిస్తామన్నారు. ఇందువల్ల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తామన్నారు. మన దగ్గర పెద్ద సంఖ్యలో యువత ఉందని.. వారికి ఆసక్తి కలిగిన విభాగాల్లో శిక్షణ ఇప్పిస్తామన్నారు. చాలా మంది సీనియర్ అధికారులు ప్రావీణ్యం కలిగిన వారికి శిక్షణ ఇప్పించే అవకాశం ఉందన్నారు.

3వ తేదీన పీసీసీ విస్తృతస్థాయి సమావేశం ఉందని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పదవులు ఇస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారితో నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామన్నారు. తనకు దగ్గరనో.. లేదా భందువులనో పదవులు ఇచ్చేది ఉండదన్నారు. తాను ఏది చేసినా విస్తృతస్థాయి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పదవులు భర్తీ చేస్తామన్నారు. పార్టీ కోసం పని చేసిన వారికి పదవులు ఇస్తామని.. ప్రెస్ అకాడమీ చైర్మన్ భర్తీ చేసిన తర్వాత జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. హైదరాబాద్ కమిషనరేట్ల కమిషనర్లను నియమించామని వారికి అవసరమైన మాన్ పవర్ ను వాళ్ళే పిక్ చేసుకుంటారన్నారు. శాఖలకు ప్రతిభ కలిగిన అధిపతులను నియమించడం వరకు తాను చూస్తానన్నారు.



వాళ్ళ పరిధిలో అవసరమైన అధికార్లను నియమించుకుని యంత్రాంగం సక్రమంగా పనిచేసేట్లు చూసుకోవాలన్నారు.

అధికారుల నియామకాల్లో సామాజిక న్యాయం కూడా జరిగేట్లు చూస్తామని సీఎం పేర్కొన్నారు. సంస్కరణలు తీసుకొచ్చి స్ట్రీమ్ లైన్ చేసే పనిలో ఉన్నానని.. తన వద్ద చెప్పేది ఒకటి చేసేది ఒకటి ఉండదన్నారు. జర్నలిస్టులకు సంబంధించిన సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తాని.. ఇప్పటి నుంచి వంద రోజుల్లో పరిష్కారమయ్యేలా కృషి చేస్తానన్నారు. పార్టీ ప్రతిష్ట కోసం ఇన్ని రోజులు పార్టీ కోసం కష్టపడ్డ వారు నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురుచూస్తున్నారు. త్వరలోనే నామినేటెట్ పోస్టులు భర్తీ చేస్తారన్న సమాచారంతో నేతల మధ్య పలు పోస్టుల కోసం రోజురోజుకు డిమాండ్ పెరుగుతుంది. గతంలో టికెట్ త్యాగాలు చేసిన వారు, పార్టీ కోసం కుటుంబాన్ని వదిలి పనిచేసిన వారు నామినేటెడ్ పోస్ట్ ల కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. గతంలో వారికి హామీ ఇవ్వడంతో ప్రస్తుతం ఆ పోస్టుల భర్తీ ఎప్పుడుంటుందా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎన్నికల సమయంలో చాలామంది నేతలు టికెట్ ఆశించారు. సామాజిక సమీకరణాల నేపథ్యంలో సీనియర్ నేతలకు సైతం టికెట్లు రాలేదు. ఏ ఒక్క ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్ కి కూడా టికెట్ కేటాయించలేదు. దాదావు 1600కు పైగా కి పైగా నేతలు టికెట్ కోసం దరఖాస్తులు చేసుకున్న ముఖ్య నేతలకు కూడా టికెట్ రాకపోవడంతో గతంలో వారికి ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో అందరి దృష్టి నామినేటెడ్ పోస్టులపైనే పడింది. నామినేటెడ్ పోస్టుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.. మరోవైవు గతంలో ఎంపీలుగా పని చేసిన వారు ఇతర ముఖ్యనేతలంతా ఎమ్మెల్యేగా గెలిచారు. మంత్రి పదవుల్లో ఉన్నారు. కావున చాలావరకు ముఖ్యనేతలకు వచ్చే లోకసభ ఎన్నికలకు కొత్తవారికి అవకాశం రానుంది. మరోవైవు ఎమ్మెల్సీలుగా కూడా చాలామందికి అవకాశం రాబోతుంది. వీటితోపాటు దాదావు 100 మందికి పైగా నేతలు కార్పొరేషన్ చైర్మన్ ల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొన్ని రోజుల క్రితం 54 కార్పొరేషన్ చైర్మన్ల పదవులను రద్దు చేస్తూ జీవో జారీ చేశారు. అయితే కొత్త రికట్మెంట్లు త్వరలోనే ఉండబోతున్నాయని వార్తలు వస్తుండటంతో చాలామంది నేతలు ఢిల్లీ స్థాయిలో లాబియింగ్ చేస్తున్నారు. ముఖ్య కార్పొరేషన్లైన ఆగ్రో ఇండస్ట్రీస్, రైతుబంధు సమితి, మార్క్ఫెడ్, కోఆపరేటివ్ సొసైటీ, ఫిషరీస్ సొసైటీ, డైరీ డెవలప్మెంట్, సివిల్ సప్లై కార్పొరేషన్, మీడియా అకాడమీ, పవర్, టెక్స్టైల్స్, వర్క్ బోర్డ్ , బేవరేజస్ కార్పొరేషన్ తదితర కీలక నామినేటెడ్ పోస్టులను ఆశిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పదవుల పందేరంలో అవకాశాలు కల్పిస్తే పార్లమెంట్ ఎన్నికల తో పాటు గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ, జెడ్పిటిసి, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ లు రాబోయే రోజుల్లో వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు అవకాశం కల్పించేందుకు ముందస్తుగానే కాంగ్రెస్ ప్రభుత్వం పదవులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తోంది. పార్టీని నమ్ముకొని ఉన్న నేతలకు కార్పొరేషన్లలో అవకాశం కల్పిస్తే కాంగ్రెస్ పార్టీ మరింత ప్రతిష్టపడే అవకాశం ఉంది.

---

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్‌లు నష్టాలతో ముగిశాయి. ఇవాళ ఉదయం 72,464 వద్ద స్వల్ప లాభాలతో మొదలైన బీఎస్ఈ సెన్సెక్స్ ఒక దశలో 71,681 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. చివరికి 379.46 పాయింట్లు నష్టపోయి 71,892.48 వద్ద ముగిసింది. మరోవైపు నిఫ్టీ కూడా స్వల్ప లాభాలతో ప్రారంభమై మార్కెట్ ముగిసే సమయానికి 76.10 పాయింట్లు నష్టపోయి 21,665.80 వద్ద ముగిసింది. డాలర్తో పోలిస్తే రూపాయి 11 పైసలు పెరిగి రూ.83.32గా ముగిసింది. సెన్సెక్స్‌లో వీఎస్‌టీ ఇండస్ట్రీస్, అలోక్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, మేఘమణి ఆర్గానిక్స్, మహీంద్రా లాజిస్టిక్స్, పీటీసీ ఇండస్ట్రీస్ లాభాల బాట పట్టగా.. వొడాఫోన్ ఐడియా లిమిటెడ్, వోల్టాంప్ ట్రాన్స్‌ఫార్మర్స్, ఎన్ఎల్‌సీ ఇండియా తదితర షేర్లు నష్టాలను చవి చూశాయి. నిఫ్టీలో అదానీ పోర్ట్స్, దివీస్ ల్యాబ్, సన్‌ఫార్మా, కోల్ ఇండియా, సిప్లా షేర్లు లాభాలను ఆర్జించాయి. ఐషర్ మోటార్స్, ఎం అండ్ ఎం, ఎల్అండ్‌టీ, అల్ట్రాటెక్ సిమెంట్, కొటక్ మహీంద్రా షేర్లు నష్టాలతో ముగిశాయి. మరోవైపు ఇవాళ మధ్యాహ్నం ప్రారంభమైన యూరోపియన్ మార్కెట్లలోఎఫ్‌టీఎస్సీ మినహా మిగతా ప్రధాన సూచీలన్నీ లాభాల్లో కొనసాగుతున్నాయి.






## ఫిక్స్‌డ్ డిపాజిట్ రేటు పెంచిన బ్యాంక్ ఆఫ్ ఇండియా

ముంబై : తన కస్టమర్లకు నూతన సంవత్సర కానుకగా, భారతదేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన బ్యాంక్ ఆఫ్ ఇండియా, 7.50% వడ్డీ రేటుతో సూపర్ స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను ప్రవేశపెట్టింది. 1 జనవరి, 2024 నుండి అమల్లోకి వచ్చే 175 రోజుల నిర్దిష్ట మెచ్యూరిటీ వ్యవధిలో దాని కస్టమర్లు సాధారణ ప్రజల కోసం (రూ. 2 కోట్లు అంతకంటే ఎక్కువ రూ. 50 కోట్ల కంటే తక్కువ).

సూపర్ స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ చాలా లాభదాయకమైన 7.50% ఏడాదికి . 175 రోజుల పాటు, హెచ్ఎన్ఐలు కార్పొరేట్లు తమ మిగులు నిధులను స్వల్పకాలానికి వినియోగించుకోవడానికి అధిక దిగుబడినిచ్చే మార్గం. ఈ ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ స్వల్పకాలిక (175 రోజులు) డిప్లాయ్‌మెంట్/ప్లేస్‌మెంట్ కోసం అత్యంత ఆకర్షణీయమైన రేటును అందిస్తోంది, అదే పదవీకాలం ఉన్న ఇతర ఫిక్స్‌డ్ డిపాజిట్‌తో పోలిస్తే. ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ దేశీయ రూపాయి టర్మ్ డిపాజిట్ కోసం మాత్రమే. ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పరిమిత కాల ఆఫర్‌గా ప్రవేశపెట్టబడింది.

## మార్కెట్ లీడర్‌గా కొత్త హ్యుందాయ్ క్రీటా




గురుగ్రామ్ 4: హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కొత్త హ్యుందాయ్ క్రీటా బుకింగ్‌లను ప్రారంభించినట్లు ప్రకటించింది. వినియోగదారులు భారతదేశం అంతటా ఏదైనా హ్యుందాయ్ డీలర్షిప్ వద్ద లేదా కంపెనీ వెబ్‌సైట్‌లో రూ 25000/- ప్రారంభ బుకింగ్ మొత్తంతో కొత్త హ్యుందాయ్ క్రీటా ని బుక్ చేసుకోవచ్చు. ఇప్పటికే ఉన్న హ్యుందాయ్ క్రీటా బుకింగ్ హోల్డర్లు తమ బుకింగ్‌ను కొత్త హ్యుందాయ్ క్రీటాకి మార్చుకునే అవకాశం ఉంటుంది. హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్, సిఓఓ తరుణ్ గార్గ్, బ్రాండ్ హ్యుందాయ్ క్రీటా కేవలం ఎస్యువి కాదు, ఇది ఒక భావోద్వేగం. గత 8 సంవత్సరాలుగా, మన దేశంలో విక్రయించబడే ప్రతి 3వ మధ్యతరహా హ్యుందాయ్ క్రీటాగా ఉంది, ఈ బ్రాండ్ భారతీయ కస్టమర్లలో సంపాదించిన ప్రగాఢ విశ్వాసం, ప్రేమకు ఇది ఒక భారీ నిదర్శనం. తీవ్రమైన పోటీ ఉన్నప్పటికీ, తన ఎదురులేని సెగ్మెంట్ నాయకత్వాన్ని కొనసాగించింది, ఎస్యువి జీవితాన్ని ఆస్వాదిస్తున్న 9.5 లక్షలకు పైగా సంతోషకరమైన కస్టమర్లతో అత్యధికంగా అమ్ముడైన ఎస్యువిగా అవతరించింది. చాలా లోతుగా ప్రతిష్ఠాత్మకమైన, విజయవంతమైన ఉత్పత్తిని తిరిగి అభివృద్ధి చేయడం దాని స్వంత సవాళ్లను కలిగిస్తుంది. అయితే, ఇక్కడ హ్యుందాయ్ వద్ద, మేము సవాళ్లను స్వీకరిస్తాము, అధిక, ఉన్నతమైన బెంచ్‌మార్క్‌లను సెట్ చేయడానికి ప్రయత్నిస్తాము. ఈ రోజు, కొత్త హ్యుందాయ్ క్రెటా కోసం బుకింగ్‌లను ప్రారంభించినందుకు నేను థ్రిల్‌గా ఉన్నాను, దాని బోల్డ్, కాన్ఫిడెంట్, కొత్త డిజైన్, సెగ్మెంట్-నిర్వచించే హైటెక్, కంఫర్ట్, కన్వీనియెన్స్ ఫీచర్లతో పరిశ్రమలో మరోసారి అలరించేందుకు సిద్ధంగా ఉంది అని తెలిపారు.

## గ్రామీణ ఆసుపత్రుల కోసం సిపికాకి 2 కోట్లు

చెన్నై : యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ మద్దతుతో, ఐపిఈ గ్లోబల్ ద్వారా అమలు చేయబడిన బహుళ-స్టేక్ హోల్డర్ ఇన్నోవేషన్, ఫైనాన్సింగ్ ప్లాట్‌ఫారమ్ అయిన సమ్రిథ్ హెల్త్‌కేర్ బ్లెండెడ్ ఫైనాన్స్ ఫెసిలిటీ, సిపికా కి 2 కోట్లు ఆర్థిక సహాయాన్ని అందించింది. గ్రామీణ భారతదేశంలో ఇంటెన్సివ్ కేర్ యూనిట్ల కోసం ఒక ప్రముఖ సర్వీస్ ప్రొవైడర్. ఈ సహాయం రికవరబుల్ గ్రాంట్‌గా అందించబడింది. ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌ఘడ్, బీహార్, మహారాష్ట్రలోని జిల్లా, పట్టణాలు, తాలూకాలలోని చిన్న ఆసుపత్రుల భాగస్వామ్యంతో ఇంటెన్సివ్ కేర్ యూనిట్లను సెటప్ చేయడానికి ఉపయోగించబడుతోంది. ఈ చొరవ ఎంచుకున్న ఆసుపత్రుల మౌలిక సదుపాయాలు, కార్యకలాపాలను బలోపేతం చేస్తుంది, వాటిని ఇంటెన్సివ్ కేర్ యూనిట్ల సంరక్షణ కోసం ఎక్సలెన్స్ సెంటర్లుగా స్థాపిస్తుంది. వెనుకబడిన వర్గాలకు అందుబాటులో, సరసమైన ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలను అందిస్తుంది. ఈ విషయమై సిపికా ఎండి డాక్టర్ రాజా అమర్నాథ్, మాట్లాడుతూ భాగస్వామి ఆసుపత్రులు మరింత స్వావలంబనగా మారడానికి సహాయపడే నినాదంతో పని చేస్తుంది. ప్రతి తాలూకా స్థాయిలో, తృతీయ స్థాయి ఇంటెన్సివ్ కేర్ యూనిట్ల సంరక్షణ చాలా అవసరం. సేవలు. మేము ఈ చిన్న పట్టణాలలో ఇంటెన్సివ్ కేర్ యూనిట్లను ఏర్పాటు చేయడం ద్వారా, కీలకమైన సమయాల్లో రోగులకు బాగా చికిత్స చేయడం ద్వారా ఎక్కువ మంది ప్రాణాలను కాపాడగలమన్నారు.

## దక్షిణ-భారత ప్రేక్షకులకు ఆసక్తిని కలిగించే 'సవితా దామోదర్ పరాంజపే'



జీ థియేటర్ యొక్క 'సవితా దామోదర్ పరాంజపే'లో ప్రధాన పాత్ర పోషించిన నటి, సైకలాజికల్ థ్రిల్లర్ ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వడానికి భాషాపరమైన అడ్డంకులను అధిగమించగలదని నమ్ముతున్నారు 'బ్యోమకేష్ బక్షి', 'శాంతి' వంటి సూపర్‌హిట్ సిరీస్‌లతో దూరదర్శన్ స్వర్ణయుగం నుండి ప్రేక్షకులకు సుపరిచితమైన ముఖం, శిల్పా తులస్కర్ భారతీయ వినోద పరిశ్రమలో గణనీయమైన ప్రభావాన్ని చూపుతున్న, అత్యంత గుర్తింపు పొందిన నటులలో ఒకరు.

ఆమె హిందీ, మరాఠీ, గుజరాతీ, మలయాళంతో సహా పలు భాషల్లోని చిత్రాలలో విభిన్న పాత్రలు పోషించారు. నాని, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రలలో శౌర్య దర్శకత్వం వహించిన రొమాంటిక్ కామెడీ, ఆమె ఇటీవలి తెలుగు లో అరంగేట్రం చేసిన 'హాయ్ నాన్నా' బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని సాధించింది. ఈ టెలిప్లే ప్రధాన దక్షిణ-భారత భాషలలో ప్రదర్శించబడుతోంది కాబట్టి, అది వారితో కూడా సజావుగా కనెక్ట్ అవుతుందని నేను నిజంగా నమ్ముతున్నాను. ఈ కథ, దాని థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, సస్పెన్స్‌లతో కూడిన కథనంతో, అన్ని రకాల ప్రేక్షకులను ఆకర్షిస్తుంది అని ఆమె చెప్పారు. కొత్త తరానికి థియేటర్‌ను పరిచయం చేయడానికి టెలిప్లేలు మంచి మార్గమని శిల్పా అభిప్రాయపడ్డారు. మనకు భారతీయ సాహిత్యంలో పాత క్లాసిక్‌ల గొప్ప వారసత్వం ఉంది. టెలిప్లేలు ఆ రచనలను అందంగా పునరుద్ధరించడానికి అవకాశాన్ని అందిస్తాయి అని ఆమె ముగించారు.

## సెట్ల్.. ప్రీ-సిరీస్‌లో 10 కోట్లు. సమీకరణ

బెంగళూరు: దేశంలోని ప్రముఖ కో-లివింగ్ ఆపరేటర్లలో ఒకటైన ప్రాప్టెక్ స్టార్టప్ సెట్ల్.. తన వ్యాపారాన్ని విస్తరించేందుకు గృహాస్, వీ ఫౌండర్ సర్కిల్‌తో సహా పెట్టుబడిదారుల నుండి రూ.10 కోట్లను సమీకరించింది.సెటిల్. బెంగళూరు, హైదరాబాద్, గురుగ్రామ్, చెన్నైలలో ఉనికిని కలిగి ఉంది. ఇది ఈ నాలుగు నగరాల్లో మొత్తం 4000 పడకల సామర్థ్యంతో 60+ సహ-జీవన కేంద్రాలను కలిగి ఉంది, ప్రధానంగా పని చేసే నిపుణుల కోసం లక్ష్యంగా పెట్టుకుంది. ఒక్కో బెడ్‌కు రూ. 12500- రూ. 18,000 ధర పరిధిలో అద్దె వసతిని కంపెనీ అందిస్తుంది. గృహాస్‌ను జెరోధాకు చెందిన నిఖిల్ కామత్, పజ్జోలనా గ్రూప్‌కు చెందిన అభిజీత్ పాయ్ స్థాపించారు.

థ్రిల్ వెంచర్స్, ఇన్‌ఫ్లెక్షన్ పాయింట్ వెంచర్స్, ఆహ్! వెంచర్స్, నీలా స్పేసెస్ లిమిటెడ్, సూనికార్న్ వెంచర్స్, అవఫికసీ క్యాపిటల్, పై వెంచర్స్ ఎల్ఎల్‌పి, ఏక్యం కూడా ప్రీ సిరీస్ ఏ రౌండ్‌లో పాల్గొన్నాయి. కంపెనీ ఈ నిధిని వర్కింగ్ క్యాపిటల్, టీమ్ విస్తరణ, టెక్నాలజీ కోసం ఉపయోగిస్తుంది. గృహాస్‌కు చెందిన అభిజీత్ పాయ్ మాట్లాడుతూ, గ్రామీణం నుండి పట్టణ జీవనానికి మారడం నగరాలను, స్థిరనివాసాలను మారుస్తోంది.

ఈ మార్పును ప్రతిబింబిస్తుంది. ఇది సురక్షితమైన, కలుపుకొని, సాంకేతికతతో నడిచే కమ్యూనిటీ నడిచే స్థలం. సెటిల్లో పెట్టుబడి పెట్టడం పట్ల గృహాస్ సంతోషిస్తున్నాడు, ఇది ప్రాప్టెక్, క్లీన్‌టెక్ వెంచర్ల కోసం గృహాస్ ఆస్పైర్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ యొక్క మొదటి కోహోర్ట్‌లో మా రెండవ పెట్టుబడిని సూచిస్తుంది.

సెటిల్. సహ వ్యవస్థాపకుడు డైరెక్టర్ అభిషేక్ త్రిపాఠి మాట్లాడుతూ, ప్రీమియం కో-లివింగ్ మార్కెట్ భారీ విస్తరణ దశలో ఉంది, సెటిల్.

ఈ అవకాశాన్ని త్వరగా, సమర్థవంతంగా ఉపయోగించుకుంది.

ఈ రంగంలో అగ్రగామిగా ఎదగడానికి ఉత్తమ మార్గంలో ఉంది. భారతదేశంలో, ఈ కీలకమైన దశలో అటువంటి మార్క్యూ పెట్టుబడిదారులతో చేరడం వృద్ధి, విస్తరణకు మాత్రమే సహాయపడుతుంది. ప్రారంభించినప్పటి నుండి, సెటిల్. భారతదేశంలోని మిలీనియల్స్, యువ నిపుణులలో గణనీయమైన ట్రాక్షన్‌ను పొందింది, చాలా మంది అద్దెదారులు ప్లాట్‌ఫారమ్‌ను దాని స్థోమత, సౌలభ్యం, సేవా నాణ్యత కోసం ప్రశంసించారు.

## 2026 నాటికి డివైన్ పవర్ ఎనర్జీ లిమిటెడ్ ఆదాయం 400 కోట్లు

హైదరాబాద్ : ఇన్సులేటెడ్ వైర్లు, స్ట్రిప్స్ తయారీలో అగ్రగామిగా ఉన్న డివైన్ పవర్ ఎనర్జీ లిమిటెడ్ (కంపెనీ లేదా డిపిఇఎల్) రూ. మార్చి 2026 నాటికి 400 కోట్ల ఆదాయం. ఘజియాబాద్‌కు చెందిన కంపెనీ ప్రారంభ పబ్లిక్ ఆఫర్ (ఐపిఓ) ద్వారా మూలధనాన్ని సమీకరించడం ద్వారా దాని ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించాలని భావిస్తోంది. ఇష్యూ కోసం బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్గా ఖంబట్టా సెక్యూరిటీస్‌ను నియమించింది. డిపిఈఎల్ భారతదేశంలోని తన వినియోగదారుల కోసం ఇన్సులేట్, బేర్ వైర్లతో పాటు రాగి, అల్యూమినియంతో కూడిన స్ట్రిప్స్‌ను తయారు చేస్తుంది. దీని ఉత్పత్తి శ్రేణిలో కాగితంతో కప్పబడిన కండక్టర్లు, ఫైబర్-గ్లాస్ ఇన్సులేషన్, డబుల్ కాటన్ కవర్, సూపర్-ఎనామెల్డ్ ఇన్సులేషన్ ఉన్నాయి, వీటిని ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు, ఇతర విద్యుత్ పరికరాలలో విస్తృతంగా ఉపయోగిస్తారు. డివైన్ పవర్ ఎనర్జీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ గిరి మాట్లాడుతూ, నాణ్యత, స్థిరత్వానికి బెంచ్‌మార్క్‌లను సెట్ చేయడం ద్వారా ఇన్సులేటెడ్ కాపర్, అల్యూమినియం వైర్లు, స్ట్రిప్స్ తయారీలో మార్కెట్ లీడ ర్‌గా ఉండాలని మేము కోరుకుంటున్నాము. మా ఉత్పాదక సామర్థ్యాన్ని విస్తరించడం, మా ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను విస్తరించడం, కొత్త భౌగోళికాలను అన్వేషించడం ద్వారా మా పూర్తి సామర్థ్యాన్ని అన్లాక్ చేయడానికి క్యాపిటల్ మార్కెట్ల నుండి నిధులను సేకరించాలని మేము ప్లాన్ చేస్తున్నాము. ఈ ప్రతిష్ఠాత్మక ప్రయాణాన్ని ప్రారంభించడం ద్వారా, 2025 నాటికి మా ఆదాయాన్ని రెట్టింపు చేసి రూ. 300 కోట్లను అధిగమించి రూ. మార్చి 2026 నాటికి 400 కోట్ల మార్క్ దాటింది అని అన్నారు.

## పండుగ సీజన్‌ను ఆరోగ్యవంతం చేసే బాదంపప్పు



కేకులు, కేరింతలు, గాలిపటాలతో కూడిన వేడుకల సీజన్ వచ్చేసింది! పండుగ సీజన్లో విందులు ఖచ్చితంగా మన ఉత్సాహాన్ని పెంచుతాయి. అయితే, అతిగా తినడం మన ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని అర్థం చేసుకోవడం చాలా అవసరం. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, మద్రాస్ డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం భారతదేశంలో సుమారు 101 మిలియన్ల మంది మధుమేహంతో జీవిస్తున్నారని, మరో 136 మిలియన్ల మంది ప్రజలు ప్రీ-డయాబెటిస్ దశలో ఉన్నారని అంచనా. ఈ పండుగ సీజన్‌లో మన ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ సీజన్‌లో తెలివైన ఆహార ఎంపికలు చేసుకోవాలి. ఇక్కడ బాదం కీలక పాత్ర పోషిస్తుంది. బాదం మన శరీరానికి ముఖ్యమైన విటమిన్, మెగ్నీషియం, రైబోఫ్లావిన్, జింక్, ప్రోటీన్ వంటి 15 పోషకాలకు మూలం. ఈ పోషకమైన గింజలను మన రోజువారీ సమతుల్య ఆహారంలో క్రమం తప్పకుండా చేర్చుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది. బాదంపప్పులు ప్రయాణంలో ఉన్నప్పుడు తీసుకువెళ్లి తినగలిగే సౌకర్యవంతమైన ప్రయాణ చిరుతిండి. వీటిని మన ఆహారం, డెజర్ట్‌లలో అలంకరించడానికి కూడా ఉపయోగించవచ్చు. ఇంకా, బాదంపప్పులను అల్పాహారంగా తీసుకోవడం వల్ల ఆకలిని సమర్థవంతంగా అరికట్టవచ్చు, బరువు తగ్గడంలో సమర్థవంతంగా ఇది తోడ్పడుతుంది ! ప్రముఖ బాలీవుడ్ నటి, సెలబ్రిటీ సోహా అలీ ఖాన్ ఇలా మాట్లాడుతూ పండుగ సీజన్ లో స్వీట్లు, నాకు ఇష్టమైన ఆహారాన్ని తినడానికి ఇష్టపడతాను. కానీ ఆరోగ్యకరమైన ట్విస్ట్‌ను జోడించడానికి, బాదం నా మొదటి ఎంపిక. పండుగ సీజన్‌లో లేదా మరేదైనా సరే, నా రోజువారీ ఆహారంలో కొన్ని ఇతర ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలతో పాటు బాదంపప్పును చేర్చుకుంటానని అన్నారు. ప్రఖ్యాత కన్నడ నటి, ప్రణీత సుభాష్ మాట్లాడుతూ బాదంపప్పు తినడం ప్రయోజనకరంగా ఉంటుంది ఎందుకంటే అవి ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు వంటి అవసరమైన పోషకాలను అందిస్తాయి... అని అన్నారు. ప్రఖ్యాత భారతీయ చలనచిత్ర టెలివిజన్ నటి, వాణి భోజన్ మాట్లాడుతూ,శరీరానికి అవసరమైన పోషకాహారంలో కొంత భాగాన్ని పొందేలా బాదం చేస్తుంది. మీ ఆరోగ్యంపై ఎక్కువ గా రాజీ పడకుండా పండుగ సీజన్‌లో గొప్ప ఆహా రాన్ని ఆస్వాదించవచ్చని నిర్ధారిస్తుంది.. అని అన్నారు

## ఆర్గానిక్ సేంద్రీయ కిరాణాని పరిచయం చేస్తున్న అక్షయకల్ప

హైదరాబాద్ : భారతదేశ మొట్టమొదటి సర్టిఫైడ్ ఆర్గానిక్ డైరీ కంపెనీ అయిన అక్షయకల్ప ఆర్గానిక్ తన ఆర్గానిక్ గ్రోసరీ రేంజ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది - పోషకాహారం, స్వచ్ఛమైన శాస్త్రం, స్థిరమైన వ్యవసాయ పద్ధతుల ద్వారా ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని పెంపొందించాలనే దాని దృష్టికి అనుగుణంగా ఒక చొరవ. ఈ శ్రేణిలో పప్పులు, డ్రై ఫ్రూట్స్, పిండి, మిల్లెట్, బియ్యం, సుగంధ ద్రవ్యాలు, స్వీటెనర్ల వంటి విభిన్న ఎంపిక ఉత్పత్తులు ఉన్నాయి, ఇవి స్పృహతో కూడిన వినియోగదారుల కోసం సంపూర్ణ ఆహార పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి రూపొందించబడ్డాయి. సేంద్రియ వ్యవసాయ క్షేత్రాల నుండి నేరుగా సేకరించబడిన కొత్త ఆర్గానిక్ గ్రోసరీ రేంజ్, సాధారణ కిరాణా వస్తువులకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలను అందించడానికి అక్షయకల్ప యొక్క అంకితభావాన్ని కలిగి ఉంది. ఒక నివేదిక ప్రకారం, భారతీయ సేంద్రీయ ఆహార మార్కెట్ 2022లో 1,278 మిలియన్లకు చేరుకుంది. 2028 నాటికి 4,602 మిలియన్లకు చేరుతుందని అంచనా వేయబడింది, ఇది 2023-2028 కాలంలో 23.8% సమ్మేళనం వార్షిక వృద్ధి రేటు ) ప్రతిబింబిస్తుంది.

అక్షయకల్ప ఆర్గానిక్ సిఈఓ, సహ వ్యవస్థాపకుడు శశి కుమార్ మాట్లాడుతూ, అక్షయకల్ప, సేంద్రియ పద్ధతులను అభ్యసిస్తున్న అంకితభావంతో కూడిన పాడి రైతుల సహకారంతో, వారి ప్రీమియం ఉత్పత్తులను డెయిరీ కాకుండా వివేకం గల వినియోగదారులకు తీసుకురావడానికి పరివర్తనాత్మక చొరవకు నాయకత్వం వహిస్తోంది. ప్రస్తుతం, 1280 సర్టిఫికేట్ పొందింది. కర్నాటక,తమిళనాడులో ప్రధానంగా ఉన్న ఆర్గానిక్ డైరీ ఫామ్‌లు, ఈ నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. అక్షయకల్ప బ్రాండ్ ద్వారా, మేము రైతులకు మార్కెట్ కనెక్టివిటీని సులభతరం చేస్తాము. వారి సేంద్రియ కిరాణా ఉత్పత్తులను సోర్సింగ్ చేస్తాము. ప్రస్తుతం 15 విభిన్న కిరాణా వస్తువులను కలిగి ఉన్న ఈ ఆఫర్లు పెరగడానికి సిద్ధంగా ఉన్నాయి. మేము క్రమంగా మా శ్రేణిని వైవిధ్యపరుస్తాము. మా సేంద్రీయ కిరాణా ఉత్పత్తులు బిగ్ బాస్కెట్, బ్లింకెట్, స్విగ్గీ, రిటైల్ డీలర్ల వంటి ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లతో పాటు అక్షయకల్ప యాప్ ద్వారా అందుబాటులో ఉంటాయి. అని అన్నారు.

## 2024లో వెల్‌నెస్ కోసం బడ్జెట్



న్యూ ఢిల్లీ: నూతన సంవత్సరం ప్రారంభం కావడంతో, ప్రపంచవ్యాప్తంగా వ్యక్తులు ఆరోగ్యం మరియు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తానని ప్రతిజ్ఞ చేస్తూ తీర్మానాల ప్రయాణాన్ని ప్రారంభిస్తారు. పరివర్తనాత్మక ప్రసంగంలో, అవివా ఇండియా ఎండి సిఈఓ అసిత్ రాత్, ఆర్థిక శ్రేయస్సు మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి మధ్య సహజీవన సంబంధాన్ని నొక్కిచెప్పారు, వ్యక్తులు ఆరోగ్యాన్ని ఖర్చుగా కాకుండా వారి భవిష్యత్లో వ్యూహాత్మక పెట్టుబడిగా చూడాలని కోరారు.ఆరోగ్యకరమైన మరియు ఫిట్ బాడీలో పెట్టుబడి పెట్టడం అనేది బలమైన ఆర్థిక భవిష్యత్తును భద్రపరచడానికి సమానమని నొక్కి చెబుతూ రాత్ ఒక నమూనా మార్పును సమర్థించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించడం ద్వారా, వ్యక్తులు ఆరోగ్య సంరక్షణ ఖర్చులను తగ్గించుకోవచ్చు, ఇది సంభావ్యంగా తగ్గిన బీమా ప్రీమియంలకు దారి తీస్తుంది. మెరుగైన శారీరక ఆరోగ్యం కూడా ఉత్పాదకతను పెంచడానికి అనువదిస్తుంది, తద్వారా సంపాదన సామర్థ్యాన్ని పెంచుతుంది మరియు కెరీర్ దీర్ఘాయువును పొడిగిస్తుంది. రోజువారీ సిగరెట్ అలవాటును చురుకైన నడకతో భర్తీ చేయడం వంటి సాధారణ మార్పులు, వ్యక్తిగత శ్రేయస్సు కోసం ఖర్చులను అమూల్యమైన పెట్టుబడులుగా మార్చే దృఎష్టాంతాన్ని రాత్ ఊహించారు . ఆరోగ్యకరమైన ఆహారాన్ని నిర్వహించడం వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలను నొక్కిచెప్పారు, ఇది శ్రేయస్సుకు దోహదం చేయడమే కాకుండా వివేకవంతమైన ఆర్థిక వ్యూహంగా కూడా ఉపయోగపడుతుందని పేర్కొంది. తరచుగా భోజనం చేయడం లేదా ప్రాసెస్ చేసిన ఆహారాల కంటే పోషకమైన, ఇంట్లో వండిన భోజనానికి ప్రాధాన్యత ఇవ్వడం.

ఇటువంటి ఎంపికలు దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించడమే కాకుండా సంభావ్య వైద్య ఖర్చులను నివారించడం ద్వారా గణనీయమైన పొదుపులను కూడా అందిస్తాయి. అలల ప్రభావం భోజన ప్రణాళిక, పెద్దమొత్తంలో కొనుగోలు చేయడం మరియు హఠాత్తుగా కిరాణా ఖర్చులను నివారించడం వంటి ఆచరణాత్మక చిట్కాలకు విస్తరించింది. రాత్ వ్యక్తిగత మరియు వృత్తిపరమైన విజయానికి లంచ్పిన్గా మానసిక శ్రేయస్సు యొక్క ప్రాముఖ్యతను చాంపియన్స్. అతను సామరస్యపూర్వకమైన మానసిక మరియు జీవిత సమతుల్యతను పెంపొందించుకోవడంలో సానుకూల అంశాలను నొక్కిచెప్పాడు, ఒత్తిడి తగ్గింపు, నిర్ణయం తీసుకోవడం మరియు మొత్తం ఉత్పాదకతపై ప్రభావాన్ని నొక్కి చెప్పాడు. రాత్ రోజువారీ జీవితంలో ధ్యానం వంటి కార్యకలాపాలను సజావుగా చేర్చడాన్ని ప్రోత్సహిస్తుంది, మానసిక క్షేమాన్ని ఖర్చు ఎగవేత కోసం మాత్రమే కాకుండా స్థిరమైన వృత్తిపరమైన వృఎద్ధికి ఉత్ప్రేరకంగా కూడా ఉంచుతుంది. స్థిరమైన ఆర్థిక భవిష్యత్తును పొందడంలో ఆర్థిక అక్షరాస్యత అత్యంత ప్రధానమని రాత్ వాదించారు.

## అమెజాన్ ఫ్రెష్‌లో సూపర్ వేల్యూ డేస్




బెంగళూరు : సూపర్ వేల్యూడేస్ సమయంలో జనవరి 7 వరకు అమెజాన్ ఫ్రెష్ పై షాపింగ్ చేయడం ద్వారా సరుకులు నిల్వ చేసుకుని కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించండి. తాజా ఉత్పత్తులు, ప్యాంట్రీ నిత్యావసరాలు, రుచికరమైన వంటకాల విభిన్న శ్రేణిని 45% వరకు అన్వేషించండి. ఆకర్షణీయమైన పండ్లు, కూరగాయలు నుండి విశిష్టమైన పదార్థాలు వరకు, అమెజాన్ ఫ్రెష్ మీ వంటల ప్రాధాన్యతలకు అనుకూలమైన ఎంపికను కేటాయిస్తుంది. కిరాణా సరుకులు, నిత్యావసరాలు, ప్యాకేజ్డ్ ఆహారాలు, స్నాక్స్, పానియాలు, రోజూ వినియోగించే ఆహారాలలో నివియా, డెల్ మాంటే, ఏరియల్, ఐటీసీ, సఫోలా వంటి ప్రముఖ బ్రాండ్స్ నుండి కస్టమర్స్ షాపింగ్ చేయవచ్చు. సంప్రదాయబద్ధమైన షాపింగ్ యొక్క గందరగోళానికి వీడ్కోలు పలకండి, అమెజాన్ ఫ్రెష్ యొక్క సామర్థ్యం, సౌలభ్యంతో కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించండి. ఇక్కడ మీ సంబరం కేవలం బటన్ క్లిక్ చేయడంతో ఆరంభమవుతుంది. కాబట్టి, ఒకే ఆన్ లైన్ గమ్యస్థానం నుండి సౌకర్యవంతమైన ఇంట ముంగిట డెలివరీల సౌకర్యం, నాణ్యమైన పదార్థాలు, వేల్యూఆఫర్స్ తో అందదిస్తోంది. అదనంగా, కనీసం రూ. 2,500 లావాదేవీతో జనవరి 1-4 వరకు ఐసీఐసీఐ బ్యాంక్ డెబిట్, క్రెడిట్ కార్డ్ ను వినియోగించి తక్షణ డిస్కౌంట్ 10% వరకు, రూ. 300 వరకు డిస్కౌంట్స్ కస్టమర్స్ పొందవచ్చు. తమ మొదటి నాలుగు ఆర్డర్స్ పై కొత్త కస్టమర్స్ రూ. 400 క్యాష్ బాక్ ఆనందించవచ్చు. ప్రైమ్ రిపీట్ కస్టమర్స్ రూ. 150 వరకు క్యాష్ బాక్ రివార్డ్స్ తో మెగా ఆదాలు ఆనందించవచ్చు.

## హ్యాపీ సేవింగ్స్ ఖాతా ప్రారంభించిన డిసిబి బ్యాంక్

ముంబై, : ఈ సంవత్సరం కొత్తదనాన్ని జరుపుకుంటున్నారు. కొత్త తరం ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన డిసిబి బ్యాంక్, తన తాజా ఆఫర్ అయిన డిసిబి బ్యాంక్ హ్యాపీ సేవింగ్స్ అకౌంట్‌ని ప్రకటించడం పట్ల ఆనందంగా ఉంది. ఈ వినూత్న ఖాతా బ్యాంకింగ్ అనుభవాన్ని పునర్నిర్వచించటానికి సెట్ బహుమతిగా ఉంటుంది. ఖాతాదారులు ఇప్పుడు భారతదేశంలో తమ అర్హత కలిగిన యుపిఐ డెబిట్ లావాదేవీలపై క్యాష్‌బ్యాక్ రివార్డ్‌లను ఆస్వాదించే అవకాశాన్ని పొందుతారు. అర్హత ఉన్నయుపిఐ లావాదేవీలపై రివార్డు ఒక ఆర్థిక సంవత్సరానికి రూ. 7,500 వరకు ఉండవచ్చు. యుపిఐ లావాదేవీలు సర్వవ్యాప్తి చెందుతాయి. ఒక వ్యక్తి డిసిబి బ్యాంక్ హ్యాపీ సేవింగ్స్ ఖాతా ద్వారా ఎక్కువ లావాదేవీలు చేస్తే, క్యాష్ బ్యాక్ రివార్డులు అంత ఎక్కువ. కనీస యుపిఐ లావాదేవీ మొత్తం కేవలం రూ. 500 మాత్రమే. మేము డిసిబి హ్యాపీ సేవింగ్స్ ఖాతాను పరిచయం చేస్తున్నందుకు సంతోషిస్తున్నాము, ఇది రెండు ప్రపంచాలలో అత్యుత్తమమైన-ఉత్తేజకరమైన క్యాష్‌బ్యాక్ రివార్డులు, అతుకులు లేని బ్యాంకింగ్ అనుభవాన్ని అందించే ఉత్పత్తి అని డిసిబి బ్యాంక్‌లో రిటైల్ అగ్రి బ్యాంకింగ్ హెడ్ ప్రవీణ్ కుట్టి అన్నారు. ఈ ఖాతా మా కస్టమర్లు వారి రోజువారీ బ్యాంకింగ్‌ను సద్వినియోగం చేసుకునేందుకు శక్తినిస్తుందని మేము విశ్వసిస్తున్నాము, అవసరమైన సగటు త్రైమాసిక బ్యాలెన్స్‌ను కొనసాగించడం ద్వారా గణనీయమైన క్యాష్‌బ్యాక్‌ను పొందగల సామర్థ్యం ఉంది. ఇది మాకు వినూత్నమైన, రివార్డింగ్ బ్యాంకింగ్ పరిష్కారాలను అందించడంలో మా నిబద్ధతకు నిదర్శనమని వివరించారు.

## డిసెంబర్‌లో ఓలా ఎలక్ట్రిక్ 30,000 రిజిస్ట్రేషన్‌లు



బెంగళూరు : డిసెంబర్లో 30,219 రిజిస్ట్రేషన్లను నమోదు చేసి, ఈవీ 2 డబ్ల్యూ విభాగంలో (వాహన్ పోర్టల్ ప్రకారం) 40% మార్కెట్ వాటాను స్వాధీనం చేసుకున్నట్లు ఓలా ఎలక్ట్రిక్ ఈరోజు ప్రకటించింది. కంపెనీ ఈ నెలలో అత్యధిక నెలవారీ రిజిస్ట్రేషన్లను సాధించింది మరియు గత సంవత్సరం ఇదే నెలతో పోలిస్తే 74% వృఎద్ధిని నమోదు చేసింది. అదనంగా, ఇది డిసెంబర్తో ముగిసిన త్రైమాసికంలో 83,963 రిజిస్ట్రేషన్లతో 48% వృఎద్ధిని నమోదు చేసింది మరియు గత సంవత్సరం ఇదే త్రైమాసికంతో పోలిస్తే 68% వృఎద్ధిని సాధించింది. అదనంగా, ఓలా ఎలక్ట్రిక్ డిసెంబర్లో కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలో 4,00,000 స్కూటర్ల పరిశ్రమలో మొదటి ఉత్పత్తి మైలురాయిని చేరుకోవడం ద్వారా మరో విజయాన్ని సాధించింది. ఒక క్యాలెండర్ సంవత్సరంలో 2.65 లక్షల రిజిస్ట్రేషన్లను (వాహన్ పోర్టల్ ప్రకారం) నమోదు చేసిన మొట్టమొదటి ఈవీ 2 వీలర్ తయారీదారుగా కూడా కంపెనీ అవతరించింది.ఓలా ఎలక్ట్రిక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అన్షుల్ ఖండేల్వాల్ మాట్లాడుతూ, ఎస్1 ప్రో, ఎస్ 1 ఎయిర్ మరియు ఎస్ 1 ఎక్స్ +తో కూడిన మా బలమైన ఉత్పత్తి శ్రేణి నేపథ్యంలో మేము మా మార్కెట్ నాయకత్వాన్ని మరో త్రైమాసికంలో కొనసాగించామని నమ్ముతున్నాము. మా డిసెంబర్ టు రిమెంబర్ క్యాంపెయిన్ భారీ విజయాన్ని సాధించింది, వేలాది మందిని ఈవి ఫోల్డ్‌కి తీసుకువచ్చింది. అని అన్నారు.

## ఐటీఆర్ ఫైలింగ్‌లో పాత రికార్డ్ బద్దలు




మన దేశంలో, ఆదాయ పన్ను పత్రాల దాఖలులో కొత్త రికార్డ్ నమోదైంది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం, దేశంలో రిటర్నులు దాఖలు చేసిన వారి సంఖ్య 8 కోట్లు దాటింది. ఆర్థిక మంత్రిత్వ శాఖ రిలీజ్ చేసిన డేటా ప్రకారం.. ఆదాయ పన్ను రిటర్నులు దాఖలు చేసిన వారి సంఖ్య రికార్డ్ స్థాయిలో పెరిగింది. 2023-24 అసెస్మెంట్ ఇయర్లో మొత్తం 8.18 కోట్లఐటిఆర్ లు దాఖలయ్యాయి. అంతకు ముందు ఏడాది ఈ సంఖ్య 7.51 కోట్లుగా ఉంది. ఇన్కమ్ టాక్స్ రిటర్న్ దాఖలు చేసిన వారి సంఖ్య ఈ ఏడాది కాలంలో దాదాపు 9 శాతం పెరిగింది. అంతేకాదు, 2023-24 అసెస్మెంట్ ఇయర్లో మొత్తం 1.60 కోట్ల ఆడిట్ రిపోర్టు, ఇతర ఫారాలను సబ్మిట్ చేశారు. గత ఏడాది ఈ సంఖ్య 1.43 కోట్లుగా ఉంది. మంత్రిత్వ శాఖ చెప్పిన ప్రకారం... జీతం, వడ్డీ, డివిడెండ్, వ్యక్తిగత సమాచారం, టిడిఎస్ సహా పన్ను చెల్లింపు, నష్టం, క్రెడిట్ సహా చాలా రకాల సమాచారం ప్రి-ఫిల్డ్ రూపంలో అందుబాటులోకి వచ్చింది. దీంతో, ఐటిఆర్ ఫైల్ చేసే ప్రక్రియ మునుపటి కంటే చాలా సులభంగా, సౌకర్యవంతంగా, వేగంగా మారింది. ఈ సౌకర్యాన్ని అసెసీలు విస్తృఎతంగా ఉపయోగించుకున్నారు, రికార్డ్ స్థాయిలో పన్ను పత్రాలు దాఖలు చేశారు. ఐటిఆర్ సహా ఇతర ఫారాలను సులభంగా, త్వరగా పూరించేలా ఐటీ డిపార్ట్మెంట్ తీసుకొచ్చిన సంస్కరణలు విజయవంతం అయ్యాయని చెప్పడానికి ఈ నంబర్లు ఉదాహరణ. ఐటీఆర్ ప్రక్రియ సరళీకరణపై కేంద్ర ప్రభుత్వం ఇ-మెయిల్, ఎస్ఎంఎస్, అనేక ఇతర మాధ్యమాల ద్వారా ప్రచారాలను నిర్వహించింది.

## అవకాశం ఇస్తే హిందూపురం ఎంపీగా పోటీ చేస్తా: మాజీ ఎంపీ జె.శాంత

గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : బళ్లారికి చెందిన మాజీ ఎంపీ జె.శాంత వైసీపీలో చేరారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ వైకాపా కండువా కప్పి ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జె.శాంత మీడియాతో మాట్లాడుతూ ఏపీలో సీఎం జగన్ చేస్తోన్న అభివృద్ధి చూసే పార్టీలో



చేరా. వైసీపీలో సామాన్య కార్యకర్తలా పనిచేస్తా. పార్టీ కార్యకర్తలు, ప్రజలు నన్ను ఆశీర్వదించాలని కోరుతున్నా. వాల్మీకి వర్గానికి సీఎం జగన్ ప్రాధాన్యత ఇస్తున్నారు. అవకాశం ఇస్తే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తా. హిందూపురం ఎంపీగా పోటీ చేసే విషయంపై అధిష్ఠానం ఆదేశాల ప్రకారం నడుచుకుంటానని వివరించారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సిపిఐ నేతలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కమ్యూనిస్టు పార్టీ నేతలు మంగళవారం కలిశారు. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సీపీఐ నేతలు కూనంనేని సాంబశివ రావు, నారాయణ, చాడ వెంకట్ రెడ్డి, ఇతర నేతలు పాల్గొని తాజా రాజకీయాలపై చర్చించారు భవిష్యత్తులో జరగబోయే పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నికల్లో సైతం కలిసి పని చేసే అవకాశం ఉంది.





# హిట్-అండ్-రన్ కొత్త నిబంధనపై
# డ్రైవర్ల ఆందోళన

### రెండో రోజూ నిరసనలు కొనసాగించిన ట్రక్కు డ్రైవర్లు

న్యూఢిల్లీ: న్యాయ శిక్షాస్మృతుల్లో గణనీయమైన మార్పులతో కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్త చట్టాలను తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా భారతీయ న్యాయ సంహిత చట్టంలో హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించి తీసుకొచ్చిన కఠిన నిబంధన ట్రక్కు డ్రైవర్ల ఆగ్రహానికి కారణమయ్యింది. త్వరలో అమల్లోకి రానున్న ఈ చట్టానికి వ్యతిరేకంగా మూడు రోజులపాటు దేశవ్యాప్త నిరసనకు పిలుపునిచ్చారు. దీంతో దేశంలోని అనేక నగరాల్లో భారీ ట్రాఫిక్ జామ్లు, పెట్రోల్ బంకుల వద్ద క్యూలైన్లు, హింసాత్మక ఘటనలు, లాఠీఛార్జీలకు దారితీశాయి. ఈ నేపథ్యంలో డ్రైవర్లను ఆందోళనకు గురిచేస్తోన్న ఈ హిట్-అండ్-రన్ నిబంధనను ఓసారి పరిశీలిస్తే..

చట్టం ఏం చెబుతోంది..?

డ్రైవర్లు ఏమంటున్నారు..?

హిట్ అండ్ రన్ కేసులో గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్ష, భారీ జరిమానాపైనే ట్రక్కులు, లారీలు, ప్రైవేటు బస్సు డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ జైలు శిక్ష పడితే పదేళ్లపాటు కుటుంబాలకు దూరంగా ఉండాల్సి వస్తుందని, తమ కుటుంబాలు రోడ్డున పడతాయని ఆందోళన చెందుతున్నారు. ఆ స్థాయిలో (రూ.7లక్షల) జరిమానా చెల్లించడం కూడా సాధ్యం కాదని ఆందోళన చెందుతున్నారు. ఈ నిబంధన వల్ల కొత్త వారు ఈ వృత్తిని చేపట్టేందుకు ముందుకు రారని డ్రైవర్ల సంఘాలు పేర్కొంటున్నాయి. అందుకే శిక్షతోపాటు జరిమానా కూడా తగ్గించాలని డిమాండు చేస్తున్నాయి.

ఆందోళన ఉద్ధృతం..

హిట్ అండ్ రన్ నిబంధనకు వ్యతిరేకంగా ట్రక్కు డ్రైవర్లు దేశవ్యాప్తంగా చేపట్టిన నిరసనలు ఉద్ధృతంగా మారుతున్నాయి. మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, బిహార్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హరియాణాలు రాస్తారోకోలు, భారీ ర్యాలీలతో అట్టుడుకుతున్నాయి. పెద్దసంఖ్యలో ట్రక్కులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. పలు చోట్ల ఈ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి.

ఆందోళనకారులు రహదారులను దిగ్బంధించడంతో వాహనాల రాకపోకలు స్తంభించాయి. ఇంధన ట్రక్కులు నిలిచిపోవడంతో చాలా నగరాల్లో పెట్రోల్ బంకులు మూతపడ్డాయి. మిగిలిన బంకుల వద్ద భారీ సంఖ్యలో వాహనదారులు క్యూ కట్టిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి.

ఇలా దేశవ్యాప్తంగా కొనసాగుతోన్న డ్రైవర్ల ఆందోళనల కారణంగా పెట్రోల్, డీజిల్ సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో పలు రాష్ట్రాల్లో పెట్రోల్ బంకులు ఖాళీ అవుతాయనే ఆందోళన నెలకొంది. ఈ ప్రభావం రోజువారీ ప్రయాణాలు, నిత్యావసర సరుకుల రవాణా, పాఠశాలలపైనా పడనున్నట్లు కనిపిస్తోంది.

# జపాన్‌లో వరుస భూకంపాలు

● 48 మంది దుర్మరణం- పలువరుకి తీవ్రగాయాలు ● భారీగా ఆస్తి నష్టం జరిగిందని అంచనా ● రెస్క్యూ ఆపరేషన్‌ను వేగవంతం చేసిన అధికారులు ● పరిస్థితులను స్వయంగా సమీక్షిస్తున్న ప్రధాని ఫుమియో కిషిదా

టోక్యో... జపాన్లో వచ్చిన వరుస భూకంపాల ప్రభావం అక్కడి ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ఈ ఘటనల్లో 48 మంది మరణించగా అనేక మంది గాయపడ్డారని తెలుస్తోంది. అత్యధికంగా ఇషికావాలోని వాజిమా నగరంలో మరణాలు నమోదైనట్లు సమాచారం. మరోవైపు సునామీ హెచ్చరికల తీవ్రతను జపాన్ వాతావరణ శాఖ తగ్గించింది. మళ్లీ భూప్రకంపనలు, సునామీ వచ్చే అవకాశాలు ఉన్నందున ప్రజలంతా మంగళవారం తమ ఇళ్ల బయటే ఉండాలని హెచ్చరించారు అధికారులు. మరోవైపు ఆస్తినష్టం కూడా భారీ స్థాయిలోనే వాటిల్లింది. ప్రకంపనల ధాటికి అనేక నివాస సముదాయాలు, కార్లు, బైక్లు సహా ఇతర ఆటోమొబైల్ వాహనాలు సైతం పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇదిలా ఉంటే- భూకంపం కారణంగా ఏర్పడిన పరిస్థితులు, వాటి సహాయక చర్యలను స్వయంగా ఆ దేశ ప్రధాని ఫుమియో కిషిదా పర్యవేక్షిస్తున్నారు. రహదారులు దెబ్బతిడం వల్ల సహాయక బృందాలు భూకంపం ప్రభావిత ప్రాంతాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. భవన శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సాయశక్తులు ఒడ్డుతున్నామని ప్రధాని మంత్రి వ్యాఖ్యానించారు.

జపాన్లో సంభవించిన వరు భూకంపాల ధాటికి 48 మంది మరణించారని అధికారులు తెలిపారు. ఈ ఘటనలో అనేక భవనాలు, వాహనాలు, పడవలు ధ్వంసమయ్యాయని చెప్పారు. మరిన్ని భూకంపాలు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలంతా మంగళవారం తమ ఇళ్ల బయటే ఉండాలని హెచ్చరించారు. భూకంపంతో తీవ్రంగా ప్రభావితమైన ఇషికావాలోని వాజిమా నగరంలో అధికంగా మరణాలు సంభవించినట్లు సమాచారం. అనేక మంది తీవ్రంగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. సునామీ హెచ్చరికల తీవ్రతను జపాన్ వాతావరణ సంస్థ తగ్గించింది. అయితే మళ్లీ భూప్రకంపనలు, సునామీ వచ్చే ముప్పు ఉందని హెచ్చరించింది. ఇషికావాలోని పలు నగరాల్లో సముద్రంలో అలలు పోటెత్తుతున్నాయి. వాజిమాలో 1.2 మీటర్లు, కనజావాలో 90 సెం.మీ ఎత్తులో అలలు ఎగిసిపడ్డట్లు అధికారులు తెలిపారు.

దాదాపు 50కి పైగా ఇళ్లు కుప్పకూలినట్లు తమకు సమాచారం అందిందని ఇషికావా అగ్నిమాపక కేంద్రం వెల్లడించింది. శిథిలాల్లో చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నామని తెలిపింది. మరో నాలుగు ప్రాంతాల్లోనూ పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డట్లు తమకు సమాచారం ఉందని అగ్నిమాపక కేంద్రం తెలిపింది. వాజిమా నగర కేంద్రంలో ఉన్న ఓ భవనంలో చెలరేగిన మంటలు మరో 50 స్టోర్లు, ఇళ్లకు విస్తరించినట్లు పేర్కొంది. తీర ప్రాంతమైన ఇషికావా, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో 7.6 తీవ్రతతో భారీ భూకంపం సంభవించిందని, అనంతరం 100 వరకు స్వల్ప స్థాయి ప్రకంపనలు వచ్చాయని జపాన్ వాతావరణ సంస్థ తెలిపింది.

భూకంపాల ధాటికి జపాన్ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో రోడ్లపై పగుళ్లు ఏర్పడ్డాయి. వంతెనలు, నీటి సరఫరా పైప్లైన్లు సైతం దెబ్బతిన్నాయి ప్రకంపనలకు విద్యుత్ సరఫరాలోనూ అంతరాయం ఏర్పడింది. బుల్లెట్ రైలు సేవలు నిలిచిపోయాయి. మొబైల్ సర్వీసులకూ అంతరాయం కలిగింది. ఇషికావాలోని షికా న్యూక్లియర్ పవర్ ప్లాంట్లో స్వల్ప స్థాయి పేలుడు సంభవించి, ఏదో కాలిపోతున్న వాసన వచ్చిందని న్యూక్లియర్ రెగ్యులేషన్ అథారిటీ తెలిపింది. స్వల్ప స్థాయి పేలుడు ధాటికి ట్రాన్స్ఫార్మర్ విద్యుత్తు నిలిచిపోయిందని ఆపరేటర్ చెప్పినట్లు న్యూక్లియర్ రెగ్యులేషన్ అథారిటీ వెల్లడించింది. అయితే బ్యాకప్ సిస్టమ్లను ఉపయోగించుకొని రెండు అణు రియాక్టర్లు సరిగ్గా పని



చేయగలవని తెలిపింది.

జపాన్ భూకంప ప్రభావం దక్షిణ కొరియానూ తాకింది. తీర ప్రాంతాల్లో పలు చోట్ల సునామీ అలలను గుర్తించినట్లు ఆ దేశ అధికారిక వర్గాలు వెల్లడించాయి. మరోసారి కూడా పెద్ద ఎత్తున అలలు ఎగిసిపడే అవకాశం ఉందని పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో తీర ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించినట్లు తెలిపాయి. రష్యా, ఉత్తర కొరియా దేశాలు సైతం అప్రమత్తమయ్యాయి. తమ తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశాయి.

సోమవారం నాటి భూకంపాల్లో సంభవించిన నష్టం తీవ్రంగా ఉందని జపాన్ ప్రధానమంత్రి ఫుమియో కిషిదా వెల్లడించారు. అనేకమంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. భవనాలు కుప్పకూలాయని, అగ్ని ప్రమాదాలు సంభవించాయని చెప్పారు. సహాయక చర్యలను స్వయంగా తానే పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. రహదారులు దెబ్బతినడం వల్ల సహాయక బృందాలు ప్రభావిత ప్రాంతాలకు చేరుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రధాని కిషిదా పేర్కొన్నారు. భవన శిథిలాల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు సమయంతో పోటీ పడుతున్నామని వ్యాఖ్యానించారు.

# అవును.. ఇబ్బందుల్లోనే చైనా ఆర్థిక వ్యవస్థ

● ఎట్టకేలకు అంగీకరించిన చైనా అధినేత ● నూతన సంవత్సర ప్రసంగంలో తేల్చి చెప్పిన జిన్‌పింగ్

బీజింగ్: ప్రపంచంలోనే రెండో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా పేరొందిన చైనా గత కొంతకాలంగా డీలా పడింది. కొవిడ్ అధ్యాయం ముగిసిన తర్వాత నుంచి తమ ఆర్థిక వ్యవస్థ సవాళ్లను ఎదుర్కొంటోందని ఆ దేశ అగ్రనాయకులు ఇప్పటికే వెల్లడించారు. కానీ, దేశాధినేత షీ జిన్పింగ్ మాత్రం ఇప్పటి వరకు దీనిపై మౌనంగా ఉన్నారు. తాజాగా ఈ అంశంపై స్పందించిన జిన్పింగ్.. ఆర్థిక సవాళ్ల మాట నిజమేనంటూ అంగీకరించడం గమనార్హం.

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని దేశ ప్రజలనుద్దేశించి జిన్పింగ్ ప్రసంగించారు. ఇందులో ఆయన చైనా ఆర్థిక పరిస్థితులను నేరుగా ప్రస్తావించారు. దేశంలోని వాణిజ్య, వ్యాపారాలు కష్టకాలాన్ని ఎదుర్కొంటున్నాయని, నిరుద్యోగులు ఉపాధి వేటలో ఇబ్బందులు పడుతున్నారని అంగీకరించారు. 2013 నుంచి ప్రతి ఏటా జిన్పింగ్ నూతన సంవత్సర ప్రసంగం చేస్తున్నారు. అయితే, అందులో ఆయన ఆర్థిక సవాళ్ల గురించి ప్రస్తావించడం ఇదే తొలిసారి.

కొన్ని సంస్థలు కష్ట కాలాన్ని చవిచూస్తున్నాయి. ఉద్యోగాలు లేక, కనీస అవసరాలు తీరక కొంతమంది బాధపడుతున్నారు. ఈ ఇబ్బందుల గురించి నేను కూడా ఆలోచిస్తున్నా. ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలోకి తెచ్చేలా వేగవంతమైన చర్యలు తీసుకుంటాం అని జిన్పింగ్ తన ప్రసంగంలో పేర్కొన్నట్లు పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించారు. చైనా అధికారిక మీడియాలో ప్రసారమైన ఈ ప్రసంగం వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

కాగా.. జిన్పింగ్ ప్రసంగానికి కొన్ని గంటల ముందు చైనా జాతీయ గణాంకాల సంస్థ.. నెలవారీ పర్చేజింగ్ మేనేజర్స్ సూచీ (పీఎంఐ) నివేదిక విడుదల చేసింది. డిసెంబరులో ఫ్యాక్టరీ కార్యకలాపాలు ఆరు



నెలల కనిష్ఠానికి పడిపోయినట్లు అందులో పేర్కొంది. పీఎంఐ సూచీ తగ్గడం వరుసగా ఇది మూడో నెల కావడం గమనార్హం.

## సింగరేణి సీఎండీగా బలరాం నాయక్

● ముగిసిన ఎన్. శ్రీధర్ పదవీకాలం
● జీఏడీలో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వ ఆదేశం
● బలరాం నాయక్‌కు అదనపు బాధ్యతల అప్పగింత



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:సింగరేణి సంస్థకు ప్రభుత్వం కొత్త ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) ని నియమించింది. ఇప్పటి వరకు ఉన్న సీఎండీ ఎన్.శ్రీధర్ పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్ మెంట్ (జీఏడీ) లో రిపోర్ట్ చేయాలని శ్రీధర్‌కు సూచించింది. ఆయన స్థానంలో కొత్త సీఎండీగా బలరాం నాయక్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఐఆర్ఎస్ అధికారి అయిన బలరాం నాయక్ ప్రస్తుతం సింగరేణి ఫైనాన్స్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు. ఫైనాన్స్ తో పాటు వెల్ఫేర్ బాధ్యతలను కూడా ఆయనే చూసుకుంటున్నారు. వీటితో పాటు సీఎండీగా అదనపు బాధ్యతలను బలరాం నాయక్ స్వీకరించనున్నారు.

# జనసేనతో బిజెపి దోస్త్ కటింగ్?

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జనసేనతో బీజేపీ దోస్తీ కటీఫ్ అయినట్లు తెలుస్తోంది. ఈ వాదనకు బలం చేకూరుస్తూ బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గెలుపే ప్రాతిపదికన అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల అభ్యర్థుల ఎంపికల రాష్ట్ర పార్టీకి పెద్దగా సంబంధం ఉండదని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ ల అమలు పై కేంద్ర ప్రభుత్వం అధికారులతో కమిటీ వేసిందని అన్నారు. ఈ నెల 17న సుప్రీం కోర్టులో కేసు ఉందన్నారు. ఆ లోపే ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం అఫిడవిట్ వేస్తుందని బీజేఎల్ పీ నేత ఎంపిక ఎప్పుడైనా ఉండొచ్చని క్లారిటీ ఇచ్చారు. సిట్టింగ్ ఎంపీలకు సీటు గ్యారంటీ అని ఎక్కడా చర్చ జరగలేదని అన్నారు. సిట్టింగ్ ఎంపీలకు సీటు గ్యారంటీ అనే వార్తలు బేస్ లెస్ అన్నారు. ఈ నెల 7,8 తేదీల్లో బీజేపీ నేతల సమావేశం ఉంటుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోసం కమిటీ లు వేస్తున్నామని అన్నారు. వాళ్లతో మీటింగ్ ఉంటుందన్నారు. మంద కృష్ణ మాదిగ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేసే అంశం చర్చకు రాలేదన్నారు. ఆయన మాదిగ రిజర్వేషన్ల కోసం పనిచేస్తున్నారని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతు తెలిపారని అన్నారు. బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు గెలిచినా ఎవరికి ప్రయోజనం లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ లో లీడర్ ఎవరో తెలియదు? అని కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీకి ఓట్లు




వేయడానికి జనాలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. అయ్యప్ప భక్తులకు కేరళ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. భవిష్యత్ లో అక్కడి ప్రభుత్వానికి ఇబ్బంది అవుతుందని అనుకుంటుందన్నారు. అయ్యప్ప భక్తులకు కనీస సదుపాయాలు కల్పించలేకపోతుందని అన్నారు. తెలంగాణలో జనసేనతో బీజేపీ పొత్తు ఉండకపోవచ్చని కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధం అవుతున్నమని, జనసేన ప్రస్తుతం ఎన్డీఏలో భాగస్వామిగా ఉందని అన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ దోస్తులు

● కిషన్ రెడ్డికి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్ ● కాళేశ్వరం ప్రాజెక్టుపై వారం రోజుల్లో జ్యూడిషియల్ విచారణ ప్రారంభిస్తామన్న ఉత్తమ్
● కాళేశ్వరం ప్రాజెక్టుకు రుణాలు ఇప్పించిందే కేంద్ర ప్రభుత్వమని వ్యాఖ్య



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మేడిగడ్డ డ్యామేజ్ అయితే ఇప్పటి వరకు కిషన్ రెడ్డి ఎందుకు సందర్శించలేదు? అని ప్రశ్న కాళేశ్వరం ప్రాజెక్టుపై తాము ఇచ్చిన మాట ప్రకారం వారం రోజుల్లోనే జ్యుడిషియల్ విచారణను ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ నేతలను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి వ్యాఖ్యలను ఆయన కొట్టి పారేశారు. సాగునీటి ప్రాజెక్టులకు ఇప్పటి వరకు కార్పోరేషన్ నిధులు ఇవ్వలేదని... కానీ కేంద్ర ప్రభుత్వంలోని పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్.. ప్రాజెక్టుకు రుణం ఇచ్చిందన్నారు. అంటే కేంద్రమే రుణం ఇప్పించిందని వ్యాఖ్యానించారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పదేళ్లు కలిసి పని చేశాయని ఆరోపించారు. కానీ తమ ప్రభుత్వం ఏర్పడి పది రోజులు కాకముందే బురద జల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు బీజేపీయే అండగా నిలిచిందన్నారు. పవర్, ఇరిగేషన్ కార్పోరేషన్ నిబంధనలు మార్చి బీఆర్ఎస్ ప్రభుత్వానికి రుణాలు ఇప్పించిందన్నారు. కార్పోరేషన్ పేరుతో ఒక లక్షా 27వేల రుణం ఇచ్చిందన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుకే రూ.60వేల కోట్ల రుణం బీజేపీ ఇప్పించిందన్నారు. ఆ రెండు పార్టీలు కలిసి దోచుకోవడానికి లక్షల కోట్ల రుణం ఇచ్చారా? అని ప్రశ్నించారు.మేడిగడ్డ ప్రాజెక్టు కుంగితే కిషన్ రెడ్డి కనీసం పరిశీలించలేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఫైనాన్స్ చేసిన కాళేశ్వరం కుంగితే ఎందుకు విజిట్ చేయలేదని ప్రశ్నించారు. మేడిగడ్డ కుంగిపోవడంపై కేసీఆర్ స్పందించలేదని.. కానీ కిషన్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదు? అని నిలదీశారు. తప్పు ఎవరు చేసినా వదిలి పెట్టేది లేదన్నారు. రూ.80వేల కోట్ల ప్రాజెక్టును రూ.1.27 లక్షల కోట్లకు పెంచితే కేంద్రం ఎందుకు అనుమతి ఇచ్చింది? అని ప్రశ్నించారు. సీబీఐ, ఈడీ అని కిషన్ రెడ్డి అంటున్నారని... కానీ కేసీఆర్ పైన ఇప్పటి వరకు ఎందుకు వేయలేదో చెప్పాలన్నారు.కాళేశ్వరం కేసీఆర్కు ఏటీఎంలా మారిందని ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పదే పదే అంటారని... కానీ ఇప్పటి వరకు విచారణ ఎందుకు జరపలేదు? అని ప్రశ్నించారు. మద్యం కేసులో కవితపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? అని నిలదీశారు. మేడిగడ్డ డ్యామేజ్పై ఖర్చంతా తిరిగి సంస్థనే భరిస్తుందన్నారు. ఇరిగేషన్పై త్వరలో శ్వేతపత్రం విడుదల చేస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి 3500 రోజులు పని చేశాయని ఆరోపించారు. ఇరిగేషన్ అవినీతిలో రెండు పార్టీల పాత్ర ఉందన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాల్సిందే

● అలాగైతేనే మన హక్కులను కాపాడుకోగలం ● కొత్త ప్రభాకర్ రెడ్డి విజయం కార్యకర్తల విజయం ● మాజీ మంత్రి హరీశ్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కొత్త ప్రభాకర్ రెడ్డి విజయం కార్యకర్తల విజయమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలోని వేడుక మందిరంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి భారీ ఆదిత్యంతో గెలుపొందిన నేపథ్యంలో కృతజ్ఞత సభను నిర్వహించారు. ప్రత్యేక తెలంగాణ సాధనకు దుబ్బాక నియోజకవర్గం ప్రజలు చూపిన స్ఫూర్తి అనుసరణీయమైందన్నారు. కత్తిపోటుకు గురై ఆత్మస్థైర్యాన్ని కోల్పోయిన కొత్త ప్రభాకర్ తాను మనోధైర్యాన్ని కల్పించి బరిలో నిలవాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఉద్యమాల గడ్డ దుబ్బాక బీఆర్ఎస్ కు కంచుకోట అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయించే బాధ్యత తమపై ఉందన్నారు. రైతుబంధు పథకంలో భాగంగా పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాలో జమ చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని ఎద్దేవా చేశారు. హైదరాబాద్తో పాటు చాలా రాష్ట్రాల్లో ఇంధనం కొరత ఉందని హరీశ్ రావు అన్నారు. జాతీయ పార్టీలకు తెలంగాణ బాగోగులు అవసరం లేదని ఆరోపించారు. కేంద్రంలో అధికారం గురించి మాత్రమే బీజేపీ, కాంగ్రెస్ ఆలోచిస్తాయన్నారు. విభజన చట్టంలోని అంశాలను పదేళ్లుగా బీజేపీ అమలు చేయలేదని ధ్వజమెత్తారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం ఇంకా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తేనే హక్కులను కాపాడుకోగలమని సూచించారు. రాష్ట్రానికి శ్రీరామరక్ష బీఆర్ఎస్ మాత్రమేనని పేర్కొన్నారు.

### ప్రజాపాలన దరఖాస్తుల గడువు పొడిగింపుపై
## మంత్రి పొన్నం ప్రభాకర్ క్లారిటీ

● ప్రజాపాలన దరఖాస్తుల గడువు పొడిగింపు ఉండదని స్పష్టీకరణ
● జనవరి 6వ తేదీ వరకు మాత్రమే అందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచన
● అభయహస్తం దరఖాస్తులపై రాజకీయాలు చేయడమేమిటని ప్రశ్న



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రజాపాలన దరఖాస్తుల గడువు పొడిగింపుపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టతనిచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రజాపాలన దరఖాస్తుల గడువు పొడిగింపు ఉండదని తేల్చి చెప్పారు. జనవరి 6వ తేదీలోపు మాత్రమే అందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తులపై రాజకీయాలు చేయడం ఏమిటి? అని మండిపడ్డారు. ప్రజాపాలన దరఖాస్తులను గత డిసెంబర్ 28 తేదీ నుంచి స్వీకరిస్తున్నారు. మరో నాలుగు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా దరఖాస్తులను స్వీకరిస్తారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తోందని ఆరోపించారు. ఆటో డ్రైవర్లు ఎవరు కూడా బీఆర్ఎస్ ట్రాప్లో పడవద్దని సూచించారు.

## కాంగ్రెస్ ఇంచార్జ్‌ను అభినందించిన సత్యం శ్రీరంగం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి, జనరల్ సెక్రటరీ మాజీ కేంద్ర మంత్రి వర్యులు దీపా దాస్ మున్షి ని టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం కలిసి శాలువాతో సత్కరించారు. పుష్ప గుచ్ఛాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు టి పి సి సి కాంగ్రెస్ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి నేతృత్వంలో రాబోయే రోజుల్లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తుందన్నారు. గ్రామపంచాయతీ నుండి మొదలుకొని పార్లమెంట్ వరకు కాంగ్రెస్ పార్టీ కొనసాగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# విశ్రాంత ఉద్యోగులు సేవాకార్యక్రమాలు చేపట్టాలి

**ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ చందు సాంబశివరావు**



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : సమాజంలో విశ్రాంత అధికారులు, ఉద్యోగులు సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ చందు సాంబశివరావు సూచించారు. అక్షరాస్యత, ఉపాధి సౌకర్యాలను మెరుగు పరచటానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బృందావన్ గార్డెన్స్ సత్య ఇన్వెస్టిగేషన్, సెక్యూరిటీ సర్వీసెస్ కార్యాలయంలో మంగళవారం విశ్రాంత ఏఎస్పీ కాళహస్తి సత్యన్నారాయణ 73వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త చందు సాంబ శివరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కాళహస్తి సత్యన్నారాయణ విద్య, ఉపాధి రంగాల్లో చేస్తున్న సేవలను కొనియాడారు. తమ సంస్థల ద్వారా 1,200 మందికి ఉపాధి కల్పించి ఆదర్శంగా నిలిచినట్లు అభినందించారు. సత్యనారాయణ సేవలను కొనియాడుతూ జనచైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ వి లక్ష్మణరెడ్డి, విశ్రాంత పోలీసు అధికారుల సంఘం నేతలు మాణిక్యాలరావు, డాక్టర్ కెవి నారాయణ, నారా కృష్ణప్రసాద్, బివి సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ జివి రాఘవయ్య, డాక్టర్ పాతూరి శ్రీనివాస రావు, కాటన్ అసోసియేషన్ కార్యదర్శి కొర్రపాటి రామారావు, గుంటుపల్లి కోటేశ్వరరావు, నన్నపనేని సుబ్బయ్య, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు, విశ్రాంత లెక్చరర్ రాయుడు తదితరులు సత్యన్నారాయణ సేవలను కొనియాడుతూ ప్రసంగించారు. ఈ సందర్భంగా సత్యన్నారాయణను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలతో అభినందించారు.

# మంగళగిరిని నెం.1గా చేద్దాం.. కలసిరండి

- అన్నివర్గాల సహకారంతోనే అది సాధ్యం
- గత ప్రభుత్వ హయాంలో కాపు కార్పొరేషన్ ద్వారా రూ.3వేల కోట్లు ఖర్చు
- కాపుల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది
- తటస్థ ప్రముఖులతో కొనసాగుతున్న నారా లోకేష్ భేటీలు



మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : మంగళగిరిని రాష్ట్రస్థాయిలో నెం.1గా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని, అందరూ తమవంతు సహకారం అందిస్తేనే అది సాధ్యమవుతుందని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి తటస్థ ప్రముఖులతో యువనేత నారా లోకేష్ వరుస భేటీలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఉండవల్లికి చెందిన కావు సామాజికవర్గ ప్రముఖులు శింగంశెట్టి వెంకటేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వెంకటేశ్వర ఫైనాన్స్, సీఫుడ్స్, రెస్టారెంట్ వంటి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తూ ఉండవల్లి పట్టణ వాసులకు సుపరిచితులుగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ అన్నిసామాజికవర్గాల వారికి చెందినదని, సమాజంలో అందరూ ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతోనే అన్న ఎన్టీఆర్ టిడిపిని స్థాపించారన్నారు. గత ప్రభుత్వ హయాంలో కావు కార్పొరేషన్ ద్వారా రూ.3వేల కోట్లు ఖర్చు చేయడంతో పాటు కావు భవనాలకు నిధులు, విదేశీ విద్య అమలు చేశారని తెలిపారు. అదేవిధంగా కావులకు 5శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని కూడా గుర్తుచేశారు. కావుల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని చెప్పారు. అనంతరం తాడేపల్లి 17వవార్డుకు ప్రముఖ వైద్యులు డాక్టర్ పలగాని శ్రీనివాసరావును ఆయన నివాసంలో కలిశారు. గౌడ సామాజికవర్గానికి చెందిన డాక్టర్ పలగాని శ్రీనివాస రావు నిమ్రా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. తాడేపల్లి రోటరీ క్లబ్ లో కీలకసభ్యుడిగా ఉంటూ సామాజికసేవ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.

తర్వాత 15వవార్డుకు చెందిన రిటైర్డ్ హెడ్ మాస్టర్, ఆంధ్రప్రభ పాత్రికేయుడు తాడిబోయిన నాగేశ్వరరావును ఆయన నివాసంలో కలుసుకున్నారు. యాదవ సామాజకవర్గానికి చెందిన నాగేశ్వరరావు గత పాతికేళ్లుగా తాడేపల్లిలో టీచర్ గా, విలేకరిగా సుపరిచితులు. ప్రస్తుతం ఎపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షులుగా కూడా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక పాత్రికేయుల గొంతునొక్కే చర్యలకు పాల్పడుతున్న విషయాన్ని గుర్తుచేశారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో అందరినీ తాము సమానంగా గౌరవించామని చెప్పారు. మంగళగిరి అభివృద్ధికి మీ వంతు సహాయ,సహకారాలు అందించాల్సిందిగా యువనేత లోకేష్ విజ్ఞప్తిచేశారు.



## 5లోగా విధుల్లోకి రండి.. లేకుంటే చర్యలు తప్పవ్

- అంగన్వాడీలకు ఏపీ ప్రభుత్వం హెచ్చరిక
- నోటీసులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- పురపాలక సంఘాలు, కార్పొరేషన్ల పరిధిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల సంఘాల
- ప్రతినిధులతో రాష్ట్ర సచివాలయంలో మంత్రుల బృందం సమావేశం

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : వేతనాల పెంపు, గ్రాట్యుటీ సహా న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని గత 22 రోజులుగా ఏపీ వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. సమస్యలు పరిష్కరించే వరకు నిరసన ఆపేది లేదని ప్రభుత్వానికి ఇప్పటికే ఆంగన్వాడీలు తేల్చి చెప్పారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం వారికి నోటీసులు జారీ చేసింది. జనవరి 5వ తేదీలోగా విధులకు హాజరుకావాలని, లేకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రభుత్వ విజ్ఞప్తి పేరుతో అంగన్వాడీలకు నోటీసులు జారీ చేయించింది. అంగన్వాడీల సమ్మె కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులు, వారికి ఇప్పటికే పూర్తి చేసిన హామీలను వివరిస్తూ ప్రభుత్వం నోట్ జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక సంఘాలు, కార్పొరేషన్ల పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికుల సమ్మె నేపథ్యంలో వారి డిమాండ్లపై చర్చించేందుకు సంబంధిత సంఘాల ప్రతినిధులతో మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రుల బృందం సమావేశమైంది. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు)సజ్జల రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ సలహా దారులు (ఉద్యోగుల) చంద్ర శేఖర రెడ్డి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు. అదే విధంగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ పరిధిలో పనిచేసే పలు కార్మిక సంఘాల ప్రతినిధులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

## ఇబ్బందులు ఉన్న చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

- రాష్ట్ర పురపాలక మంత్రి ఆదిమూలపు సురేష్
- మున్సిపల్ కార్మికులతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు విఫలం
- పారిశుద్ధ్య కార్మిక సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపిన మంత్రుల బృందం
- సమ్మె యథాతథంగా కొనసాగుతుంది : ఉమామహేశ్వరరావు



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు మరో సారి విఫలమయ్యాయి. రెగ్యులర్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మికులు కోరగా ఆర్థిక ఇబ్బందుల కారణంగా సాధ్యం కాదని మంత్రులు తేల్చి చెప్పారు. చర్చల అనంతరం మంత్రి ఆదిమూలపు సురేష్ మీడియాతో మాట్లాడారు. నాన్ పీహెచ్చీ కేటగిరీ ఉద్యోగులకు రూ.6వేల ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్స్ ఇస్తామని వివరించాం. స్కిల్డ్, అన్ స్కిల్డ్ సిబ్బంది విషయంలో కొన్ని సమస్యలు తలెత్తాయి. రోస్టర్, పీఎఫ్ ఖాతాలు, ఎక్స్గ్రేషియా అంశాలను పరిష్కరిస్తామని చెప్పాం. మరికొన్ని అంశాలపై మరోమారు చర్చలు జరుపుతాం. అప్పటివరకు సమ్మె విరమించాలని కోరుతున్నాం. సమ్మె ప్రభావం కేవలం 50 మున్సిపాలిటీల్లో మాత్రమే ఉంది. ఇబ్బందులు ఉన్న చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని మంత్రి వివరించారు. రాష్ట్ర సచివాలయంలో సుదీర చర్చలు : రాష్ట్రంలో గత ఏడు రోజుల నుండి పారిశుధ్య కార్మికులు చేస్తున్న సమ్మె నేపథ్యంలో వారి డిమాండ్ల పరిష్కారానికై సంబంధిత సంఘాల ప్రతినిధులతో మంత్రుల బృందం మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సుదీర చర్చలు జరిపింది.

మంత్రుల బృందంలో సభ్యులైన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు)సజ్జల రామకృష్ణారెడ్డి ఈ సమావేశంలో పాల్గొని సంబంధిత సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపారు. పారిశుధ్య కార్మికుల డిమాండ్లలో ప్రధానమైనటువంటి కేటగిరీల వారీగా బేసిక్ ఫే నిర్ణయం, పొరుగు సేవల విధానాన్ని కాంట్రాక్టు మరియు శాశ్వత ఉద్యోగులుగా క్రమబద్ధీకరించడం తదితర అంశాలపై సమావేశంలో సుదీర చర్చలు జరిగాయి. వీటితో పాటు అవుట్ సోర్సింగ్ పై పనిచేసే పారిశుధ్య, ఇంజనీరింగ్, ఇతర సిబ్బందికి అన్ని ప్రభుత్వ పథకాలు వర్తింపచేయడం, నియామకాల్లో వెయిటేజీ మార్కులు కేటాయించడం, ఖాళీగా ఉన్న రెగ్యులర్ పోస్టులను వెంటనే భర్తీ చేయడం, అవసరానికి తగ్గట్టుగా పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచడం, కాంట్రాక్టు విదానంలో ఘన వ్యర్థాలను తరలించే వాహనాల పనితీరును మెరగుపర్చడం, పారిశుధ్య కార్మికులు, ఇంజనీరింగ్ సిబ్బంది, పార్కుల నిర్వహణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్ల నిర్వహించే పనుల ఆధారంగా వారికి బేసిక్ పే నిర్ణయించడం తదితర అంశాలపై కూడా ఈ సమావేశంలో సుదీర చర్చలు జరిగాయి.

ఈ సమావేశంలో ప్రభుత్వ సలహా దారులు (ఉద్యోగుల సంక్షేమం) ఎన్. చంద్ర శేఖర రెడ్డి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, సిడిఎంఎ కోటేశ్వరరావు, స్వచ్ఛాంధ్రకార్పొరేషన్ విసి ఎండి గంధం చంద్రుడు, ఆప్కాస్ ఎండి వాసుదేవ రావు తదితర అధికారులతో పాటు రాష్ట్ర మున్సిపల్ ఉద్యోగుల సంఘాల నాయకులు ఆనంద్ రావు (వై ఎస్ ఆర్ టి యు సి రాష్ట్ర ప్రెసిడెంట్), వై.వి.రమణ (వై ఎస్ ఆర్ టి యు సి ప్రధాన కార్యదర్శి), ఎ. రంగనాయకులు (ఏ ఐ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు), పి. సుబ్బారాయుడు (ఏ ఐ టి యు సి ప్రధాన కార్యదర్శి), అబ్రహం లింకన్ (ఐ ఎఫ్ టి యు ప్రెసిడెంట్), జి. ప్రసాద్ (ఏపీ సి ఐ టి యు ప్రెసిడెంట్), కె. ఉమామహేశ్వరరావు (ఏపీ సి ఐ టి యు ప్రధాన కార్యదర్శి), జి.రఘురామరాజు (టీ ఎన్ టి యు రాష్ట్ర ప్రెసిడెంట్), శ్యామ్ (టీ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి), మధుబాబు (ఏపీ ఎంఈ డబ్ల్యుయు రాష్ట్ర ప్రెసిడెంట్), అంజినీయులు (ఏపీఎంఈ డబ్ల్యుయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), వర్రప్రసాద్ (ఏఐసిటియు రాష్ట్ర అధ్యక్షులు), కె. శ్రీనివాసరావు (ఏఐసిటియు జనరల్ సెక్రటరీ) పాల్గొన్నారు.

## పిఎఫ్ ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తున్నాం

**ప్రాంతీయ కమిషనర్ రాజేశ్వర్ రాజేష్**



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ప్రావిడెంట్ ఫండ్ (పిఎఫ్) ఖాతాదారుల సమస్యల ను సత్వరమే పరిష్కరిస్తున్నట్లు గుంటూరు ప్రాంతీయ కమిష నర్ రాజేశ్వర్ రాజేష్ తెలిపారు. ఖాతాదారులు కార్యాలయానికి రాకుండా నేరుగా ఆన్లైన్ ద్వారా సమస్యలను పరిష్కరించుకొనే విధంగా సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకొచ్చినట్లు చెప్పారు. బృందావన్గార్డెన్స్ పి ఎఫ్ కార్యాలయంలో మంగళవారం జర్నలిస్టులు, ఖాతాదారులతో జరిగిన ముఖాముఖి కార్యక్రమం లో ఆయన ప్రసంగించారు. ఖాతాదారులకు ఇ-మెయిల్, ఎక్స్, కుకు, వాట్సాప్ 9494657469 వంటి ప్రచారసాధనాలు, గ్రీవెన్సెల్ ద్వారా సేవలందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ సంస్థల యాజమాన్యాలు ప్రతినెల 15వతేదీ లోవు తమ వద్ద పనిచేస్తున్న ఉద్యోగి, కార్మికుల జీతాల నుంచి మినహాయించిన సొమ్ముతోపాటు తమ వాటా ధనాన్ని కూడా పిఎఫ్ కార్యాలయానికి జమ చేయాలన్నారు. దీనిలో ఎవరికి మినహాయింపు లేదన్నారు. చెల్లింపులు ఆలస్యమైతే 33 నుంచి వంద శాతం జరిమానా, 12 శాతం వడ్డీ వసూలు చేస్తామని, కొన్ని సందర్భాలలో శిక్షలు విధిస్తామని ప్రాంతీయ కమిషనర్ రాజేశ్వర్ రాజేష్ హెచ్చరించారు.

అసిస్టెంట్ కమిషనర్ జెఆర్ మాధవ శంకర్ మాట్లాడుతూ కనీసం 20 మంది సిబ్బంది పనిచేసే సంస్థలు పిఎఫ్ పరిధిలోకొస్తాయన్నారు. నెలకు రూ. 15 వేల పైన వేతనం పొందే కార్మికుడు, ఉద్యోగి బేసిక్, డిఎ మొత్తంపై యజమాని నుంచి షేర్ధనం పొందిన వారికి హయ్యర్ (అధిక) పెన్షన్ మార్గదర్శకాలు వర్తిస్తాయన్నారు. ఒకవేళ పెన్షనర్ అకాల మరణం చెందితే వారి జీవిత భాగస్వామికి జీవితాంతం కనీసం వెయ్యి రూపాయల పెన్షన్ లభిస్తుందని తెలిపారు. టెలికం జిల్లా సలహా కమిటీ సభ్యుడు, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు మాట్లాడుతూ వివిధ ప్రాంతాల్లో పత్రికల్లో పనిచేస్తున్న 58 ఏళ్ళు నిండిన వారు సత్వరమే పెన్షన్ పొందటానికి పిఎఫ్ సిబ్బంది సహకరించాల న్నారు. ఈ సందర్భంగా కమిషనర్, సహాయ కమిషనర్లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కె శరచ్చంద్ర జ్యోతిశ్రీ, కందిమళ్ళ వెంకట్రావు, నాగార్జున, షేక్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ సిగ్నల్స్ సామర్థ్యం పెరిగేలా అధికారులు కృషి చేయాలి

- సమస్యలను తెలిపితే బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ అభివృద్ధికి కృషి చేస్తా
- కొత్త టవర్లను ఏర్పాటు ప్రణాళికలతో ముందుకు సాగండి ప్రైవేట్ సంస్థలతో పోటీ పడాలి
- 4జి సేవలను మరింతగా పెంచాలి
- టెలికాం అడ్వైజరీ కమిటీ మీటింగ్ లో అధికారులకు నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు దిశా నిర్దేశం



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : సమస్యలను పరిష్కారించుకుని బిఎస్ఎన్ఎల్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్లే ప్రణాళికలతో అధికారులు కృషి చేయాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు దిశా నిర్దేశం చేశారు. మరిన్ని బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ టవర్ లు పెంచి నెట్వర్క్ సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. పల్నాడులో సిగ్నల్స్ పెరిగేలా మరింత దృష్టి సారించాలన్నారు. శనివారం గుంటూరు, చంద్రమౌళి నగర్ లోని బిఎస్ ఎన్ఎల్ కార్యాలయంలో జరిగిన గుంటూరు జిల్లా 3వ టెలిఫోన్ అడ్వైజరీ కమిటి సమావేశానికి ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు అధ్యక్షత వహించారు. సిగ్నల్ సామర్థ్యం పెంచితేనే ప్రజలకు ఈ నెట్వర్క్ పై నమ్మకం కలుగుతుందన్నారు. సమస్యలు తెలిపితే కేంద్రం వద్ద తన వంతు కృషి చేస్తానని ఎంపీ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న 729 టవర్ లలో 104 మాత్రమే 4జి సర్వీస్ గా ఉండటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని టవర్ లు 4జి గా మారేలా చూడాలని, అదనపు టవర్ లు ఏర్పాటు ప్రణాళికలు అందించాలన్నారు. కేంద్రం బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ అభివృద్ధికి దేశ వ్యాప్తంగా రూ. 89,000కోట్లని మంజూరు చేసి ప్రోత్సాహం ఇస్తుంటే అధికారులు ఎందుకు అభివృద్ధి బాటలో ఉండటం లేదని ఎంపి ప్రశ్నించారు. మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఎక్కువగా నిధులు వాడుకొని బిఎస్ఎన్ ఎల్ ను అభివృద్ధి చేసుకుంటుటే మన రాష్ట్రాల్లో వెనుకబాటు లోనే ఉంటున్నామని అన్నారు.

### సమ్మె యథాతథంగా కొనసాగుతుంది ఉమామహేశ్వరరావు

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి: ప్రభుత్వంతో చర్చలు పూర్తిగా విఫలమయ్యాయి. బేసిక్ వేతనం ఇవ్వకపోతే సమ్మెపై పునరాలోచనలేదు.

కార్మికుల సమ్మె యథాతథంగా కొనసాగుతుంది. మా ప్రధాన డిమాండ్పై ప్రభుత్వం చర్చించలేదు. సమాన పనికి సమాన వేతనం అని వైసీపీ మేనిఫెస్టోలో ఉందని చెప్పినా మంత్రులు పట్టించుకోవడం లేదు. ఉద్యమాన్ని అణచి వేస్తామని ప్రభుత్వం చూస్తే కుదరదు. చెత్త పన్ను, విద్యుత్ ఛార్జీలు, ఆస్తి పన్ను పెంచారు.

కార్మికులకు మాత్రం వేతనాలు ఇవ్వడానికి డబ్బులు లేవా? మున్సిపాలిటీల్లో నీరు, పారిశుద్ధ్య సేవలు నిలిపివేస్తాం. నిరసన తెలియజేస్తున్న కార్మికులను అరెస్టు చేస్తారా?11 వ పీఆర్సీలో కనీస వేతనాన్ని ప్రభుత్వం నిలిపివేసింది. పారిశుద్ధ్య పరిస్థితుల పట్ల మేమే ఆందోళన చెందుతున్నామని మున్సిపల్ కార్మికుల సంఘం నేత ఉమామహేశ్వరరావు తెలిపారు.

## ప్రపంచ తెలుగు మహాసభలకు నాందిగా

# పురవీధుల్లో తెలుగు భాషా వైభవ శోభా యాత్ర

- ఉట్టిపడిన తెలుగుదనం
- ర్యాలీ ప్రారంభించిన శారదా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి
- తల్లిని గౌరవించినట్లే అమ్మభాషను గౌరవించాలని ఉద్బోధ
- కార్యక్రమంలో పాల్గొన్న రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్

రాజమహేంద్రవరం, బ్యూరో ప్రతినిధి: ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 5,6,7, తేదీల్లో గైట్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో అంగరంగ వైభవంగా అంతర్జాతీయ తెలుగు మహాసభలు నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం తెలుగు భాషా వైభవ శోభా యాత్ర నిర్వహించారు. తెలుగు మహాస భలకు సంఘీభావం గా అవుస్మ ఆధ్వర్యంలో తెలుగు వైభవాన్ని చాటు తూ చేపట్టిన తెలుగు భాషా వైభవ శోభా యాత్ర ఉదయం స్థానిక కంబాల చెర్వు దండి మార్చ్ సర్కిల్ నుండి ఆరంభమైంది. విశాఖపట్నం శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని, స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి భక్త్యంజలి ఘటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో భాషలున్నా తెలుగు భాష తీయదనం మరువకూడదన్నారు. తల్లిని ఎలా గౌరవిస్తామో అలాగే అమ్మ భాషను గౌరవించాలన్నారు. సాంస్కృతిక రాజధాని రాజమండ్రిలో ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహి స్తుండడం అభినందనీయమని అన్నారు. ఎందరో పండితులకు నిలయ మైన రాజమండ్రిలో నన్నయ తెలుగులో మహాభారతం రాయడం గొప్ప విషయమన్నారు. తెలుగు మహాసభలను స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి ప్రారంభిస్తారని , ఈ సభలను జయప్రదం చేయాలని స్వాత్మానందేంద్ర సరస్వతి సూచించారు. రాజమండ్ర ఎంపీ మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ 2024 సంవత్సరం సందర్భంగా అందరికీ ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ ఈ ఏడాది అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ గడ్డపై నన్నయ మహాభారతం తెలుగులోకి అందువదిం చడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ఎంతోమంది గవర్నర్లను, ప్రముఖులను ఆహ్వానిస్తూ నిర్వహిస్తున్న తెలుగు మహాసభలు విజయవంతం కావాలని అయన ఆకాంక్షించారు. చైతన్య విద్యా సంస్థల చైర్మన్ చైతన్య రాజు మాట్లాడుతూ ఈనెల 5,6,7తేదీల్లో జరిగే ప్రంపంచ తెలుగు మహాసభల కోసం గైట్ లో ఏర్పాట్లు చేస్తున్నామని ప్రపంచవ్యాప్తంగా ఉన్న 10కోట్లమందికి పైగా తెలుగువారి పండగలా ఈ మహాసభలను జరపడానికి కృషిచేస్తున్నామని చెప్పారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు మహాసభల నేపథ్యంలోనే టిటిడి వేద పండితుల ఆధ్వర్యాన గైట్ లో చతుర్వేద యజ్ఞం కూడా మొదలైందని గుర్తుచేశారు. తెలుగు మహాసభలను విజయవంతమ చేయాలని కోరారు.

మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ సాంస్కృతిక రాజధాని రాజమండ్రిలో ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించుకోవడం అభినందనీయమని అనారు. తెలుగు భాష గొప్ప తనాన్ని గుర్తించి భాషను కాపాడుకోవాలని, మరింత సుసంపన్నం చేసుకోవాలని అన్నారు. అనంతరం స్వాత్మానందేంద్ర సరస్వతి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ప్రత్యేకంగా అలంకరించిన అశ్వ వాహనంపై రాజరాజ నరేంద్రుడు, నన్నయ్య, నారాయణ భట్టారకుల చిత్రాలను ఉంచారు. వేదపండితుల మంత్రాలూ, మంగళవాయిద్యాలు, ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ విద్యార్థుల బ్యాండ్ మేళం నడుమ తెలుగు భాషకు వన్నె తెచ్చిన అనేకమంది కవులు, సాహిత్యవేత్తలు, ప్రముఖుల ఫొటోలను ప్రదర్శిస్తూ వివిధ స్కూల్స్ కు చెందిన వేలాదిమంది విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు యాత్ర సాగించారు. కంబాల చెరువు జంక్షన్, దేవిచౌక్, మంగళ వారవు పేట, కోటగుమ్మం మీదుగా పుష్కర ఘాట్ దగ్గర శ్రీ రాజరాజ నరేంద్ర విగ్రహం వరకు యాత్ర సాగింది. రాజరాజ నరేంద్రుని విగ్రహానికి రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, తదితరులు పూలమాల వేసి అంజలి ఘటించారు.



ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేదంలా ఘోషించే అమరధామంలో శోభిల్లే రాజమహేంద్ర గీతికను ప్రస్తావించారు.

ఎందరో మహనీయులు వుట్టిన ఈ గడ్డపై ప్రపంచ తెలుగు మహాసభలు తలపెట్టడం అభినందనీయమని అన్నారు. గతంలో మండలి వెంకట కృష్ణారావు ప్రపంచ తెలుగు మహాసభలు జరిపి తెలుగును విశ్వవ్యాప్తం చేసారని ఆయన గుర్తుచేసూ, ఈ సభలు కూడా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. నిర్వాహకులను అభినందించారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ మహిళా అధ్యక్షురాలు డా అనసూరి పద్మలత మాట్లాడుతూ వేదంలా ఘోషించే గోదావరి గీతం రాజమండ్ర వైభవ గీతికగా ప్రస్తావించారు. చినవెంకన్న బాబు, ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి, నగర ప్రముఖులు మంతెన కేశవరాజు, బైర్రాజు ప్రసాదరాజు. సత్యనారాయణ రాజు మాస్టారు, అవుస్మ అధ్యక్షుడు సుంకవల్లి మురళి, తెలుగు మహాసభల సమన్వయ కర్త సునంద రమేష్, సుమేధ రాజు, అవుస్మ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వురెడ్ల కళ్యాణ్ రెడ్డి, జిలా జనరల్ సెక్రటరీ పి. శివాజీ, కోశాధికారి పి సురేష్, స్టేట్ ఈసీ మెంబర్లు రమేష్, గంగాధర్, ఫ్యూచర్ కిడ్స్ రవి, ఆకుల ప్రకాష్, బర్ల సత్యనారాయణ, మెగా చౌదరి, ఆంధ్రసారస్వత పరిషత్ ముఖ్య సలహా దారులు కె. రామ్ప్రసాద్ , శతావధాని కడిమెళ్ళ వర్రపసాద్, ధవేజీ, కోట్ల కనకేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కుడుపూడి పార్ధసారధి, గౌరవ అధ్యక్షుడు మండేలా శ్రీరామమూర్తి, పి దుర్గాప్రసాద్, ప్రయాగ సుబ్రహ్మణ్యం, వాకచర్ల కృష్ణ, ఆరవ సురేష్ కుమార్, మజ్జి అప్పారావు, వై ఉదయ భాస్కర్, ఆదిత్య కాలేజీ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జివిఎస్ నాగేశ్వరరావు, తదితరులు తరులు పాల్గొన్నారు.



# అన్నా చెల్లెళ్ల నడుమ
# ఢీ అంటే ఢీ
## ఏపీ రాజకీయాలలోకి షర్మిల
## కాంగ్రెస్‌లో చేరిక షురూ

**ఏపీ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.అధికార వైసీపీని ఢీ కొట్టడానికి అన్ని రాజకీయ పార్టీలు ఏకం అవుతున్నట్టే కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఏపి సిఎం జగన్‌ను ఎదుర్కొనడానికి టీడీపీ-జనసేన చేతులు కలుపగా.. బీజేపీ పయనం ఎటువైపో మరి కొద్దిరోజుల్లో తేలిపోనుంది. ఇక రాష్ట్రంలో ఉనికి లేని కాంగ్రెస్ పార్టీ సైతం ఈసారి ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తోంది. దీనిలో భాగంగానే సీఎం జగన్ సోదరి షర్మిలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుని వైసీపీకి చెక్ పెట్టాలని ప్రయత్నిస్తోంది. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం దాదాపు ఖాయమైంది. ఆమెకు ఏపీ పగ్గాలు అప్పగిస్తారనే ప్రచారం జరుగుతుంది. ఇదే జరిగితే కనుక జగన్ పార్టీకి కొన్ని ఇబ్బందులు తప్పవు. వైసీపీలో టికెట్ దక్కని ఎమ్మెల్యేలు, అసంతృప్తులు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం కనిపిస్తుంది.**

షర్మిల టార్గెట్ వైసీపీనే. అందునా.. తనను మానసికంగా.. ఆస్తుల పరంగా ఇబ్బంది పెట్టారని భావిస్తున్న సొంత అన్న, సీఎం జగనే ఆమె టార్గెట్ గా మారనుందనేది రాజకీయ వర్గాల్లో ఎప్పటి నుంచో ఉన్న చర్చ. అంతేకాదు.. షర్మిల కనుక ఏపీలోకి అడుగు పెడితే.. కీలకమైన వైసీపీ ఓటు బ్యాంకు కూడా కదలబారే ప్రమాదం.. కూడా ఉంది. షర్మిల ఒకవేళ ఏపీకి వెళితే ఏం జరగబోతోంది..? వైఎస్ జగన్ ఏం చేయబోతున్నారు..? అసలు వైఎస్ షర్మిల పోటీ చేస్తారా.. లేకుంటే స్టార్ క్యాంపెయినర్గా మాత్రమే పరిమితం అవుతారా..? లేకుంటే పోటీచేస్తారా..? పోటీ చేస్తే ఎక్కడ్నుంచి..? ఎమ్మెల్యేగా పోటీ చేస్తారా..? లేకుంటే ఎంపీగా పోటీ చేస్తారా..? ఇప్పుడివే ప్రశ్నలు అటు వైఎస్ వీరాభిమానుల్లో.. ఇటు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో తెగ చర్చ జరుగుతోంది.



### ఖరారైన ముహూర్తం..

వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరడానికి ముహూర్తం ఖరారైంది. జనవరి 4వ తేదీన షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే పలుమార్లు కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో షర్మిల చర్చలు జరిపారు. షర్మిల రాజకీయ భవిష్యత్తుకు స్పష్టమైన హామీ లభించడంతో వైఎస్సార్టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయనున్నట్లు తెలుస్తోంది. ఇకపై షర్మిల కార్యక్షేత్రం ఏపీ అవుతుందని కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్నారు.

### ఇన్నాళ్లు వాయిదా

కాంగ్రెస్ పార్టీ ఏమి హామీ ఇచ్చిందో నిర్దిష్టంగా తెలియకపోయినా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ను గద్దె దించడంలో భాగంగా పోటీ నుంచి తప్పుకుంటున్నట్టు షర్మిల ప్రకటించారు. కాంగ్రెస్ విజయావకాశాలను దెబ్బతీయడం ఇష్టం లేక ఎన్నికల బరి నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. షర్మిలతో పాటు రెండున్నరేళ్లు వైఎస్సార్ తెలంగాణ పార్టీలో కొనసాగిన వారిని ఆమె నిర్ణయం నొప్పించినా ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండిపోయారు. తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో షర్మిల భవితవ్యం మరోసారి తెరపైకి వచ్చింది. గత వారం ఢిల్లీలో ఏపీ కాంగ్రెస్ వ్యవహారాలపై జరిగిన సమావేశంలో ఏపీ కాంగ్రెస్ నాయకుల అభిప్రాయాలను రాహుల్ గాంధీ అడిగి తెలుసుకున్నారు. ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సమక్షంలోనే షర్మిలను పార్టీలోకి తీసుకోవడంపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఏపీ కాంగ్రెస్ నాయకుల నుంచి సానుకూల స్పందన రావడంతో షర్మిల రాక లాంఛనం కానుంది.

### స్వాగతిస్తున్న ఏపీ కాంగ్రెస్

వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వస్తే సాదరంగా ఆహ్వానిస్తామని పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఇప్పటికే ప్రకటించారు. డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అందులో రుద్రరాజు మాట్లాడుతూ వైఎస్ షర్మిల కాంగ్రెస్లోకి వస్తున్నారని తమ పార్టీ అధినాయకులు రాహుల్గాంధీ, మల్లికార్జున ఖర్గేలు తనతో చెప్పారని స్పష్టం చేశారు.

### కాంగ్రెస్‌కు చోదక శక్తి

రాష్ట్ర విభజన తర్వాత ఏపీలో కనుమరుగైపోయిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడున పరిస్థితుల్లో గట్టి చోదక శక్తి అవసరం. షర్మిల ఏపీ కాంగ్రెస్లోకి వస్తే ఖచ్చితంగా గణనీయమైన ప్రభావాన్ని చూపే అవకాశం ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ సాంప్రదాయక ఓటు బ్యాంకులను సొంత గూటికి నడిపించడానికి ఆమె ఇమేజ్ ఉపయోగ పడుతుంది. కాంగ్రెస్ పార్టీని ఏపీ ప్రజానీకం





ఎంతమేరకు క్షమించి ఆదరిస్తారనేది పక్కన పెడితే ఖచ్చితంగా ఇప్పుడున్న పరిస్థితుల కంటే మెరుగ్గా కాంగ్రెస్ భవితవ్యం ఉంటుందని అంచనా వేస్తున్నారు.

### షర్మిలతో పాటు అసంతృప్త నేతలు

షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వస్తే మరికొంతమంది అసంతృాప్త నేతలు కూడా ఆమె నడుస్తారని కాంగ్రెస్ భావిస్తోంది. ఇప్పటికే మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే.. షర్మిలతో ప్రయాణిస్తానని ప్రకటించారు. ఆమెతో పాటు మరికొందరు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు కాంగ్రెస్లో భారీగా చేరతారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షుడు గిడుగు రుద్ర రాజు చెప్పారు. వైకాపా ప్రభుత్వంతో విసిగిపోయిన బడుగు, బలహీనవర్గాలు, మైనారిటీలు కాంగ్రెస్వైపు చూస్తున్నారని చెప్పారు.

### వైసీపీ సోషల్ మీడియా టార్గెట్

షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారనే వార్తల నేపథ్యంలో వైసీపీ సోషల్ మీడియా బృాఎందాలు ఆమెను టార్గెట్ చేశాయి. తెలంగాణలో షర్మిల పార్టీ ఏమైందంటూ ట్రోల్ చేయడం ప్రారంభించాయి. జగన్మోహన్‌రెడ్డి తరపున ప్రచారం చేసే వ్యక్తులు సైతం షర్మిలపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ పరిణామాలన్ని ఆమెకు మంచి చేస్తాయని ఏపీ కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

### కొత్త లెక్కలు

ముఖ్యమంత్రి జగన్ సోదరి ఏపీ రాజకీయాల్లో ఎంట్రీ పైన ప్రస్తుతం రాజకీయంగా ఆసక్తి కర చర్చ సాగుతోంది. షర్మిల కాంగ్రెస్ లో చేరి తన సోదరుడికి వ్యతిరేరకంగా ఏపీలో పని చేస్తారని టీడీపీ వర్గాలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాయి. షర్మిల కాంగ్రెస్ లో చేరటం ఖాయమైది. కానీ, పీసీసీ పగ్గాలు ఇవ్వాలనేది పార్టీ ఆలోచన అయినా ఇంకా షర్మిల తన సమ్మతి తెలియచేయలేదని తెలుస్తోంది. అదే విధంగా షర్మిల కడప ఎంపీగా పోటీ చేస్తారంటూ మరో ప్రచారం మొదలైంది. అటు షర్మిల తన కుమారుడు వివాహ పనుల్లో బిజీగా ఉన్నారు. అయితే, నిజంగా షర్మిల ఏపీలో కాంగ్రెస్ పగ్గాలు చేపడితే జగన్ ఓట్ బ్యాంక్ ను తన వైపు తిప్పుకుంటారనేది ఈ ప్రచార సారాంశం. అసలు ఇది సాధ్యమే కాదనేది రాజకీయ విశ్లేషకుల అంచనా.

### ఎవరికి నష్టం

కాంగ్రెస్ ను వీడిన సమయం నుంచి జగన్ తన పార్టీని ఒక్కో ఇటుక పేర్చి నిర్మించున్నారు. తాను, తన తల్లితో ప్రారంభమైన పార్టీ ఈ రోజు ఈ స్థాయిలో చేరింది. ఇప్పుడు షర్మిల కొన్ని ప్రత్యేక కారణాలతో కాంగ్రెస్ లో చేరినా.. ఏ మేర తన అన్నకు వ్యతిరేకంగా పని చేస్తారనేది స్పష్టత రావాల్సి ఉంది. షర్మిల తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేస్తానని ముందుకు వచ్చినా..కాంగ్రెస్ నుంచి సానుకూల స్పందన రాలేదు. ఇక, ఇప్పుడు జగన్ లక్ష్యంగా ఏపీలో షర్మిలను వినియోగించాలని భావిస్తోంది. అందుకు షర్మిల ఇంకా తన నిర్ణయం చెప్పాల్సి ఉంది. షర్మిల కాంగ్రెస్ లోకి వెళ్లి కొన్ని ఓట్లు సాధిస్తే అది టీడీపీకి నష్టం తప్ప జగన్ కు ఏ మాత్రం నష్టం ఉండదని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్ని ఎక్కువ పార్టీలు ఉంటె ప్రభుత్వ వ్యతిరేక ఓటు అంత ఎక్కువగా చీలుతుంది. అది ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని భావిస్తున్న చంద్రబాబు, పవన్ కు నష్టం చేసే అంశం.

### ఓట్లు చీలిక ఖాయం

నిజంగా షర్మిల యాక్టివ్ గా పని చేసిన జగన్ కు వ్యతిరేకంగా ఉన్న ఓట్లు మాత్రమే తన వైపు మళ్లించుకొనే అవకాశం ఉంది. టీడీపీ, జనసేన కు వెళ్లాల్సిన ఓట్లు షర్మిల వైపు వెళ్లటంతో చీలక వస్తుంది. ఇది టీడీపీ కి నష్టం చేస్తుంది. అదే సమయంలో కాంగ్రెస్ వామపక్ష పార్టీలతో పొత్తు ఖాయంగా కనిపిస్తోంది. దీని ప్రభావం కూడా టీడీపీకి వెళ్లే ఓటును తమ వైపు తిప్పుకుంటాయనే విశ్లేషణలు ఉన్నాయి. చంద్రబాబు, పవన్ తో బీజేపీ కలిస్తే అదొక కూటమిగా.. కాంగ్రెస్, వామపక్షాలు కలిసి ఒక కూటమిగా జగన్ కు ప్రత్యర్థులుగా పోటీలో ఉంటాయి. జగన్ పాటిటివ్ ఓటు వైసీపీకీ...వ్యతిరేక ఓటు ఆరు పార్టీలో ఉన్న రెండు కూటములు చీల్చుకోవటం ద్వారా అంతిమంగా జగన్ కే ప్రయోజనం అనేది మెజార్టీ విశ్లేషకుల అభిప్రాయంగా ఉంది. దీంతో..షర్మిల ఎంట్రీ ఎవరికి నష్టం అనేది స్పష్టం అవుతోంది.



### కడప ఎంపీగా పోటీ ?

షర్మిల వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున కడప ఎంపీగా పోటీ చేస్తారనే ప్రచారం కూడా జరుగుతుంది. ఒకవేళ షర్మిల కడప బరిలో ఉంటే జగన్ రాజకీయ అడుగులు ఏవిధంగా ఉంటాయో చూడాల్సి ఉంది. ఈనెలలో అరుదైన రాజయోగం.. వీరికి ధనయోగం కడప పార్లమెంట్ స్థానం వైఎస్ ఫ్యామిలీకి కంచుకోట. గతంలో వైఎస్ఆర్, వైఎస్ వివేకనంద రెడ్డి, జగన్ , అవినాష్ రెడ్డి... ఇలా వైఎస్ కుటుంబ సభ్యులు కడప పార్లమెంట్ స్థానానికి ప్రతినిధ్యం వహించారు. వైఎస్ అవినాష్ రెడ్డి ప్రస్తుతం కడపగా ఎంపీగా ఉన్నారు. ఆయన్ను వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయించాలని జగన్ చూస్తున్నారు. అవినాష్ రెడ్డిని జమ్మలమడుగు అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయిస్తారని సమాచారం .. జగన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అని ఆసక్తికరంగా మారింది

### వైసీపీ శిబిరంలో కలకలం



వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారనే వార్తలతో వైసీపీ శిబిరంలో కలకలం రేగుతోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఏపీ కాంగ్రెస్లోకి షర్మిల వస్తే దాని ప్రభావం ఖచ్చితంగా ఆ పార్టీపై ఉంటుందని అంచనా వేస్తున్నారు.ఏపీలో వైసీపీకి అండగా ఉంటున్న సామాజిక వర్గాల్లో ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు ఒకప్పటి కాంగ్రెస్ ఓటు బ్యాంకుగా ఉన్న వర్గాలుగా ఉండేవి. 2004,2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి ఈ వర్గాలు ప్రధానంగా పనిచేశాయి. 2009లో వైఎస్ మరణం తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలు, జగన్ సొంత పార్టీని ఏర్పాటు చేసుకున్న తర్వాత కాంగ్రెస్కు అండగా నిలిచిన సామాజిక వర్గాలు జగన్ వెంట నడిచాయి.2014లో గెలిచిన స్థానాలతో పాటు, 2019 ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించడం వెనుక ఎస్సీ, ఎస్టీలు కీలక పాత్ర పోషించారు. మైనార్టీలు కూడా గణనీయమైన పాత్రను పోషించారు. 2019 తర్వాత నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఈ వర్గాలకు తగినంత రాజకీయ ప్రాధాన్యత లేకుండా పోయిందనే భావన ఉంది. దీంతో పాటు జగన్ పూర్తిగా బీజేపీ అదుపాజ్ఞల్లో ఉండటం, బీజేపీతో అధికారికంగా పొత్తు లేకపోయినా, ఆ పార్టీకి నమ్మకమైన భాగస్వామిగా ఉండటం అయా వర్గాల్లో అంతర్లీనంగా అసంతృాఎప్తికి కారణమైంది. ఏపీలో మరో ప్రధాన పక్షమైన టీడీపీ కూడా బీజేపీ ప్రాపకం పాకులాడుతుండటంతో అయా వర్గాలకు రాజకీయ ప్రత్యామ్నయం లేకుండా పోయింది.



## కొత్త రకం షాట్‌ను పరిచయం చేసిన మ్యాక్స్‌వెల్

ఆసీస్ విధ్వంసకర వీరుడు గ్లెన్ మ్యాక్స్‌వెల్ టోర్నీ ఏదైనా తనదైన మార్కు షాట్లతో విరుచుకుపడటం సహజం. తాజాగా బిగ్బాష్ లీగ్లోనూ అతను అలాంటి ఓ వినూత్న షాట్నే ఆడి అందరినీ ఆకట్టుకున్నాడు. స్కూప్ షాట్కు రివర్స్లో ఉండే ఈ షాట్ ఆడి మ్యాక్సీ బౌండరీ సాధించాడు. ఈ షాట్ను చూసి అతని అభిమానులు మ్యాడ్ మ్యాక్సీ అంటూ కామెంట్లు చేస్తున్నారు. క్రికెట్లో ఇదో కొత్త రకం షాట్ అంటూ కితాబునిస్తున్నారు. ఈ షాట్కు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరలవుతుంది. లీగ్లో భాగంగా మెల్బోర్న్ రెనెగేడ్స్తో ఇవాళ (జనవరి 2) జరిగిన మ్యాచ్లో మ్యాక్సీ ఈ వెరైటీ షాట్ను ఆడాడు. మ్యాచ్ విషయానికొస్తే.. పలు మార్లు వర్షం అంతరాయం కలిగించడంతో 14 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన రెనెగేడ్స్ 7 వికెట్ల నష్టానికి 97 పరుగుల నామమాత్రపు స్కోర్ చేసింది. ఛేదనలో మ్యాక్స్‌వెల్ మెరుపు ఇన్నింగ్స్తో (15 బంతుల్లో 32 నాటౌట్; 2 ఫోర్లు, 3 సిక్సర్లు) విరుచుకుపడటంతో మెల్బోర్న్ స్టార్స్ మరో 11 బంతులు మిగిలుండగానే కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాక్స్‌వెల్తో పాటు థామస్ రోజర్స్ (46 నాటౌట్) రాణించాడు. స్టార్స్ ఇన్నింగ్స్లో డేనియల్ లారెన్స్ (7), వెబ్బర్ (14) తక్కువ స్కోర్లకే ఔటయ్యారు.రెనెగేడ్స్ బౌలర్లలో టామ్ రోజర్స్, పీటర్ సిడిల్లకు తలో వికెట్ దక్కింది. అంతకుముందు డికాక్ (23), జేక్ ఫ్రేసర్ (14), మెకెంజీ (18), రోజర్స్ (10) మాత్రమే రెండంకెల స్కోర్లు చేయడంతో రెనెగేడ్స్ అతికష్టం మీద 97 పరుగులు చేసింది. బ్యాటింగ్లో రాణించిన మ్యాక్సీ బంతితోనూ (3-0-8-1) సత్తా చాటాడు. స్టార్స్ బౌలర్లలో డేనియల్ లారెన్స్ 2, జోయెల్ పారిస్, ఇమాద్ వసీం, స్టీకిటీ, వెబ్బర్ తలో వికెట్ దక్కించుకున్నారు. ప్రస్తుత సీజన్లో మ్యాక్స్‌వెల్ నేతృత్వంలోని మెల్బోర్న్ స్టార్స్కు ఇది వరుసగా నాలుగో విజయం కావడం విశేషం.

### సఫారీ గడ్డపై సచిన్ రికార్డులకు కారణమదే...

# రోహిత్ సేనకు కష్టమే!







సఫారీ గడ్డపై బ్యాటింగ్ చేయడం అంత సులువు కాదని తొలి టెస్టులోనే తేలిపోయింది. సెంచూరియన్ వేదికగా జరిగిన మొదటి టెస్టులో టీమిండియా వరుసగా రెండు ఇన్నింగ్స్లో 245, 131 పరుగులకు ఆలౌటైంది. దక్షిణాఫ్రికా చేతిలో ఇన్నింగ్స్ 32 పరుగుల తేడాతో ఘోరపరాజయాన్ని చవిచూసింది. కాగా, రేపటి నుంచి రెండో టెస్టు ప్రారంభం కానుంది. కేప్ టౌన్లో జరగనున్న ఈ ఆఖరి టెస్టులో విజయం సాధిస్తేనే భారత్ సిరీస్ను 1-1తో సమం చేయగలుగుతుంది.అయితే దక్షిణాఫ్రికా దిగ్గజ క్రికెటర్ అలన్ డొనాల్డ్.. సచిన్ టెండూల్కర్ను కొనియాడుతూ, టీమిండియాకు కొన్ని సూచనలు చేశాడు. సౌతాఫ్రికా పర్యటనకు అయిదు సార్లు వచ్చిన సచిన్ నాలుగు సెంచరీ సాధించాడు. "దక్షిణాఫ్రికాలో బ్యాటింగ్ చేయడం అంత సులువు కాదు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్తో పోలిస్తే పిచ్ను తాకిన తర్వాత బంతి గమనం భిన్నంగా ఉంటుంది. బ్యాట్స్మెన్ తమ ఫుట్ వర్క్పై పూర్తి ఏకాగ్రత పెట్టాలి. అలా చేయకపోతే ఇబ్బందుల్లో పడతారు""మాతో కలిసి ఆడిన సచిన్ టెండూల్కర్ సౌతాఫ్రికాలో గొప్పగా బ్యాటింగ్ చేశాడు. మిడిల్ స్టంప్ మీద ఎక్కువ సేపు లేకుండా సత్తాచాటాడు. బంతిని ఎదుర్కోవడంలో, వదిలేయడంలో అతడి కదలికలు అద్భుతంగా ఉంటాయి. ఇక రెండో టెస్టు జరగనున్న కేప్టౌన్ విషయానికొస్తే.. ఇది గొప్ప టెస్టు పిచ్. ఇక్కడ బ్యాటింగ్ చేయడం చాలా కష్టం. తీవ్రంగా శ్రమించాల్సి ఉంటుంది." "అలాగే సౌతాఫ్రికా టీమ్ తమ వాతావరణ పరిస్థితులను చక్కగా ఉపయోగించుకుంటుంది. ఓపికగా సరైన ప్రదేశాల్లో బంతిని సంధిస్తూ లాభపడుతుంది. గత టెస్టులో తొలి ఇన్నింగ్స్ కంటే రెండో ఇన్నింగ్స్లో భారత్ కంటే ఎక్కువ షార్ట్ బంతులు విసిరింది " అని డొనాల్డ్ అన్నాడు. కాగా, కేప్ టౌన్లో రేపటి నుంచి రెండో టెస్టు ప్రారంభం కానుంది. కొత్త ఏడాదిని విజయంతో ప్రారంభించాలని టీమిండియా కసిగా సాధన చేస్తోంది. అలాగే సిరీస్ను 1-1తో సమం చేసేలా ప్రణాళికలు రచిస్తోంది.

### రోహిత్‌కు ఆఖరి అవకాశం

## ధోనీ రికార్డును తిరగరాస్తాడా?




పుష్కరకాల వన్డే కప్ కలను నెరవేర్చడానికి టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ విశ్వప్రయత్నాలు చేశాడు. కానీ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో భారత్ ఓడి కప్పు చేజార్చుకుంది. ఆ తర్వాత దక్షిణాఫ్రికాలో టెస్టు సిరీస్ను సాధించి చరిత్ర సృష్టించడానికి సఫారీ గడ్డపై రోహిత్ పట్టుదలతో అడుగుపెట్టాడు. కానీ మరోసారి నిరాశే ఎదురైంది. తొలి టెస్టులో టీమిండియా సౌతాఫ్రికా చేతిలో ఘోరపరాజయాన్ని చవిచూసింది. దీంతో కేవలం సిరీస్ సమం చేయడానికి మాత్రమే ఛాన్స్ ఉంది.అయితే దక్షిణాఫ్రికాలో సిరీస్ను సమం చేయడం కూడా అంత సులువు కాదు. గత ఎనిమిది పర్యటనల్లో ఒక్కసారే టీమిండియా సిరీస్ను సమం చేసింది. ఆ ఘనతను 2011లో ఎంఎస్ ధోనీ మాత్రమే సాధించాడు. ఇప్పుడు ధోనీ సరసన నిలబడటానికి రోహిత్కు మంచి అవకాశం ఉంది. రేపు ప్రారంభం కానున్న టెస్టులో భారత్ విజయం సాధిస్తే సిరీస్ సమం అవుతుంది. అయితే అంతకంటే ముందు రోహిత్ కెప్టెన్గా కంటే బ్యాటర్గా నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది.దక్షిణాఫ్రికాలో రోహిత్ శర్మ రికార్డు పేలవంగా ఉంది. పది ఇన్నింగ్స్లో అతడు సాధించిన పరుగులు 128 మాత్రమే. అందులో అత్యధిక స్కోరు 47గా ఉంది. ఆ అత్యధిక స్కోరును పరిగణించకపోతే సఫారీ గడ్డపై రోహిత్ సగటు కేవలం 9 మాత్రమే. రోహిత్ సామర్థ్యంతో సౌతాఫ్రికాలో అతడి గణాంకాలు పోలిస్తే తీసికట్టుగా ఉన్నాయి. అయితే రోహిత్ శర్మకు న్యూ ఇయర్ సెంటిమెంట్ ఉంది. 2021, 2023 సంవత్సరాల్లో భారత్ తరఫున రోహిత్ శర్మనే తొలి సెంచరీ చేశాడు. అదే రీతిలో ఈ ఏడాది కూడా హిట్ మ్యాన్ తన రికార్డును రిపీట్ చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.మరోవైపు కేప్ టౌన్లో టీమిండియా విజయం సాధించాలంటే బ్యాటింగ్తో పాటు కెప్టెన్గానూ దూకుడు పెంచాల్సి ఉంది. తొలి టెస్టులో సెషన్ ప్రారంభంలో ప్రధాన పేసర్లు కాకుండా ప్రసిధ్, శార్దూల్తో బౌలింగ్ చేయించిన రోహిత్ వ్యూహంపై విమర్శలు వచ్చాయి. అంతేగాక బౌలర్లను ఉత్తేజపరిచేలా ఫీల్డర్ల నుంచి ఎలాంటి ప్రోత్సాహం లభించలేదు. ఈ నేపథ్యంలో అందరిలో జోష్ నింపుతూ జట్టును నడిపించాల్సిన బాధ్యత రోహిత్కు ఉంది. కాగా, కేప్ టౌన్ వేదికగా భారత్-దక్షిణాఫ్రికా మధ్య రెండో టెస్టు జరగనుంది. తొలి టెస్టులో టీమిండియా ఇన్నింగ్స్ 32 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.

## బాబ్బాబు.. అది దొరికితే ఇచ్చేద్దురూ!

### బ్యాగీ గ్రీన్ కోసం ఆసీస్ స్టార్ బ్యాటర్ వార్నర్ అభ్యర్థన




ఫేర్వెల్ టెస్టుకు ముందు ఆసీస్ స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్కు చేదు అనుభవం ఎదురైంది. అతడి బ్యాగీ గ్రీన్ (క్యాప్) కనిపించకుండా పోయింది. దీంతో అది దొరికినవారు ఇచ్చేయాలంటూ ఇన్స్టా వీడియో ద్వారా విజ్ఞప్తి చేశాడు. టెస్ట్ మ్యాచ్ కోసం మెల్బోర్న్ నుంచి సిడ్నీ వెళ్తున్న సమయంలో తన బ్యాక్ప్యాక్ నుంచి బ్యాగీ గ్రీన్ మాయమైందని, ఇది తన చివరి మజిలీ అని పేర్కొంటూ ఇన్స్టాగ్రామ్లో ఓ వీడియోను పోస్టు చేశాడు.

అందులో వార్నర్ మాట్లాడుతూ.. కొన్ని రోజుల క్రితం తన బ్యాగీ గ్రీన్ ఉన్న లగేజ్ మెల్బోర్న్ నుంచి సిడ్నీ వెళ్తున్న సమయంలో విమానాశ్రయంలో మాయమైందని ఆవేదన వ్యక్తం చేశాడు. విమానయాన సంస్థ క్వాంటాస్ను అడిగితే తమ కెమెరాలు చెక్ చేశామని, బ్యాక్ప్యాక్ ఓపెన్ చేసినట్టు ఎక్కడా కనిపించలేదని చెప్పారని పేర్కొన్నాడు. మీరు క్వాంటాస్ కోసం పనిచేస్తున్న వ్యక్తి అయినా, మరెవరైనా సరే బ్యాక్ప్యాక్ కావాలంటే తన వద్ద మరోటి ఉంది ఇస్తానని, కానీ ఆ బ్యాగీ గ్రీన్ కావాలని అభ్యర్థించాడు. తనను కానీ, క్రికెట్ ఆస్ట్రేలియాను కానీ సోషల్ మీడియా ద్వారా సంప్రదించి తన బ్యాగీ గ్రీన్ ఇస్తే తాను ఆ బ్యాక్ప్యాక్ ఇస్తానని చెప్పుకొచ్చాడు.

వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించిన వార్నర్ తన దృష్టిని ఇప్పుడు టీ20 లీగ్లపై పెట్టాడు. అయితే, ఆసీస్ బోర్డు కావాలనుకుంటే మాత్రం 2025 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉంటానని స్పష్టం చేశాడు. ఇప్పటి వరకు 161 వన్డేలు ఆడిన వార్నర్ 45.30 సగటుతో 6,932 పరుగులు చేశాడు. ఇందులో 22 సెంచరీలు, 33 అర్ధ సెంచరీలు ఉన్నాయి. రేపటి నుంచి సిడ్నీ వేదికగా పాకిస్థాన్తో మూడో టెస్టు ప్రారంభం అవుతుంది.

## వచ్చేస్తున్నా.. ముంబయి ఇండియన్స్ ఫ్యాన్స్ సిద్ధమేనా? - హార్దిక్




ప్రపంచకప్లో గాయపడి స్టార్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్య టీమిండియాకు దూరమైన విషయం తెలిసిందే. అయితే గాయం నుంచి హార్దిక్ వేగంగా కోలుకుంటున్నాడు. దాదాపు పూర్తి ఫిట్నెస్ సాధించినట్టుగానే కనిపిస్తున్నాడు. జిమ్లో పవర్ఫుల్గా కసరత్తులు చేస్తూ తాజాగా తన ఇన్స్టాగ్రామ్లో ఓ వీడియో పంచుకున్నాడు. ప్రతిరోజు పురోగతి సాధిస్తున్నానంటూ క్యాప్షన్ రాసుకొచ్చాడు.

ప్రస్తుతం ఈ వీడియో నెట్టింటిని షేక్ చేస్తోంది. హార్దిక్ కోలుకోవడంపై ఫ్యాన్స్ హ్యాపీగా ఫీల్ అవుతున్నారు. అతడి పోస్టుకు స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ కూడా రియాక్ట్ అయ్యాడు. వేగంగా కోలుకోమని కామెంట్ చేశాడు. కాగా, ఇటీవల ముంబయి ఇండియన్స్కు హార్దిక్ కెప్టెన్గా బాధ్యతలు అందుకున్న విషయం తెలిసిందే. రోహిత్ శర్మను కాదని గుజరాత్ టైటాన్స్ నుంచి తిరిగి ముంబయి గూటికి చేరిన హార్దిక్కు సారథి బాధ్యతలు అందించారు.అయితే హార్దిక్ ట్రేడింగ్ వెనుక మరో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ స్టార్ ఆల్రౌండర్ కోసం ముంబయి ఇండియన్స్ దాదాపు రూ.100 కోట్లు చెల్లించిందని సమాచారం. అయితే బదిలీ రుసుము ముంబయి ఎంత మొత్తం చెల్లించిందనే విషయం ఐపీఎల్ నిర్వాహకులకు మాత్రమే తెలుసు. ఈ ఆర్థిక సంవత్సరం చివరిలో గుజరాత్ సీవీ క్యాపిటల్ బ్యాలెన్స్ షీట్లో అది కనిపించనుంది.

కాగా, అఫ్గానిస్థాన్ సిరీస్కు హార్దిక్ పాండ్య అందుబాటులో ఉన్నా అతడిని పక్కనపెట్టే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. స్వదేశంలో జనవరి 11 నుంచి అఫ్గాన్తో భారత్ మూడు టీ20ల సిరీస్ ఆడనుంది. అయితే ఆ తర్వాత ఇంగ్లాండ్తో టీమిండియా అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. అనంతరం వరుసగా ఐపీఎల్, టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఈ నేపథ్యంలో హార్దిక్ పాండ్య ఫిట్నెస్, పనిభారం గురించి కీలక నిర్ణయాలు తీసుకోవాలని బీసీసీఐ భావిస్తోంది.

అఫ్గన్ సిరీస్తో రీఎంట్రీ? : అయితే, జనవరిలో అఫ్గనిస్తాన్తో టీ20 సిరీస్ సమయానికైనా హార్దిక్ మైదానంలో దిగుతాడనుకుంటే.. అతడు ఇంకా కోలుకోలేదనే వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో మంగళవారం జిమ్ వీడియో షేర్ చేసిన పాండ్యా.. ఫిట్నెస్పరంగా రోజురోజుకీ మెరుగవుతున్నట్లు తెలిపాడు. త్వరలోనే రీఎంట్రీ ఇస్తానని వెల్లడించాడు. ఈ దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్గా మారాయి.

భారీ మొత్తంతో ముంబై కెప్టెన్గా

ఇదిలా ఉంటే.. ఐపీఎల్-2024 వేలానికి ముందు టీమిండియా భావి కెప్టెన్ హార్దిక్ పాండ్యా గుజరాత్ టైటాన్స్కు షాకిచ్చిన విషయం తెలిసిందే. భారీ మొత్తానికి ట్రేడ్ అయి తిరిగి ముంబై ఇండియన్స్ గూటికి చేరిన ఈ బరోడా క్రికెటర్.. ఏకంగా ఆ జట్టు కెప్టెన్గా నియమితుడయ్యాడు. టీమిండియా సారథి రోహిత్ శర్మ స్థానంలో ముంబై జట్టు పగ్గాలు చేపట్టాడు. అయితే, గాయం నుంచి పూర్తిగా కోలుకుని ఫిట్నెస్ సాధించకపోతే మాత్రం హార్దిక్ పాండ్యా ఐపీఎల్-2024 ఆరంభ మ్యాచ్లకు దూరమయ్యే సూచనలు ఉన్నాయి.

### ఇండియా - పాక్ మ్యాచ్‌లకు క్రేజ్ లేదు..

## అసలైన పోటీ ఈ దేశాల మధ్యే



ఇండియా - పాకిస్థాన్ ల మధ్య జరిగే క్రికెట్ మ్యాచ్ లకు ఉండే క్రేజే వేరు. ఆ మ్యాచ్ ల కోసం క్రికెట్ అభిమానులు ఎదురు చూస్తుంటారు. అయితే, ప్రపంచ క్రికెట్ లో అసలైన యుద్ధం ఇండియా - పాకిస్థాన్ ల మధ్య కాదని టీమిండియా మాజీ క్రికెటర్ గౌతం గంభీర్ అన్నారు. ఈ దేశాల మధ్య జరిగే మ్యాచ్ లకు గతంలో ఉన్నంత క్రేజ్ ఇప్పుడు లేదని చెప్పారు. గత కొంత కాలంగా ఇండియా - ఆస్ట్రేలియాల మధ్య జరిగే మ్యాచ్ లకు క్రేజ్ పెరుగుతోందని తెలిపారు. క్రికెట్ కోణంలో చూస్తే ఇప్పుడు ఈ రెండు జట్ల మధ్యే అత్యధిక పోటీ ఉందని చెప్పారు. ఏ క్రికెట్ అభిమానిని అడిగినా ఇదే చెవుతారని అన్నారు.

క్రికెట్ చరిత్రలో ఎన్నో సార్లు ఇండియాను పాకిస్థాన్ డామినేట్ చేసిందని... కానీ ప్రస్తుత పరిస్థితిని చూస్తే మూడు ఫార్మాట్లలో కూడా పాక్ కంటే టీమిండియా ఎంతో సుపీరియర్ గా ఉందని గంభీర్ చెప్పారు. గతంలో మాదిరి ఈ రెండు జట్ల మధ్య ఉత్కంఠను పెంచేంత సమతుల్యత లేదని అన్నారు. ఇండియా గెలిస్తే ఊహించిందే జరిగిందని అనుకుంటామని... పాక్ గెలిస్తే నిరాశకు గురవుతామని... అంతకు మించి ఏమీ ఉండదని చెప్పారు.

## రికార్డు సృష్టించిన దీప్తి శర్మ




వాంఖడే వేదికగా జరుగుతున్న ఆఖరి వన్డేలో భారత మహిళల జట్టుపై ఆస్ట్రేలియా ఉమెన్స్ టీమ్ భారీ స్కోరు సాధించింది. నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 338 పరుగులు చేసింది. తొలి రెండు వన్డేల్లో విజయం సాధించి ఆసీస్ ఇప్పటికే 2-0తో సిరీస్ గెలిచిన సంగతి తెలిసిందే. అయితే మంగళవారం జరుగుతున్న ఈ మూడో వన్డేలో టాస్ గెలిచి బ్యాటింగ్కు దిగిన ఆసీస్కు అదిరే ఆరంభం లభించింది. ఓపెనర్ లిచ్ఫీల్డ్ (119; 125 బంతుల్లో) తన సూపర్ ఫామ్ను కొనసాగిస్తూ సెంచరీ సాధించింది. లిచ్ఫీల్డ్ తొలి రెండు మ్యాచ్లో వరుసగా 63, 78 పరుగులు సాధించింది. కాగా, మరో ఓపెనర్ అలిస్సా హీలి (82; 85 బంతుల్లో) కూడా భారీ స్కోరు సాధించింది. వీరిద్దరు తొలి వికెట్కు 189 పరుగులు జోడించారు.అయితే తర్వాత భారత్ బౌలర్లు సత్తాచాటారు. స్వల్ప వ్యవధిలోనే నాలుగు వికెట్లు పడగొట్టి ఆసీస్ను దెబ్బ కొట్టారు. కానీ తర్వాత బ్యాటింగ్కు వచ్చిన గార్డెనర్ (30), అనబెల్ (23), అలన (26★) దూకుడుగా ఆడుతూ స్కోరుబోర్డు ముందుకు నడిపించారు. టీమిండియా బౌలర్లలో శ్రేయాంక పాటిల్ మూడు వికెట్లతో సత్తాచాటింది. అమన్‌జోత్ కౌర్ రెండు వికెట్లు, పూజ, దీప్తి శర్మ తలో వికెట్ తీశారు. అయితే ఈ క్రమంలో దీప్తి రికార్డు సృష్టించింది. టీమిండియా బౌలర్లలో నాలుగో వికెట్ సాధించిన క్రీడాకారిణిగా రికార్డులకెక్కింది. కాగా, తొలి రెండు వన్డేల్లో ఆస్ట్రేలియా విజయం సాధించిన విషయం తెలిసిందే. మొదటి వన్డేలో ఆరు వికెట్లతో ఆసీస్ గెలిచింది. ఉత్కంఠగా సాగిన రెండో మ్యాచ్లో భారత్ మూడు పరుగుల తేడాతో ఓటమిపాలైంది. అంతకుముందు జరిగిన ఏకైక టెస్టులో టీమిండియా చారిత్రక విజయం సాధించింది. ఈ వన్డే సిరీస్ ముగిసిన అనంత రం స్వదేశంలో ఆస్ట్రేలియాతో టీమిండియా మూడు టీ20ల సిరీస్ ఆడనుంది.

### వరల్డ్ కప్ 2023 ఫైనల్‌లో ఓటమితో

## మైదానంలోనే నిరుత్సాహపడ్డ కోహ్లీ

వన్డే వరల్డ్ కప్ 2023 ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోవడంతో రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా ఆటగాళ్లు తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారు. కల చెదరడంతో హృదయ విదారకంగా కనిపించారు. స్వదేశంలో జరిగిన టోర్నమెంట్లో వరుసగా 10 మ్యాచ్లు గెలిచి కీలకమైన ఫైనల్ పోరులో భంగపాటుకు గువ్వడంతో ఆటగాళ్లు నైరాశ్యంలో మునిగిపోయారు. ఫైనల్ మినహా ఏ మ్యాచ్లోనూ భారత్ ఓడిపోలేదు. టీమిండియా ఈ స్థాయిలో రాణించడంలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కీలక పాత్ర పోషించాడు. టోర్నీలో ఏకంగా 765 పరుగులు కొట్టి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. వ్యక్తిగత ప్రదర్శన విషయంలో కోహ్లీ సంతృప్తికరంగానే ఉన్నప్పటికీ ఫైనల్లో ఓడిపోవడం పట్ల తీవ్ర నిరాశకు గురయ్యాడు. కల చెదిరిన ముఖంతో మైదానంలో కనిపించాడు. నాటి ఫైనల్కు సంబంధించిన వీడియో క్లిప్ ఒకటి తాజాగా వైరల్గా మారింది. టీమిండియా క్రికెట్ ఫ్యాన్గా అందరికీ సుపరిచితుడైన ఎక్స్ యూజర్ ఈ వీడియోను షేర్ చేశాడు. 2023 ప్రపంచ కప్ ఫైనల్ ఓటమి తర్వాత విరాట్ కోహ్లీ విచారంతో ఈ వీడియోలో కనిపించాడు. కప్ గెలిచిన ఆనందంలో ఆస్ట్రేలియన్ ఆటగాళ్లు సెలబ్రేషన్స్ చేసుకుంటుండగా కోహ్లీ బాధతో తన సహచర ఆటగాళ్ల వైపు నడిచి వెళ్తూ క్యాప్తో స్టంప్లను పడగొట్టాడు. ఇందుకు సంబంధించిన వీడియో తాజాగా వైరల్గా మారింది.

